TV3 CHANNEL

WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం ఏప్రిల్ 17, 2025 | సంపుటి - 21 | సంచిక 210 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

### సోనియా,రాహుల్‌లపై ఈడి కేసు

నేడు ఈడి కార్యాలయం ముందు ధర్నా: పిసిసి

2

భూభారతితో సమస్యలకు

## చెల్లుచీటి

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో పలు రకాల భూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించనుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ▸▸తరువాయి 2లో



నేటినుంచి భూభారతి

## అవగాహన సదస్సులు

- నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రారంభించనున్న పొంగులేటి

**హైదరాబాద్, (నినాదం):** ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న భూభారతి పైలెట్ ▸▸తరువాయి 2లో



అక్రమ వసలదారులకు

## ట్రంప్ ఆఫర్

- స్వీయ బహిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన
- విమాన ఖర్చులతో పాటు దారి బత్తెం ఇస్తామని వెల్లడి

**వాషింగ్టన్:** అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లూ కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా ▸▸తరువాయి 2లో



## నీటి కరువుకు కాంగ్రెస్‌దే బాధ్యత

మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, (నినాదం):** వేసవి నేపథ్యంలో రాష్ట్రంలోని పలుచోట్ల భూగర్భజలాలు తగ్గడం, నీటి ఎద్దడి పెరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు సాగు నీళ్ల కోసం రైతుల గోస పడితే.. ఇప్పుడు తాగు నీళ్ల కోసం ప్రజల ఘోష పడాల్సి వస్తుందని అన్నారు. ▸▸తరువాయి 2లో



వర్సిటీ భూములపై సర్కార్‌కు

# ఎదురుదెబ్బ

పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదు

- సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం
- ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం
- నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం
- స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి... విచారణ మే 15కు వాయిదా

### సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి

కంచగచ్చిబౌలి భూములపై సుప్రీం సీరియస్

**న్యూఢిల్లీ, (నినాదం):** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. వివరాలు 2లో..

## ఇకనైనా పర్యావరణ విధ్వంసం ఆపాలి

- సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్
- ఇప్పటికైనా పద్దతి మార్చుకోవాలన్న కెటిఆర్
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు

కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి స్వాగతం తెలిపింది.ఇది ప్రభుత్వానికి గుణపాఠం కావాలని అన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు



గచ్చిబౌలి భూములపై

## వీడియో షేర్

సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు

అడవుల తరహాలోనే

## గచ్చిబౌలి భూములు

***నివేదిక ఇచ్చిన కేంద్ర సాధికారిక కమిటీ***



**న్యూఢిల్లీ, (నినాదం):** తెలంగాణలో గచ్చిబౌలి భూముల విషయంలో పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా కేంద్ర సాధికారిక కమిటీ ఒక కీలక నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో పలు సూచనలు, సిఫార్సులతో పాటు పర్యావరణం, అడవుల పరిరక్షణపై గాఢమైన దృష్టిని వెల్లడిరచింది. వివరాలు 2లో..

## ఉర్దూ దేశీయ భాషే

- దానిని తిరస్కరించే అధికారం లేదు
- ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, (నినాదం):** సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ▸▸తరువాయి 2లో



### తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

ఈదురుగాలులతో వానలు పడే అవకాశం

2

చేసిన తప్పులకు

## చెంపలు వేసుకోండి

కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు



- నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసింది
- దేశాన్ని అవినీతిమయంగా చేశారు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

**న్యూఢిల్లీ, (నినాదం):** నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు– ఆ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ ▸▸తరువాయి 2లో

### పోర్న్‌సైట్లకు అశ్లీల వీడియోల సరఫరా

- అమ్మాయిలను ట్రాప్ చేసి వీడియోల చిత్రీకరణ
- గుంతకల్లు కేంద్రంగా ముగ్గురు వ్యాపారం
- గుట్టురట్టు చేసిన ఎస్‌వోటి పోలీసులు



**గుంటూరు, (నినాదం):** అశ్లీల వెబ్‌సైట్లకు వీడియోలు సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. ముగ్గురు నిందితులను గుంటూరులో పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ▸▸తరువాయి 2లో

కూలిస్తే కూలిపోయే

# ప్రభుత్వం కాదు

## మోడీకి భూములపై తప్పుడు సమాచారం

స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకారం వెళతాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్, (నినాదం):** కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదని, మోడీకి భూములపై తప్పుడు సమాచారం ఇచ్చారని, స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్ప కుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని ▸▸తరువాయి 2లో



15మందితో గద్దర్ అవార్డుల

## జ్యూరీ కమిటీ

చైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం



**హైదరాబాద్, (నినాదం):** తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి చైర్ పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రి వివరాలు 2లో..

## రాష్ట్రాన్ని నిలబెట్టండి...

# దేశం నిలబడుతుంది



5

ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి • గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప

• అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ • 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ

**అమరావతి (నినాదం):** రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యే కంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు.

### మార్క్ శంకర్‌పై అసభ్యకర పోస్టులు

వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

5

### కాకాణికి వరుస షాక్‌లు

ప్రధాన అనుచరులు టిడిపిలో చేరిక

వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై

## సుప్రీం విచారణ

- స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ
- విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం




**న్యూఢిల్లీ, (నినాదం):** వక్ఫ్ సవరణ చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్ట రూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ▸▸తరువాయి 2లో

## భూభారతితో సమస్యలకు చెల్లుచీటి

ఒక మంచి అవకాశమని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో 17 నుంచి ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు– ప్రకటించారు. ఈ చట్టం ద్వారా, భూముల సంబంధిత వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టు–బడి ఉందన్నారు. భూ భారతి చట్టం, తెలంగాణలో భూముల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడిరది. ఈ చట్టం ప్రకారం, రాష్ట్రంలోని పలు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సుల ద్వారా, ప్రజలకు భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పిస్తారు. ఈ నేపథ్యంలో నారాయణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి మంత్రి శ్రీనివాసరెడ్డి సిద్ధమయ్యారు. ఈ చట్టాన్ని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భూముల సంబంధిత వివాదాలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తారు. దీంతోపాటు– రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సులలో, ప్రజలు తమ భూములపై ఉన్న సమస్యలను, వివాదాలను ప్రభుత్వ అధికారులకు తెలియజేయవచ్చు. ఈ విధంగా, ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పడుతుంది. వారి సమస్యలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. భూ భారతి చట్టం ప్రకారం, కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరించనున్నట్లు– ప్రభుత్వం ప్రకటించింది. ఇది ప్రజలకు ఒక మంచి అవకాశం, ఎందుకంటే వారు తమ భూములపై ఉన్న వివాదాలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ చట్టం ద్వారా తెలంగాణలో భూముల సమస్యలు తగ్గుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. భూములపై ఉన్న వివాదాలు, అన్యాయాలు, ఇతర సమస్యలు పరిష్కరించబడితే, ప్రజలు సంతోషంగా జీవించగలుగుతారు.

## సోనియా,రాహుల్‌లపై ఇడి కేసు

హైదరాబాద్, :సోనియా, రాహుల్‌లపై ఇడి కేసులకు నిరసనగాటీ–పీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడిరచారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు– తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులను నిరసిస్తూ ధర్నా ఉంటు–దని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనిలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జిషీటు– దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జిషీటు–లో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు–కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఈడీ ఆరోపించింది. ఏప్రిల్ 25న ఈ కేసు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు– ఢల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు తెలిపింది.

## నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుడూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సుల్లో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.

## అడవుల తరహాలోనే గచ్చిబౌలి భూములు

గచ్చిబౌలి భూముల్లో అటవీ లక్షణాలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసిన సీఈసీ, తుది నివేదిక కోసం అటవీ సర్వే అనంతరం నాలుగు వారాల గడువు కోరింది. సీఈసీ నివేదిక ప్రకారం, హైకోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు గచ్చిబౌలి భూములపై ఎలాంటి కొత్త నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టరాదు. ఇది పర్యావరణానికి గల ప్రమాదాన్ని తక్షణమే నివారించేందుకు తీసుకున్న ప్రాథమిక చర్యగా పేర్కొనవచ్చు. అటవీ లక్షణాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో అటవీ శాఖ, పర్యావరణ నిపుణులు, ఐటీ–, రిమోట్ సెన్సింగ్ నిపుణులతో కూడిన కమిటీని పునఃఆయోజించాలంటూ సిఫార్సు చేసింది. అలాగే, గ్రామీణ,పట్టణ భూగతుల మధ్య స్పష్టత తీసుకురావాల్సిన అవసరాన్ని సూచించింది. తెలంగాణ స్టేట్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ పర్యావరణ అంచనా నివేదికను ఉద్దేశపూర్వకంగా నివారించిందని సీఈసీ ఆరోపించింది. ఇది గచ్చిబౌలి భూముల అభివృద్ధిపై సరైన సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకున్నట్లు– భావించవచ్చు. దీనిపై దావాలకు సంబంధించి పూర్తి స్థాయి ఆడిట్ అవసరం అని కమిటీ స్పష్టం చేసింది. గచ్చిబౌలిలో ఉన్న జంతువులు, పక్షులు, సరస్సులు వంటి పర్యావరణ అంశాలు పరిగణనలోకి తీసుకుని ఆ ప్రాంతాన్ని పర్యావరణ రక్షిత ప్రాంతంగా ప్రకటించాలంటూ సిఫార్సు చేసింది. అంతేకాకుండా, చెట్లు– తొలగించిన యంత్రాలను జప్తు చేసి, తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో సరైన అంచనా లేకుండా అభివృద్ధి పనులు ప్రారంభించడం సరికాదని సీఈసీ పేర్కొంది. అందువల్ల, అభివృద్ధి కార్యక్రమాలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించింది. భూమిపై హక్కు నిర్ణయించేవరకు టీ–జీఐఐసీ చేసే గుత్తేదారీ, లీజు, లావాదేవీలపై స్టే విధించాలని సిఫార్సు చేసిన సీఈసీ.. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, యూనివర్సిటీ–కి మురుగు కలుపుదల 12 నెలల్లో ఆపాలని సూచించింది. భూకబ్జా ఆరోపణల పై ప్రత్యేక విచారణ కమిటీ– నియమించాలని సీఈసీ కోరింది.

## ఉర్దూ దేశీయ భాషే

ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ–షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ–ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడిరది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపంది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిరదని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో–ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్దాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు– కోర్టు వెల్లడిరచింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ–షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.



# వర్సిటీ భూములపై సర్కార్‌కు ఎదురుదెబ్బ

అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు–, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు– కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

### ఇకనైనాపర్యావరణ విధ్వంసం ఆపాలి

ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు.. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం అంటూ పేర్కొన్నారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ– మా పార్టీ వాదనను బలపరుస్తున్నదని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు– విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి... పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు సీఎం రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని కోరారు.

### గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడిరది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు– తెలిపారు.

# పోర్నసైట్లకు అశ్లీల వీడియోల సరఫరా

**గుంటూరు, (నినాదం):** అశ్లీల వెబ్‌సైట్లకు వీడియోలు సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు– 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. ముగ్గురు నిందితులను గుంటూరులో పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. అశ్లీల వెబ్‌సైట్లకు నిందితులు వీడియోలను అందిస్తున్నారు. క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. గుంతకల్లుకు చెందిన లూయిస్ కాల్ సెంటర్ నడుపుతూ అక్కడ పనిచేస్తున్న వారితో బలవంతంగా అశ్లీల వీడియోలు చిత్రీకరిస్తున్నాడు. వాటిని నిషేధిత వెబ్‌సైట్లకు విక్రయిస్తున్నాడు. సైప్రస్ దేశానికి చెందిన సైట్ నిర్వాహకులు ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తున్నారు. లూయిస్‌తో పాటు– శ్రీకాకుళానికి చెందిన గణేశ్, జ్యోత్స్నలను అరెస్ట్ చేశాంఅని రవికృష్ణ తెలిపారు. అమ్మాయిలను ట్రాప్ చేసి ముగ్గులోకి దింపేవారు... అమ్మాయిల న్యూడ్ వీడియోలను బ్యాన్ చేసిన పోర్న్ వెబ్ సైట్లకు అమ్ముకుంటూ లక్షలకు లక్షలు సంపాదించేవారు... ఇలాంటి ఓ దుర్మార్గపు గ్యాంగ్ ఆట కట్టించారు సైబర్ సెక్యూరిటీ పోలీసులు. పల్లె గణేష్, తులగపు జ్యోత్నది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం. ఉద్యోగం కోసం బెగళూరు వెళ్లారు. వీరికి అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన లూయిస్‌తో పరిచయం ఏర్పడిరది. లూయిస్ గుంతకల్లులో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ముగ్గురూ కలిసి ఈజీగా డబ్బు సంపాదించడంపై దృష్టిపెట్టారు. పోర్న్ వెబ్ సైట్లకు అమ్మాయిల వీడియోలు అమ్మితే భారీగా డబ్బులు వస్తాయని భావించారు. అంతే అప్పటినుంచి అమాయక అమ్మాయిలను ట్రాప్ చేయడం మొదలుపెట్టారు. కాల్ సెంటర్ కు వచ్చే అమ్మాయిలను మాయమాటలు చెప్పి ట్రాప్ చేసేవాడు. గణేష్, జ్యోత్నలు కూడా బెంగళూరులో అమ్మాయిలను ట్రాప్ చేసేవారు. వీళ్లు ఒక స్టూడియో సెటప్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. తమ ట్రాప్ లో పడిన అమ్మాయిలతో న్యూడ్ వీడియోలు తీసేవారు. సైప్రస్ కు చెందిన ఎక్స్ యాంపస్టర్ అనే పోర్న్ వెబ్ సైట్‌తో లింక్ పెట్టుకున్నారు. ఈ పోర్న్ సైట్ ఇండియాలో బ్యాన్ చేశారు. అయితే వీరు మాత్రం యూఆర్‌ఎల్ లింక్ ద్వారా పోర్న్ వెబ్ సైట్‌లోకి అమ్మాయిల న్యూడ్ వీడియోలను పంపించేవారు. ఈ వెబ్ సైట్‌లో లైవ్ వీడియోలను కూడా పెట్టేవారు. ఇలా అమ్మాయిల న్యూడ్ వీడియోలు, లైవ్ లో న్యూడ్ వీడియోలు పెట్టడం ద్వారా భారీగా సంపాదించేవారు. అయితే సైబర్ సెక్యూరిటీ– పోలీసులకు వచ్చిన సమాచారంతో అలర్ట్ అయ్యారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. డబ్బులకోసం అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నారని, వారి న్యూడ్ వీడియోలను లైవ్ లో పెట్టేందుకు ఏకంగా స్టూడియో ఏర్పాటు చేశారని దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఎక్స్ యాంపస్టర్ పోర్న్ వెబ్ సైట్ లో అనేక వీడియోలు, అమ్మాయిలతో లైవ్ లు కూడా ఇచ్చినట్లు– పోలీసులు చెబుతున్నారు. అమ్మాయిల అశ్లీల వీడియోలు పెట్టడం ద్వారా నిందితులు గణేష్, జ్యోత్న, లూయిస్ లు లక్షల్లో సంపాదించారని పోలీసుల విచారణలో తేలింది. గణేష్, జ్యోత్నలు 16 లక్షలు, లూయిస్ 11 లక్షలు పోర్న్ వీడియోలు సంపాదించినట్లు సైబర్ సెక్యూరిటీ– పోలీసులు గుర్తించారు. ఈ దర్టీ గ్యాంగ్ ఎంతమంది అమ్మాయిలను ట్రాప్ చేసి న్యూడ్ వీడియోలను పోర్న్ వెబ్ సైట్లలో అప్ లోడ్ చేశారో గుర్తించే పనిలో పడ్డారు. సైబర్ మోసాలకు గురైనవారు వెంటనే 1930ను సంప్రదించాలని సూచిస్తున్నారు..

# చేసిన తప్పులకు చెంపలు వేసుకోండి

గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం న్యూఢల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డిదారిన సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు. ప్రజలను తప్పుదారి పట్టించడంతోపాటు ఈడి కార్యాలయాల ముందు ధర్నా చేయడం మానుకోవాలని వారికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని, సుప్రీంకోర్టు, హైకోర్టును తప్పుపట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసులు ఎందుకు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన డిమాండ్ చేశారు. చట్టానికి వీరేమైనా చుట్టాలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎందుకు ధర్నా చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ భూకయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అదనపు బాధ్యతలే కారణం

## సబ్ డివిజన్ డిఇ సమర్ధవంతంగా పనిచేస్తున్నారు : డివిజను ఇఇ స్వామి

**మంచిర్యాల ప్రతినిధి,16(నినాదం):** బెనిఫిట్స్‌కు సై ఆఫీస్ కు పరాయి"శీర్షితో నినాదం పత్రికలో వచ్చిన వార్తకు సంబంధిత శాఖ ఇఇ స్పందించారు. సదరు డిఇఇ విధుల నిర్వహణపై బుధవారం వివరణ ఇచ్చారు. ఇరిగేషన్ సబ్ డివిజను మంచిర్యాల 3 కి తమ డిఇఇ రెగ్యలర్ గానే హాజరవుతున్నారన్నారు. సదరు డివిజన్ కు రెగ్యులర్ అటెండర్ గానీ ఎల్డీసీ గాని లేరన్నారు. డిఇఇకి సబ్ డివిజను 4 అదనపు భాద్యతలు ఉండడం మూలాన వారు రెండు సబ్ డివిజన్ల బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటుఎస్ వైపి డ్యామ్ పర్యవేక్షకులుగా తన భాద్యతలు నెరవేరుస్తూ, అందులో భాగంగా ఎస్ వై పి డ్యామ్ సైట్, వేమూనూర్ పంపు హౌస్, మేడారం పంప్ హౌస్, అంతర్గాం మైనర్ ఇరిగేషన్, ఐడిసీ భాధ్యతలు, డివిజన్ కార్యాలయ వర్కు, సర్కిల్ ఆఫీస్ వర్కు లో సైతం ఎటువంటి లోపం లేకుండా పనిచేస్తున్నట్లు ఇఇ వివరించారు. పై పనిభారం మూలంగా అధిక సమయం ఆయన ఫీల్డు వర్కులోనే ఉంటారని తెలిపారు. కనుక డిఇఇ కార్యాలయానికి రాదనే వార్తలో వాస్తవం లేదని ఇఇ స్పష్టంచేసారు.

## నీటి కరువుకు కాంగ్రెస్‌దే బాధ్యత

కాంగ్రెస్ పాలనలో పొలాలు తడారిపోతున్నాయని.. ప్రజల బతుకులు ఎడారి అయిపోతున్నాయని ఆవేదన చెందారు.కాంగ్రెస్ నాయకులు ముందుచూపు లేమి, నిర్లక్ష్యంతో ప్రాజెక్టులో నీళ్లు ఒడిసిపట్టలేదని.. చెరువులు నింపలేదని, భూగర్భ జలాలు పెంచలేదని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడం లేదని అన్నారు. కేసీఆర్ ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు– చేసి తాగు నీళ్లిస్తే, రేవంత్ రెడ్డి కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని విమర్శించారు. ఉమ్మడి పాలన నాటి బిందెలు, డ్రమ్ములు మళ్లీ రోడ్లపై కనిపిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ఆత్మగల్ల పాలకుడికి, తెలంగాణ ప్రయోజనాలు పట్టని పాపాత్ముడికి ఉన్న తేడా ఇది అని వివరించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ కరువు అని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనావైఫల్యం తెచ్చిన ప్రజల క'న్నీటి' కరువు అని అన్నారు. ఇకనైనా, ముఖ్యమంత్రి, మంత్రులు అబద్దాల ప్రవాహాన్ని పారించడం మానేసి, ప్రజల ఇళ్లకు తాగు నీటిని పారించాలని ఎక్స్ వేదికగా సూచించారు.

## అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు– చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్దతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు– చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు– ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడిరచింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది.

## వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడిరచారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు– చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడిరచింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, ఆర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ రa, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికే అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక, కపిల్ సిబాల్ వాదనల ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారని కపిల్ సిబాల్ అత్యున్నత న్యాయంస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు.

## కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. గతంలోనే తాము సుప్రీం ఆదేశాలకు కట్టుబడి ఉంటామని చెప్పామన్నారు. అయితే ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర భాజపా నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు. కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు మాదని శ్రీధర్‌బాబు అన్నారు.నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేం అన్నారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సర్వసాధారణం. ఆ భూముల్లో కూడా ఇలాగే వచ్చాయి అన్నారు. భాజపా, భారాస కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నాం.

## 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

యను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్టు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లురాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్స్‌ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు వెల్లడిరచారు.

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
BAJAJ FINSERV రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్ది పూణే 411035
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు 40 29 1 సి ఎస్‌పి స్క్వేర్ పార్క్ రోడ్ మలబార్ గోల్డ్ షాప్ కర్నూల్ 518001.
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు డోర్ నెం 14 21 85 ధర్భావ్ రోడ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, చీరాల, పిన్ 523155.
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు డోర్ నెం 32 9 17 మధు మహాలక్ష్మి ఛాంబర్స్, జమ్మిచెట్టు సెంటర్ దగ్గర, మొగల్రాజపురం విజయవాడ 520010
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ 2వ అంతస్తు ప్రదీప్ ప్లాజా 23 8 153 న్యూ బాలాజీ కాలనీ ఎయిర్ బైపాస్ రోడ్ తిరుపతి 517501
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 6 3 891 892 4వ అంతస్తు సోమాజిగూడ సర్కిల్ దగ్గర బెల్వెడేరే రాజ్‌భవన్ రోడ్ హైదరాబాద్.
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెంట్రల్ బ్యాంక్ పైన 2వ అంతస్తు 8 477 నుండి 483 మెయిన్ రోడ్ మంచిర్యాల తెలంగాణ 504208.

**సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు**

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఆస్తిపై చెల్లించిన గృహ రుణం/రుణాలకు సంబంధించి అసలు, వడ్డీ మరియు ఇతర ఛార్జీలను చెల్లించడంలో విఫలమైన రుణగ్రహీతలు సహ-రుణగ్రహీతలకు ఈ క్రింది నోటీసును ఇవ్వడమైనది. ఫలితంగా, రుణం/రుణాలు నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)గా మారాయి. దీని ప్రకారం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని నిబంధనల యొక్క సెక్షన్ 13(2) కింద వారి చివరి చిరునామాలకు నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి అందించబడకుండా/బట్వాడా చేయబడకుండా తిరిగి ఇవ్వబడ్డాయి, కాబట్టి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు కాలానుగతముగా పొందిన రుణ సౌకర్యాల కింద వారి బకాయిలను క్లియర్ చేయాలని ఈ ప్రచురణ నోటీసు ద్వారా వారికి తెలియజేయబడింది/తెలియజేయబడింది.

| లోన్ ఖాతా నెం./ రుణగ్రహీత(లు) తనఖాదారు(లు) హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం |
|---|---|---|
| LAN: P482PHF12992326<br>1. విక్రమ్ ట్రేడర్స్ మరియు ప్రొప్రైటర్ వానర్స అనిల్‌కుమార్<br>నివాసం: 76/102-4 వాసవి నగర్ బళ్లారి రోడ్ కర్నూల్ ఆంధ్రప్రదేశ్ 518003 మరియు ఇంటి నెం. 11/189 (పాత) కొత్త ఇంటి నెం. 62/189 చితంబరరావు స్ట్రీట్ ఫోర్ట్ కర్నూల్ ఎంపిఎల్ కార్ప్ & జిల్లా ఆంధ్రప్రదేశ్ 518001<br>2. సుధారాణి కురువ కేరాఫ్ వానర్స అనిల్‌కుమార్<br>3. వానర్స అనిల్‌కుమార్<br>క్ర.సం. 2 & 3 ఇరువురి నివాసం: 62/189 చితంబరరావు స్ట్రీట్ ఫోర్ట్ కర్నూల్ కర్నూల్ ఆంధ్రప్రదేశ్ 518001 | ఆంధ్ర ప్రదేశ్ 518001, కర్నూల్ ఎంపిఎల్ కార్ప్ & జిల్లా, చితంబర రావు స్ట్రీట్ ఫోర్ట్, కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 100 చ.గ.లు)తో పాటు ఇంటి నెం. 11/189 (పాత) కొత్త ఇంటి నెం. 62/189 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు- చంద్ర నాగి రెడ్డి ఇల్లు, పశ్చిమం- అనంత లక్ష్మి ఇంటి వెళ్లే మార్గం, ఉత్తరం- వీధి/సంధు, దక్షిణం- పబ్లిక్ రోడ్డు. | 10/03/2025 & 10.03.2025 నాటికి రూ.57,52,638/- (రూపాయలు యాభై ఏడు లక్షలు యాభై రెండు వేల ఆరు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) |
| LAN: P6R9PBS11489583<br>1. శ్రీ వేంకటేశ్వర కిరణా అండ్ డైరీ ఫామ్ మరియు ప్రొప్రైటర్ అసోడి సాంబశివారెడ్డి<br>నివాసం: డోర్ నెం 26-792 శారద కాలనీ చల్లారెడ్డి పాలెం వేటపాలెం గ్రామం వేటపాలెం మండలం బాపట్ల జిల్లా ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523157 మరియు డి.నెం. 6-26 సర్వే నెం. 195/4, అస్సెస్‌మెంట్ నెం. 849, నాయనిపల్లి గ్రామం వేటపాలెం మండలం చీరాల ప్రకాశం జిల్లా 523187.<br>2. బక్క సామ్రాజ్యం, నివాసం: భాగ్యనగర్ చినగంజాం ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523135 సంప్రదించు నెం.8688145503<br>3. అసోడి తులసి భర్త సాంబశివ రెడ్డి<br>నివాసం: 3-103-1 మార్కెట్ సెంటర్ కొత్త పాలెం చినగంజాం ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523135<br>4. అసోడి సాంబశివారెడ్డి తండ్రి రామకోటి రెడ్డి అసోడి<br>నివాసం: 2-69 సీతారామపురం చినగంజాం మోటు పల్లె మోటుపల్లి ప్రకాశం ఆంధ్రప్రదేశ్ 523184 | చీరాల ప్రకాశం జిల్లా 523187, వేటపాలెం మండలం, నాయనిపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 195/4 అస్సెస్‌మెంట్ నెం. 849, కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 144 చ.గ.లు)తో పాటు డి.నెం. 6-26 యావదాస్తి. సరిహద్దులు:<br>తూర్పు-గుంటూరు కోట నాగేశ్వరరావు ఆస్తి.<br>పశ్చిమం- పంచాయతీ రోడ్డు<br>ఉత్తరం- పటకమూరి వెంకటేశ్వర్లు ఆస్తి<br>దక్షిణం- షేక్ నాగూర్ వలి మొదలైన వారి ఆస్తి. | 10/03/2025 & 10.03.2025 నాటికి రూ.32,85,863/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల అరవై మూడు మాత్రమే) |
| LAN: P409PBT9951349<br>1. ఆనంది బ్లాక్ గ్రామ్స్ మరియు ప్రొప్రైటర్: చించిలి రాజేష్<br>నివాసం: డోర్ నెం 5-48 పొలసనపల్లి పొలసనపల్లె గ్రామం నూజివీడు మండలం ఏలూరు జిల్లా కృష్ణా ఆంధ్రప్రదేశ్ 521111 సంప్రదించు నెం. 9701016138 మరియు నివాసం: డి.నెం. 5-50 కొత్త డోర్ నెం. 5-12 ఆర్ ఎస్ నెం. 57/2 పొలసానిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ ప్రాంతం నూజివీడు మండలం ఎస్ఆర్ఓ నూజివీడు ఏలూరు జిల్లా 521111<br>2. చించిలి భాను కేరాఫ్ చించిలి రాజేష్<br>నివాసం: 5-48 పొలసనపల్లి నూజివీడు మండలం పొలసనపల్లె కృష్ణా ఆంధ్రప్రదేశ్ 521111<br>3. చించిలి రాజేష్ తండ్రి చించిలి శ్రీనివాసరావు<br>నివాసం: 5-48 నూజివీడు పొలసనపల్లె పొలసానిపల్లి కృష్ణా ఆంధ్రప్రదేశ్ 521111 | ఏలూరు జిల్లా 521111, నూజివీడు మండలం మరియు ఎస్ఆర్ఓ నూజివీడు, పొలసానిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 57/2, కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 435.6 చ.గ.లు)తో పాటు డి.నెం. 5-50 కొత్త డోర్ నెం. 5-12 యావదాస్తి. సరిహద్దులు:<br>తూర్పు: తాతా కృష్ణ స్థలం,<br>పశ్చిమం: చించిలి నాగేశ్వరరావు స్థలం<br>ఉత్తరం: ఆర్ & బి రోడ్డు,<br>దక్షిణం: చించిలి ఆంజనేయులు స్థలం. | 20/03/2025 & 20.03.2025 నాటికి రూ.23,87,161/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనభై ఏడు వేల నూట అరవై ఒకటి మాత్రమే) |
| LAN: P442PBL2985627<br>1. లక్ష్మి యాపిల్‌ఫార్మసీ మరియు ప్రొప్రైటర్ మురళి ఎరిగి సెట్టి<br>నివాసం: గ్రౌండ్ ఫ్లోర్ 1/2/94 ప్రకాశం రోడ్ తిరుపతి చిత్తూరు ఆంధ్రప్రదేశ్ 517501<br>మరియు నివాసం: చిత్తూరు రెవెన్యూ జిల్లా శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా తిరుపతి చంద్రగిరి సబ్ జిల్లా చంద్రగిరి మండలం నెం.71 ఏరియాపల్లి గ్రామ ఖాతాల సర్వే నెం. 292-1 3 సైట్ నెం 2-201 ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం. 657 ఎలక్ట్రిసిటీ సర్వీస్ నం. 5424222000143 చిత్తూరు జిల్లా. ఆం.ప్ర., 517102<br>2. మురళి ఎరిగి సెట్టి తండ్రి వెంకట రామయ్య ఎరిగి సెట్టి<br>నివాసం: 17-5-326 బలిజ స్ట్రీట్ తిరుపతి అర్బన్ తిరుపతి ఆంధ్రప్రదేశ్ 517501<br>3. ఇ లక్ష్మమ్మ భర్త ఇ వెంకట రామయ్య<br>నివాసం: 4-11 బలిజ స్ట్రీట్ ఆరెపల్లె చిత్తూరు ఆంధ్ర ప్రదేశ్ 517102<br>మరియు నివాసం: ఇం.నెం. 6-6 ఆరేపల్లి రంగంపేట చంద్రగిరి 517102 | ఆం.ప్ర., 517102, చిత్తూరు జిల్లా, చిత్తూరు రెవెన్యూ జిల్లా శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా తిరుపతి చంద్రగిరి ఉప జిల్లా చంద్రగిరి మండలం నం. 71లోని ఏరియాపల్లి గ్రామ ఖాతాల సర్వే నెం. 292-1 3 స్థలం మరియు ఆర్‌సిసి భవనం మరియు టెర్రస్డ్ ఇల్లు ప్రస్తుతం డోర్ నెం. 2-201 ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం. 657 విద్యుత్ సర్వీస్ నెం. 5424222000143 కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 1029 చ.గ.లు)తో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు- రాజా వీధి, పశ్చిమం- డికెటి భూమి, దక్షిణం- ఎం రామయ్య ఇల్లు, ఉత్తరం- ఇ.జయరామయ్య ఇల్లు. | 10/03/2025 & 10.03.2025 నాటికి రూ.21,06,000/- (రూపాయలు ఇరవై ఒక లక్షల ఆరు వేలు మాత్రమే) |
| LAN: P400PBL1065443<br>1. శివ్ శంకర్ మటన్ సప్లైయర్ మరియు ప్రొప్రైటర్ గోగికర్ శివశంకర్<br>నివాసం: శివశంకర్ మటన్ సప్లయర్ షాప్ నెం 2 మచ్చ బోలారం హైదరాబాద్ కుత్బుల్లాపూర్ మేడ్చల్ మల్కాజిగిరి హైదరాబాద్ తెలంగాణ 500010<br>మరియు నివాసం: ఇం.నెం. 2-3-524/55, ప్లాట్ నెం. 55/బి పార్ట్ సర్వే నెం. 143/ఎ, వార్డ్ నం.2 & బ్లాక్ నెం.3 మచ్చ బోలారం జిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్ అల్వాల్ మండలం మేడ్చల్ జిల్లా హైదరాబాద్ తెలంగాణ 500010<br>2. గోగికర్ మంజుల కేరాఫ్ గోగికర్ శివశంకర్<br>నివాసం: 2-3-524/55 కృష్ణ నగర్ కాలనీ గంగపుత్ర సంగం అల్వాల్ బోలరం హైదరాబాద్ తెలంగాణ 500010. మరియు ఎల్ఐజి 192/9 4వ ఫేజ్ 2 కెపిహెచ్‌బి కాలనీ కూకట్‌పల్లి బాలానగర్ రంగారెడ్డి 500085<br>3. గోగికర్ శివశంకర్ తండ్రి గోగికర్ పాండు, నివాసం: 2-3-524/55 కృష్ణ నగర్ కాలనీ గంగపుత్ర సంగం అల్వాల్ బోలరం హైదరాబాద్ తెలంగాణ 500010 | తెలంగాణ- 500010, హైదరాబాద్, మేడ్చల్ జిల్లా, అల్వాల్ మండలం, జిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్, మచ్చ బోలారం, వార్డు నెం. 2 & బ్లాక్ నెం.3, సర్వే నెం. 143/ఎ, ప్లాట్ నెం. 55/బి భాగములోని కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 110 చ.గ.లు)తో పాటు ఇం.నెం. 2-3-524/55 యావదాస్తి.<br>సరిహద్దులు:<br>తూర్పు- ప్లాట్ నెం. 54/బి,<br>పడమర- ప్లాట్ నెం. 55/బి భాగం,<br>ఉత్తరం- 30'0" వెడల్పు రోడ్డు,<br>దక్షిణం- పొరుగువారి భూమి. | 10/03/2025 & 10.03.2025 నాటికి రూ.33,11,882/- (రూపాయలు ముప్పై మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనభై రెండు మాత్రమే) |
| LAN: P544PBT10091218<br>1. అక్షయ హార్డ్‌వేర్ అండ్ సిమెంట్ ప్రొడక్ట్స్ మరియు ప్రొప్రైటర్: గోదారి కృష్ణస్వామి<br>నివాసం: 23-68 చున్నం బట్టి వాడ మంచిర్యాల, హైదరాబాద్ తెలంగాణ 504208 మరియు నివాసం: డి నెం. 23-68 కొత్త డి నెం. 23-93/1 సర్వే నెం. 475/13 అసెస్‌మెంట్ నెం. 1099008301 మున్సిపల్ బ్లాక్ నెం. 23 గర్మిల్ల గ్రామం మంచిర్యాల మండలం మరియు ఎస్ఆర్ఓ మంచిర్యాల మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్రం 504208<br>2. గోదారి శిరీష<br>3. గోదారి కృష్ణస్వామి తండ్రి గోదారి పోషం<br>క్ర.సం. 2 & 3 ఇరువురి నివాసం: 23-93/1 చున్నం బట్టి వాడ మంచిర్యాల ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్ మంచిర్యాల తెలంగాణ 504208<br>మరియు నివాసం: 23-68 చున్నం బట్టి వాడ మంచిర్యాల ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్ 504208 మంచిర్యాల ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్ 504208 | తెలంగాణ రాష్ట్రం- 504208, మంచిర్యాల జిల్లా, మంచిర్యాల మండలం మరియు ఎస్ఆర్ఓ మంచిర్యాల, గర్మిల్ల గ్రామం, మున్సిపల్ బ్లాక్ నెం. 23, అస్సెస్‌మెంట్ నెం. 1099008301, సర్వే నెం. 475/13, కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 202.23 చ.గ.లు)తో పాటు డి.నెం. 23-68 కొత్త డి నెం. 23-93/1 యావదాస్తి.<br>సరిహద్దులు: తూర్పు- దాత భూమి, పశ్చిమం- 15' వెడల్పు రోడ్డు. ఉత్తరం- దాత భూమి, దక్షిణం- దాత భూమి. | 24/03/2025 & 24.03.2025 నాటికి రూ.48,99,489/- రూపాయలు నలభై ఎనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) |

ప్రత్యామ్నాయ నోటీసు సర్వీస్ కోసం ఈ చర్య తీసుకోబడింది. పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు, హామీదారులు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీతో సహా బకాయిలను చెల్లించాలని సూచించడమైనది. విఫలమైనచో (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర హక్కు పరిష్కారానికి భంగం కలిగించకుండా) సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి తదుపరి చర్యలు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(4)లోని నిబంధనల ప్రకారం ప్రారంభించబడతాయి. పైన పేర్కొన్న పేర్లు గల పార్టీలు పైన పేర్కొన్న ఆస్తులను అన్యాక్రాంతం చేయవద్దని, వాటిలో థర్డ్ పార్టీ ఇంటరెస్ట్‌ను సృష్టించవద్దని కూడా సూచించడమైనది. వాటిపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చార్జ్ కలదు.
తేది: 17.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ICICI Home Finance** కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి కుర్లా రోడ్, జె.బి.నగర్, అంధేరి (ఇ), ముంబై - 400 059, ఇండియా.
బ్రాంచ్ ఆఫీస్: 7/242,243-7, శ్రీ వెంకటేశ్వర కాంప్లెక్స్, కోనేరు సెంటర్, మచిలీపట్నం, ఆంధ్ర ప్రదేశ్ 521001 హైదరాబాద్ - కూకట్‌పల్లి పార్ట్ ఎ, 2వ అంతస్తు, ఎంఐజి ధర్మా రెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072 బ్రాంచ్ ఆఫీస్: డి.నెం. 4-116/1/307, 3వ అంతస్తు, రాయిచందని స్క్వేర్, కోకాపేట్, నార్సింగి మున్సిపాలిటీ, హైదరాబాద్, తెలంగాణ- 500075 బ్రాంచ్ ఆఫీస్: 54-20-1బి, యూనిట్ నెం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నం. 2, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్. బ్రాంచ్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి, దా॥ ఎన్.వి.రమేష్ కాంప్లెక్స్, 13-1, 54, మెయిన్ రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్ 533001 బ్రాంచ్ ఆఫీస్: డి.నెం. 5-62, షాప్-8, 9, 10, 1వ అంతస్తు, బైపాస్ రోడ్, బస్వేశ్వర విగ్రహం దగ్గర, సంగారెడ్డి, తెలంగాణ 502001.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)లో నిబంధనల క్రింద స్థిర ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ తెలిపిన తేదిన వాటిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు రుణ ఖాతా నెం. | తెలిసిన తాకట్టు రుణ భారముల ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | ఆస్తి తనిఖీ తేది మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేది కంటే ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | (D) | (E) | (F) | (H) | | (I) |
| 1 | పాండు రంగారావు క్యానం (రుణగ్రహీత) వన రాజేశ్వరి క్యానం (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHVJW00001291465 | ప్లాట్ నెం:92, రోడ్ నెం:2, ఫేజ్-2, డ్రీమ్ సిటీ, కొమర్వోలు బస్ స్టాప్ దగ్గర, విలేజ్ రోడ్, కొమర్వోలు గ్రామం, ఆంధ్రప్రదేశ్ 520001 | రూ. 22,85,849/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 9,72,000/- / రూ. 97,200/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | భౌతికముగా స్వాధీనత |
| 2 | విశాల్ రాజ్ (రుణగ్రహీత) మున్ని కుమారి (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHDSK00001301755 | ఫ్లాట్ నెం.412, నాల్గవ అంతస్తు, బ్లాక్ బి, పదమ్ ప్రాజెక్ట్, సర్వే నెం. 135/ఎ మరియు 135/ఎఎ, మణికొండ జాగీర్ గ్రామం మరియు జి.పి. గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా తెలంగాణ రెడ్డి జిల్లా తెలంగాణ-500075 | రూ. 25,50,093/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 34,56,000/- / రూ. 3,45,600/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 3 | మున్ని కుమారి (రుణగ్రహీత) విశాల్ రాజ్ (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHDSK00001301756 | ఫ్లాట్ నెం.411, నాల్గవ అంతస్తు, బ్లాక్ బి, పదమ్ ప్రాజెక్ట్, సర్వే నెం. 135/ఎ మరియు 135/ఎఎ, మణికొండ జాగీర్ గ్రామం మరియు జి.పి. గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా తెలంగాణ రెడ్డి జిల్లా తెలంగాణ-500075 | రూ. 25,81,187/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 37,44,000/- / రూ. 3,74,400/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 4 | సంక సంజయ్‌కుమార్ (రుణగ్రహీత) సంక కృష్ణ మోహన్ (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHDSK00001505503 | ఇంటి నెం.9-1-311, హరిదాస్ పుర, లంగర్ హౌస్, హైదరాబాద్, తెలంగాణ-500008 | రూ. 58,11,855/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 68,98,500/- / రూ. 6,89,850/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 5 | షేక్ జీనాథ్ (రుణగ్రహీత) షేక్ రహమతుల్లా (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHSEC00001514107 & LHSEC00001514440 | ఇంటి నెం.4-93, మంఖల్ గ్రామం, తుక్కుగూడ మునిసిపాలిటీ, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా తెలంగాణ | రూ. 50,97,510/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 55,34,136/- / రూ. 5,53,414/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 6 | అప్పల ఆనంద్ కుమార్ (రుణగ్రహీత) ఎ వెంకటేశ్వరరావు (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHVJW00001324972 & LHVJW00001358370 | ఇం.నెం. 2- 239, సర్వే నెం. 477/2, బుదవారం రోడ్, గన్నవరం గ్రామ పంచాయతీ, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా 521101 | రూ. 46,29,401/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 72,45,000/- / రూ. 7,24,500/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 7 | అచంట సతీష్ (రుణగ్రహీత) సంపర ఉమా నాగ బాల (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHRJY00001498437 & LHRJY00001498438 | ఆర్.ఎస్. నెం. 378/2, డోర్ నెం. 2-141/1ఎ దగ్గర, ప్లాట్ నెం. 4, ఫిజికల్, టి.ఎల్.పి.నెం. 4/2018/ఆర్, జువ్వలపాలెం రోడ్, కుంచనపల్లి గ్రామం మరియు పంచాయతీ, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్, పశ్చిమగోదావరి జిల్లా. | రూ. 46,87,446/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 55,08,000/- / రూ. 5,50,800/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 8 | గౌండ్ల సతీష్ గౌడ్ (రుణగ్రహీత) గౌండ్ల అంజమ్మ (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. LHKKY00001491943 & LHKKY00001501629 | ప్లాట్ నెం. 9, సర్వే నెం. 281 మరియు 282/1, ఇస్నాపూర్ గ్రామం మరియు జి.పి., పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ. | రూ. 51,04,535/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 55,36,188/- / రూ. 5,53,619/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3 గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3 గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **వాల్యూ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు తెలిపిన మొత్తం బకాయిలు మరియు **22 మే, 25న సాయంత్రం 5.00** గంటలలోపు లేదా వరకు తదుపరి వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశముగా నోటీస్ ఇవ్వబడింది. లేనిచో సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాగోరు బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో బయానా (ఇఎండి) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇని చూడండి)ను **22 మే, 25న సా. 04:00 గం.లకు** లేదా అంతకంటే ముందు దాఖలు చేయవలెను. కాగోరు బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద **22 మే, 25న సాయంత్రం 05.00 గం.లకు** లేదా ఆలోగా దాఖలు చేయవలెను. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- ఆక్షన్"** పేరున నేషనలైజ్/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఉండవలెను.
తనిఖీ, వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకు లేదా టెండర్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారిని **9920807300** పై సంప్రదించగలరు.
ఎటువంటి తదుపరి కారణాలను తెలుపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి కలదు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://www.icicihfc.com/ని దర్శించగలరు.
తేదీ: 17.04.2025 అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ CIN: U65922MH1999PLC120106

# అర్ధరాత్రి అకాల వర్షం

- మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు రైతు పరిస్థితి



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి అనంతగిరి మండల వ్యాప్తంగా పలుచోట్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవడంతో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మూలిగే నక్క పై తాటిపండు పడ్డట్టు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఈదురుగాలులతో వర్షం పడింది .దీంతో ఎండబెట్టుకున్న ధాన్యం మళ్లీ తడిసాయి. ఏం చేయాలో రైతులు అర్థం కాని పరిస్థితిలో కన్నీటి పర్యంతమవుతున్నారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొలిచలం లక్ష్మీనారాయణ కౌలు రైతు మూడు ఎకరాల కౌలుకు తీసుకొని పంట పండించానని మంగళవారం సాయంత్రం కోత కోశానని తెలిపారు. అర్ధరాత్రి అనుకోకుండా కురిసిన అకాల వర్షానికి పంట పూర్తిగా తడిసిపోయిందని పెట్టుబడి పెట్టి పంట పండిస్తే ఈ విధంగా వర్షానికి ధాన్యం తడవడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని నినాదంతో వాపోయాడు. ప్రభుత్వ స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## సంచార చాపల విక్రయ వాహనాన్ని ప్రారంభించిన మంత్రి, కలెక్టర్

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి
- బండి సంజయ్ సహకారంతో నవోదయ పాఠశాల



**భీమదేవరపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. జిల్లాలో మొదటి సారి 60 శాతం సబ్సిడీతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వచ్చిన సంచార చాపల విక్రయవాహనాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మండలంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 16 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. భీమదేవరపల్లి లో నూరుగురి మహిళ రాజుల ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసి నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గత సీజన్లో సన్న వడ్లకు 500 బోనస్ పంపిణీ పూర్తి చేసుకున్నాం, అలాగే ఈ సంవత్సరం కూడా సన్నబట్టకు ప్రతి క్వింటాల్ 500 బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు. ఉగాది నుండి ప్రజలందరికీ సన్నబియ్యం పంపిణీ మొదలైందని ఈరోజు తెలంగాణలో ప్రతి బిడ్డ ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి చేసుకుంటున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు అయ్యాయని, ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు వస్తున్నాయని తెలిపుతూ, అర్హులకు మాత్రమే ఇల్లు వస్తాయి ఇందులో రాజకీయ ప్రమేయం ఉండదు, అంటూ పారదర్శకంగా ఇల్లు ఎంపిక జరుగుతుందని అన్నారు. గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీలు అర్హులను ఎంపిక చేస్తాయి అని తెలిపారు. అంబేద్కర్ జయంతి నుండి ధరణి స్థానంలో భూభారతి ప్రారంభమైందని అన్నారు. ఈనెల 28వ తేదీన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి రైతులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసి అమలు చేస్తున్నామని ఇప్పటికే ఎక్కడ ఉద్యోగ నియామకాలు చేయబడుతున్నది అన్నారు. కుల గణన పూర్తి చేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎల్కతుర్తి లో అంబేద్కర్ జంక్షన్ చేస్తున్నామని లో కూడా జంక్షన్ అభివృద్ధి చేస్తామని అన్నారు. కేంద్రమంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సహకారంతో నవోదయ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నట్టు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURTS COMPLE : AT HYDERABAD
O.S.No. 1029 OF 2025
BETWEEN :
1) Sri. Marti Someswara Sarma, S/o. (Late) Sri. Marthi Viswanadham @ M. Viswanadham @ M. Vishwanadham @ M. Viswanatham, Aged about : 70 years, Occupation : Retired Bank Employee, R/o. H. No. 3-4-484/2, Lingampally, PBVRR College, Lingampally, Himayathnagar, Station Kachiguda, Hyderabad – 500 027.
And 3 Others ....Plaintiffs
AND
1)The Tahsildar Himayathnagar Mandal, H. No. 1-7-106, 1065, Near RTC Kalyanamandapam, Vidyanagar Road, Musheerabad,Zamisthanpur, New Nallakunta, Hyderabad – 500 020. Cell no. 9848022338.
2)All Concerned DEFENDANT Nos. 1 & 2
TO
ALL CONCERNED
The above named plaintiffs have filed the above suit requesting this Hon'ble Court to declare themselves as the legal heirs of the deceased (Late) Sri. Marthi Viswanadham @ M. Viswanadham @ M. Vishwanadham @ M. Viswanatham, S/o. (Late) Sri. M. Somaiah @ M. Somaiah.who was expired on 26-12-1968 in H. No. 3-4-484/2, Lingampally, Hyderabad, which is within the limits of Registrar of Births and Deaths G.H.M.C. Circle No. 16, Amberpet, Vide Registration No. 1770 dated 19-09-2024 and (Late) Smt. Marthi Sree Mahalaxmi @ Sreemahalaxmi (who is the mother of the Plaintiffs) who was expired on 7-10-2007 in Kamineni Wockhardt Hospital, Hyderabad, Vide her death Certificate Registration No. 304 dated 06-11-2007 which was issued by Registrar of Births and Deaths, Circle No. 8, G.H.M.C. Hyderabad to mutate the property viz., H. No. 3-4-484/2, which si constructed in peace of plot of land bearing No. E known as Ghode Ki Khabar (Horse Grave) admeasuring to 714 Sq. yards bounded by North : Pipe Line :: South : Houses belonging to the public :: East : Plot No. F :: West : Plot No. D belonging to N.R. Mistry :: in their favour Vide O.S. No. 1029 of 2025. The above suit is posted to 01-05-2025 for appearance. Please take notice that if any body having any objections in the above matter, they may appear before the Hon'ble X Junior Civil Judge, City Civil Court Complex at Hyderabad on 01-05-2025 at 10.30 a.m. either in person or through an advocate with necessary documents. Otherwise the same will be decided in ex-parte.
(BY ORDER OF THE HON'BLE COURT)
K.V.S. SREEDHAR
COUNSELS FOR PLAINTIFFS
2-16-95, Prashanth Nagar,
Uppal, Hyderbad-500 039.
Cell No. 9949591593

**BRANCH SHIFTING**
మా విలువైన కస్టమర్ల కోసం, మా
SIRICILLA
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 18.07.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, H. No: 12-5-69 & 12-5-70,
Gopal Nagar, Near Gopal Nagar Chowrasta,
Siricilla, Rajanna Sircilla District,
Telangana State, Pin – 505301.
Phone No - 08723230016, 09188903411, 09567174164.
Email id - mgsir2383@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

Muthoot Finance **వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్** GSTN - 36AABCT0343B1ZZ
Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో 23.04.2025,10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరుపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 29.04.2025,02:00PM, వేలం చిరునామా : Muthoot Finance Ltd, 1-4-249/154,/D, D1,E And F, Shivasai Complex, Kudakuda Road, Suryapet, 508213 (Suryapet District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- త్రిముల్గెర్రీ(TE)(4531)- BVS- 314,

**2వ వేలం తేదీ : 29.04.2025,10:00AM, వేలం చిరునామా : Muthoot Finance Ltd,1-8-301/1, Near Bus Stand, Bhongir 508 116, WARANGAL, TELANGANA, 508116 (YADADRI Bhuvanagiri District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- వలిగొండ(TE)(4557)- MHL- 2576,

**2వ వేలం తేదీ : 28.04.2025,01:00PM, వేలం చిరునామా : Muthoot Finance Ltd,7-4-25/1, Omkar Nagar Bairamalaguda Village , Ranga Reddy 500074 (RANGAREDDY District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హాయత్ నగర్(AP)(2425)- MSL- 50698, MHL- 8266, హైదరాబాద్-ఓంకార్ నగర్(3191)- MSL- 19427, గచ్చిబౌలి(TE)(4757)- MSL- 10685, హైదరాబాద్-కే పి హెచ్ బి(3459)- MAL- 8066, హైదరాబాద్-మాదాపూర్(1174)- MAL- 11702, MLM- 1716, హైదరాబాద్ - షాపూర్ నగర్ ప్రధాన రహదారి(3539)- MSL- 17430, హైదరాబాద్-నిజాంపేట్(2349)- MAL- 12848, శేరిలింగంపల్లి(AP)(3217)- MAL- 12320, ఇబ్రహీంపట్నం సాగర్ రోడ్(AP)(2348)- MHL- 8144, కేశంపేట్(TE)(5184)- MSL- 1680, తుక్కుగూడ(AP)(3346)- MHL- 5018, యాచారం(TE)(4631)- MSL- 9887, MLM- 1176,

**2వ వేలం తేదీ : 28.04.2025,10:00AM, వేలం చిరునామా : Muthoot Finance Ltd, 3-11-482/1 shiva gnaga colony SAROOR NAGAR MANDAL 500074 (HYDERABAD URBAN District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-గోషామహల్(3167)- MHL- 4649, హైదరాబాద్-మలక్పేట్(0429)- MAL- 9988, హైదరాబాద్-హస్తినాపురం(2087)- MSL- 37613, హైదరాబాద్-వనస్థలిపురం(0627)- MAL- 12355, హైదరాబాద్-అబిడ్స్(1303)- MSL- 16960, హైదరాబాద్-అంబర్పేట్-ఆజాద్ నగర్(2934)- MAL- 6319, MSL- 13014, 13856, కమల నగర్-వనస్థలిపురం(4609)- MHL- 2687, కొత్తపేట(0861)- MHL- 5226, షాలిబండ(0926)- MAL- 13071, హైదరాబాద్-కళ్యాణ్ నగర్(1081)- MHL- 6940, హైదరాబాద్-తోలి చౌకి(1119)- MSL- 44402, హైదరాబాద్-బల్కంపేట్(1655)- MAL- 6233, హైదరాబాద్-లంగర్హౌస్(1372)- MSL- 38187, హైదరాబాద్-అమీర్ పేట(2633)- MSL- 28857, 29075, 29672, 29523, MHL- 4947, హైదరాబాద్-హిమాయత్ నగర్(2017)- MHL- 2086, హైదరాబాద్-క్రిష్ణ నగర్(1351)- MSL- 35978, హైదర్ షాకోట్-సన్ సిటీ(2457)- MAL- 16560, కావూరి హిల్స్ హైదరాబాద్(5264)- MSL- 1503, సికింద్రాబాద్ - బోవెన్పల్లి - మార్కెట్ యార్డ్(3082)- MSL- 16906, యూసుఫ్గూడ-వెంగల్ రావు నగర్(TE)(4995)- MSL- 4425, అంబర్పేట్(0942)- MHL- 3713, MLM- 1283, హైదరాబాద్-అశోక్ నగర్(0537)- MAL- 5997, 5864, MHL- 2394, MLM- 1250, హైదరాబాద్-నాచారం(1089)- MHL- 4630, పద్మారావు నగర్(TE)(5203)- MAL- 619, 620, MSL- 1210, MHL- 1330, 1392, సికింద్రాబాద్-లాలాపేట్(3440)- MSL- 18643, సికింద్రాబాద్-ఈస్ట్ మర్రేడ్పల్లి(1825)- MHL- 3092, సికింద్రాబాద్-త్రిముల్గెర్రీ(1932)- HDL- 60, హైదరాబాద్-అత్తాపూర్(2034)- MAL- 13940, MLM- 1623, HDL- 145,

**2వ వేలం తేదీ : 28.04.2025,04:00PM, వేలం చిరునామా : Muthoot Finance Ltd - RUKMINIPURI COLONY BRANCH PLOT NO. 14/A, FIRST FLOOR, SURABHI COMPLEX, OPP. FOOD WORLD, RUKMINIPURI COLONY, A.S RAO NAGAR 500062 (Medchal-Malkajgiri District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-చింతల్(1575)- MAL- 17979, దమ్మాయిగూడ(TE)(4711)- MHL- 3584, హైదరాబాద్-మల్కాజ్గిరి-ఈస్ట్ ఆనంద్ బాగ్(3444)- MSL- 10707, హైదరాబాద్-(2217)- MLM- 619, హైదరాబాద్-రుక్మిణిపురి కాలనీ(1616)- MSL- 27678, మల్కాజిగిరి-వినాయక్ నగర్(4804)- MSL- 4034, మల్కాజిగిరి-రాధాకృష్ణ నగర్(0835)- MSL- 41239, 41267, 41283, 41289, నేరెడ్మెట్(AP)(2449)- MSL- 15415, 14801, సికింద్రాబాద్-యాప్రాల్(3575)- MSL- 16547, ఉప్పల్-విజయపురి కాలనీ(3282)- MHL- 5833,

**2వ వేలం తేదీ : 29.04.2025,12:00PM, వేలం చిరునామా : Muthoot Finance Ltd, V.T.Nagar, Sagar Highway H.No - 133, First Floor 508245 (NALGONDA District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- చౌటుప్పల్(AP)(3142)- MAL- 14330, MSL- 23499,

**2వ వేలం తేదీ : 29.04.2025,11:00AM, వేలం చిరునామా : MUTHOOT FINANCE LTD , KOSGI BRANCH #H. NO. 2-25, BUS STAND ROAD, NARAYANPET (DIST.), TELANAGANA PIN- 509339 (NARAYANPET District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కోస్గి(4810)- MHL- 4879, MPL- 277,

**2వ వేలం తేదీ : 28.04.2025,12:00PM, వేలం చిరునామా : MUTHOOT FINANCE LTD, VIKARABAD BRANCH, H.NO:4-3-303 FIRST FLOOR ALAMPALLY ROAD VIKARABAD, VIKARABAD DIST, TELANGANA STATE-501101 (VIKARABAD District)**
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- తాండూర్(AP)(3499)- MSL- 34366, 34048, MHL- 4689, 6110,

గమనిక:- వేలం వేసే తేదీ (23.04.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టి సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62
Place : హైదరాబాద్
Date : 17.04.2025

# బియ్యమేనా.. పప్పు.. ఉప్పు ఏదీ?

- బియ్యం పంపిణీకే పరిమితం అవుతున్న రేషన్ షాపులు
- అంత్యోదయ కార్డులకు అడ్రస్సు లేని పంచదార
- అమ్మహస్తం పథకాన్ని పునరుద్ధరించాల్సిందే
- ప్రజల నుండి వస్తున్న డిమాండ్




**కోదాడ (నినాదం):** ప్రతి నిరుపేద కడుపునిండా పట్టెడు అన్నం తినాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అనేక అర్హులకు ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కూడా వెనకడుగు వేయకుండా నిరుపేదలకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రశంసలను మరోసారి నిరూపించుకుంది. ఎవరు ఏమి విమర్శించిన సన్నబియ్యం పంపిణీ పథకం మాత్రం పేదోడి గుండెను తాకింది అన్నది మాత్రం నిజం.... అంతటా ఈ పథకానికి గ్రామీణ ప్రాంతాల్లో విశేషమైన స్పందన లభిస్తుంది. ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని ఏటువంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్తులో నిర్విఘ్నంగా కొనసాగించాలి. అప్పుడే ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది.


**2013లో అమ్మ హస్తం పథకానికి అంకురార్పణ..**

పేదోడి కంచంలో అన్నం గిన్నెగా మారిన ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసి నిత్యావసర సరుకులను అందించాలనే డిమాండ్ పేద, మధ్య తరగతి వర్గాల నుంచి వినిపిస్తుంది. సబ్సిడీ ధరలపై ప్రజలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాల్లో కేవలం బియ్యం పంపిణీకే పరిమితం అవుతున్నాయి. గతంలో రూ. 2ల కిలో బియ్యం పేరిట దివంగత సీఎం ఎన్టీఆర్ పేదోడి కంచంలో అన్నం నింపాలనే పథకాన్ని ప్రారంభించగా తదనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు మరిన్ని సరుకులను జోడించి, పేద, మధ్య తరగతి వర్గాలకు తక్కువ ధరకే నిత్యావసర సరుకులను అందించింది. ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి 2013 ఏప్రిల్ నెలలో అమ్మ హస్తం పథకం కింద రూ.185కే 9 రకాల నిత్యావసర సరుకుల పంపిణీకి అంకురార్పణ చేసింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అనతికాలంలో రాజకీయ సమీకరణాలు మారడంతో అమ్మహస్తం పథకానికి మంగళం పాడడమే కాకుండా కేవలం రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీకే పరిమితం అయ్యారు. దీంతో పేదోడికి నిత్యావసర సరుకులు అందకుండా పోవడంతో పడరాని పాట్లు పడుతున్నారు. మార్కెట్లో ధరలు కొండెక్కడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు దినం పనిచేసి రెక్కలు ముక్కలు చేసుకుని తెచ్చిన డబ్బులు నిత్యావసర సరుకులకే వెచ్చించాల్సిన దుస్థితి నేడు గ్రామీణ ప్రాంతాలలో దాపురించింది. ఈ నేపథ్యంలో సంపన్నులు తినే సన్నబియ్యాన్ని సామాన్య ప్రజలు కడుపు నింపాలి బృహత్తర లక్ష్యంతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజూర్ నియోజకవర్గ కేంద్రంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**పథకానికి అనూహ్య స్పందన..**


సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పై ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 9లక్షలు 89వేల 158 రేషన్ కార్డులుండగా 29,28,549 యూనిట్లకు గాను ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యం చొప్పున ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. అందులో నల్గొండ జిల్లాలో 991 రేషన్ షాపుల ద్వారా 4,66,522 కుటుంబాలలో గల 13,85,442, సూర్యాపేట జిల్లాలో 650 రేషన్ 3,25,235 కుటుంబాల్లో గల 9,30,223 యూనిట్లకు, యాదాద్రి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 2,17,072 కుటుంబాల్లో గల 6,64,043 యూనిట్లు సన్నబియ్యం పొందుతున్నారు. గ్రామాలలో సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులు పోటీ పడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అమ్మహస్తం పథకం కింద రూ. 185కే చింతపండు, ఉప్పు, పప్పు, పామాయిల్, కారంపొడి, గోధుమపిండి,తదితర నిత్యావసర సరుకులను పంపిణీ చేయడంతో బడుగులకు కరువు తీరింది. ప్రతి పేదోడికి సన్నబియ్యం అందుతున్న నేపథ్యంలో... 13 యేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన అమ్మహస్తం పథకాన్ని తిరిగి పునరుద్ధరించాల్సిందేనంటూ సామాన్య మధ్య, పేద వర్గాల నుంచి డిమాండ్ రేకెత్తుతుంది.

## సన్నబియ్యంతో సహపంక్తి భోజనం




**గరిడేపల్లి ఏప్రిల్ 16(నినాదం న్యూస్) :** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె చాంద్‌మియా. సన్నబియ్యం లబ్ధిదారులు ఇంట్లో భోజనం కార్యక్రమాన్ని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేస్తూ ఈరోజు కీతవారిగూడెం లో ఈ కార్యక్రమాన్ని నకరికంటి రోశమ్మ ఇంట్లో వారితో సహబంతి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీ చైర్మన్ పెండెం శ్రీనివాస్ పర్సింగ్ ప్రెసిడెంట్ మూల గుండు, సీతారామిరెడ్డి , గుండు రామయ్య ,మాజీ ఎంపీటీసీలు బాల్తూరి సందీప్ ,పాలాల పరమేష్, బొరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కడప దేవదాసు. కత్తి సైదులు కృష్ణారెడ్డి ,పాలేటి ముత్తయ్య, షేక్ మీరా ,ఐక్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా వాసుకి నంది అవార్డు



**కోదాడ,ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన భక్తి గీతాలు గాయకుడు సూకపంగు గోపాలకృష్ణ కు నంది అవార్డు ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి అధివారం ప్రకటించారు.జయ ఇంటర్నేషనల్ హోటల్ అబిడ్స్ హైదరాబాద్ లో అవార్డు ప్రధానోత్సవం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సాంఖ్యక శాస్త్రాల్లు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నారు. పేద కుటుంబంలో పుట్టిన గోపాలకృష్ణ కళ ను నమ్ముకుని స్వశక్తితో వచ్చిన భక్తి, సామాజిక, గీతాలు పాడుతూ ఇంతటి స్థాయికి ఎదిగారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వెనక యెన్నో ఏండ్ల శ్రమ ఉన్నాదన్నారు.నంది అవార్డుకు నేను ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ గోపాలకృష్ణ ను అభినందించారు. ముందుముందు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, కోదాడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !

సంపాదకీయం

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మన అమెరికాతో ఎంత సన్నిహితంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను తక్కువలుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల ఫుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవ డంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోంది, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసి నట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేది క ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్ట ర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడిరది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలి మెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్ర మల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమె రికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరి కలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొం టోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధా రపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జివిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడా నికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్‌ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడిరచడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడాని కిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయా లను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడిరది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

## దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి - మేధావులు, రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి

**న్యూ ఢిల్లీ, (నినాదం):** ట్రంప్ అమెరికా అధ్యక్షుడుయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజ కీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యో గులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమ ర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్ప టికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంత ర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమ స్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికా రంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమ స్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయ డంతప్ప మరేమీ లేదు. జివిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవ కాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విప రిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండిరచిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమా పకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పి స్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్న గిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి.




నల్లధనాన్ని తవ్వితీయ డమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్దీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జివిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమ తుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరి ణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతు న్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్ర మాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు్లు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమా పక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవ సరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసర మైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలు గకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభ వించినపుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసు పత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి



వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవ నాలకు ఒకే స్టైయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టైయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకో వాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవ నాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణా సంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదా లు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి. అగ్ని ప్రమాదం జరిగిన పుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నిం చక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బెంజమిన్ ఫ్రాంక్లిన్



బెంజమిన్ ఫ్రాంక్లిన్ (జనవరి 17, 1706 – ఏప్రిల్ 17, 1790) అమెరికా విప్లవంలో పాల్గొని అమెరికా దేశాన్ని, రాజ్యాంగాన్ని స్థాపించిన విప్లవకారుల్లో ఒకడు. ఆయన బహుకళా ప్రావీణ్యుడు, గొప్ప రచయిత, చిత్రకారుడు, రాజకీయ నాయకుడు, శాస్త్రవేత్త, మేధావి. ఆయన కనిపెట్టిన వాటిలో "ఛత్వారపు కళ్ళద్దాలు", "ఓడొమీటర్ (ప్రయాణించిన దూరాన్ని సూచించేది)" మొదలగునవి చాలనే ఉన్నాయి. అగ్ని మాపక విభాగం, తపాలా సేవ, ఆసుపత్రి, లైబ్రరీ, అకాడమీ స్థాపనలో ఫ్రాంక్లిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఫ్రాంక్లిన్ "మొదటి అమెరికన్" అనే బిరుదుని కూడా పొందాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ 1706 జనవరి 17 ఆదివారం మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో జన్మించాడు. పిడుగులు పడి ఎన్నో విలువైన కట్టడాలు కూలిపోతూ ఉందడాన్ని చూసిన ఆయన, పిడుగుల బారి నుండి కట్టడాలను కాపాడటం కోసం "లైట్నింగ్ కండక్టర్" లను తొలిసారిగా 1752లో రూపొందించాడు. సముద్రం మీద కూడా ఎన్నో రకాల పరిశోధనలు చేసి సముద్రంలో చమురు వేస్తే దాని అలజడి తగ్గుతుందని కనుగొన్నాడు. ఆయన రూపొందించిన స్టౌవ్ లు, బై ఫోకల్ కంటి అద్దాలు ఇప్పటికీ వాడబడుతూ ఉన్నాయి. ఆమ్లీకృతంగా ఉన్న భూములలో సున్నం కలిపి తటస్థం చేయవచ్చని సూచించాడు. గాలి, వెలుతురు లేని చోట్ల అంటువ్యాధులు త్వరగా ప్రబలుతాయని కూడా హెచ్చరించాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తండ్రి బెన్ బోధకుడిగా మారాలని కోరుకున్నాడు. ఎనిమిదేళ్ళ వయసులో అతన్ని వ్యాకరణ పాఠశాలకు పంపాడు. పది సంవత్సరాల వయస్సు వరకు కొత్త పాఠశాలలోనే ఉన్నాడు. తన పాఠశాల రోజుల నుండి, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఒక నావికుడు కావాలను కున్నాడు. అతని తండ్రి అంగీకరించ లేదు. బెన్‌ను తన అన్నయ్య ప్రింటింగ్ షాపులో నేర్చుకోవడానికి పంపాడు. బెన్ ఫిలడెల్ఫియా, తర్వాత ఇంగ్లాండ్‌లో ఈ అభ్యాసాన్ని కొనసాగించాడు. చివరికి ఫిలడెల్ఫియాలో తన సొంత ముద్రణ వ్యాపారాన్ని స్థాపించాడు. రాజకీయాలతో సంబంధం పెట్టుకునే ముందు, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఫిలడెల్ఫియాలో ఒక ప్రింటింగ్ షాపును కలిగి, 1747 లో ప్రింటింగ్ నుండి రిటైర్ అయ్యాక, ఫిలడెల్ఫియా యొక్క పోస్ట్ మాస్టర్, బ్రిటిష్ నార్త్ అమెరికా కో–డిప్యూటీ పోస్ట్ మాస్టర్‌గా కూడా పనిచేశాడు. 1775 లో, అతను యునైటెడ్ స్టేట్స్ యొక్క మొదటి పోస్ట్ మాస్టర్ జనరల్ అయ్యాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ సుదీర్ఘ ఆవిష్కరణల జాబితాలో బైఫోకల్స్, మెరుపు రాడ్, గ్లాస్ అర్మోనికా, ఒక లైబ్రరీ కుర్చీ, ఈత రెక్కలు, దీర్ఘకాల పరికరం, ఫ్రాంక్లిన్ స్టవ్, కాథెటర్ తదితరులు ఉన్నాయి. 1741 లో, బెన్ ఫ్రాంక్లిన్ స్టవ్ అనే ఇనుప కొలిమిని కనుగొన్నాడు. బెన్ వయసు పెరిగేకొద్దీ అతని దృష్టి క్షీణించింది. అతను చదవడానికి ఇష్టపడ్డాడు. రెండు జతల గ్లాసుల మధ్య మారడం అలసి పోయాడు. ఒకటి విషయాలు దగ్గరగా చూడటానికి అతనికి సహాయ పడింది, మరొకటి దూరంగా చూడటానికి. అందువల్ల అతను రెండు జతల నుండి కటకములను సగానికి కట్ చేసి, ఆపై ప్రతి లెన్స్‌లో సగం ఒకే చట్రంలో ఉంచి, బైఫోకాల్స్‌ను కనుగొన్నాడు. తన జీవిత కాలంలో, బెంజమిన్ ఫ్రాంక్లిన్ అనేక రచనలు చేశాడు. బాగా తెలిసిన వాటిలో పూర్ రిచర్డ్ యొక్క అల్మానాక్ , రిచర్డ్ సాండర్స్ అనే మారుపేరుతో రాసిన వార్షిక ప్రచురణ తదితరాలు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం, అమెరికన్ ఫిలాసఫికల్ సొసైటీ, పెన్సిల్వేనియా హాస్పిటల్ మరియు ఫ్రాంక్లిన్ మరియు మార్షల్ కాలేజీని స్థాపించారు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తన జీవిత కాలంలో అనేక అంతర్జాతీయ ప్రయాణాలు చేశాడు. 1776–84: ఫ్రాన్స్‌కు అమెరికన్ కమిషనర్‌గా పనిచేస్తూ, ఫ్రాన్స్‌తో కూటమి ఒప్పందంపై చర్చలు జరిపారు. ఫ్రాంక్లిన్ సుభాషితాలలో.... మరణానంతరం కూడా గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయి లేదా వ్రాయదగిన పనులు చెయ్యి. తృప్తి పేదవాడ్ని ధనవంతుడిగా చేస్తుంది. అసంతృప్తి గొప్పవాణ్ణి పేదవాడిగా మారుస్తుంది. కోపంతో మొదలుపెట్టిన పని తప్పనిసరిగా అవమానాల పాలౌతుంది. ఖాళీ సమయం కావాలనుకుంటే సమయాన్ని సరిగ్గా వినియోగించు కోవాలి. కారణం లేకుండా ఎవరికి కోపం రాదు. అయితే ఎప్పుడో గాని సరైన కారణం ఉండదు. సహనం కలవాడు ఏదైనా సాధించగలడు. మంచి యుద్ధం, చెడ్డ శాంతి అనేది ఎప్పుడూ ఉండదు... ఆయనకు జీవిత కాలంలో ఎన్నో గౌరవ పురస్కారాలు లభించాయి. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ లో అతను సభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు. అమెరికా స్వాతంత్ర్యం కోసం కృషి చేసి, 1766 జూలై 4న స్వాతంత్ర్య ప్రకటన చేస్తూ సంతకాలు చేసిన వారిలో ఫ్రాంక్లిన్ కూడా ఉన్నాడు. 1777 లో రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు ఇతను కూడా ఎంతగానో సహకరించాడు. శాస్త్రవేత్తగా, రాజకీయవేత్తగా పరిణితి చెందిన ఆయన 1770 ఏప్రిల్ 17న మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

## ఊపిరిపీల్చుకుంటున్న రైతులు- జిల్లాల్లో పక్కాగా ధాన్యం సేకరణ



హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫ రాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులు రంగం సిద్ధం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహార మంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకే లకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించ డమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధి కారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబో తోందం టున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డు కునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందు బాటులో లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు ప్రారంభమైన కొద్దిరోజు లకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడు తోంది. ప్రతీఏటా పంటలను నిల్వ చేసేందుకు అవసరమయ్యే గిడ్డంగుల సౌకర్యం కొరతగా మారుతోంది. పంటల నిల్వ సామర్థ్యానికి అనుగుణంగా గిడ్డంగులు అందు బాటులో లేకపోతుం డడం ఇక్కట్లకు కారణమవు తోందంటున్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులు అందుకు సన్నద్ధమవుతున్నారు. పూర్తి స్థాయిలో వరికోతలు ప్రారంభం కాకముందే సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# ధాన్యం సేకరణలో పొరుగు కూలీలు

## ఏటా తరలివస్తున్న వేలాదిమంది

నిజామాబాద్: జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమ యం పట్టనుంది. ప్రతి సీజన్‌లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామా ల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంట వెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తర లించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉంది. ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మంది కూలీల అవసరం ఉంటుందని అంచనా. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తర లించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలు కు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయం లో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉంది. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోక పోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్‌లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగిం చుకునేందుకు సిద్ధమవుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన ధా న్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం తో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారం భించి ధాన్యం సేకరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువ గ్రామాల్లో రైతులు వరి కోతలు మొదలుపెట్టినందున కొను గోలు కేంద్రాలు ప్రారంభించగానే ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేసి కొను గోలు ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. సమయం తక్కువగా ఉన్న ఏ ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిగేవి ధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించి నందున మొదట కొన్ని రోజులు చిన్న చిన్న సమస్యలు ఏర్ప డిన వాటిని పరిష్కరించుకుంటూ ధాన్యం సేకరణ పూర్తిచేస్తా మని వారు తెలిపారు. సమయం తక్కువ ఇచ్చిన గన్నిబ్యా గులు, చేస్తున్నామని వారు తెలిపారు.

# రాష్ట్రాన్ని నిలబెట్టండి.. దేశం నిలబడుతుంది



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ద్వారా ఆర్థిక సంఘం బృందానికి వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు విరిగి సాయం చేసి నిలబెడితే.. రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణాన్ని పైనా వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వారికి సీఎం వివరించినట్టు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషల్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు.. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు. (గ్రామీణాభివృద్ధి.. పంచాయతీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతమందుకు వెళుతున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్- 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.


**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV

నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబయి, పూణె రోడ్, అకుర్ది, పూణె-411035
బ్రాంచ్ అడ్రస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుత్తి ఆంధ్రప్రదేశ్-515401

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 (1)తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ **రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్")** ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.

సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయముగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) /హామీదారు(ల) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది మరియు సెక్షన్ 13(2) క్రింద నోటీసులోని మొత్తము మరియు స్వాధీనతా తేది |
|---|---|---|
| **LAN-P6Q2PBS7936310**<br>**రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు:**<br>**1. కె. బదరినాథ్ తండ్రి శ్రీధర మూర్తి కల్లూరు**<br>**నివాసం:** సర్వే నెం. 460, డి.నెం. 18/323బి, వార్డు నెం. 18, గుంతకల్ మున్సిపాలిటీ, అనంతపూర్ రోడ్, గుంతకల్ ఎస్ఆర్‌డి అనంతపూర్ జిల్లా-515801 ఆంధ్రప్రదేశ్<br>**2. కల్లూరు సునీత భర్త కె. బదరినాథ్ తండ్రి కరణం సుబ్బా రావు, ఇరువురి నివాసం:** 18/323-ఆర్2 రాజేంద్రనగర్ గుంతకల్ అనంతపూర్ గుంతకల్ 515801 ఆంధ్రప్రదేశ్ | ఆంధ్రప్రదేశ్ గుంతకల్ ఎస్ఆర్‌డి, అనంతపూర్ జిల్లా-515801 అనంతపూర్ రెవెన్యూ డివిజన్, గుంతకల్ మున్సిపాలిటీ, వార్డు నెం. 18, సర్వే నెం. 460, డోర్ నెం. 18/323బిలో కామన్ ఏరియాలలో సమాంతర వాటాతో పాటు (86.05 చ.గ.ల విస్తీర్ణములో) గల యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** మున్సిపాలిటీ ప్రదేశము, **ఉత్తరం:** కె. శ్రీదేవి గృహము, **దక్షిణం:** జి. బసవరాజు & జి. చెన్నయ్య ల ప్రదేశము. | **10.12.2024**<br>రూ. **53,82,492/-** (రూపాయలు యాభై మూడు లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల తొంభై రెండు మాత్రమే)<br>స్వాధీనతా తేది: **11.04.2025** |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 11.04.2025

అధీకృత అధికారి
మెస్సర్స్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున


# తిరుమల తులాభారం కానుకల గోల్‌మాల్

- గత వైకాపా హయాంలో కాజేశారు
- టీటిడి సభ్యుడు

భాను ప్రకాష్‌రెడ్డి ఆరోపణ



**తిరుమల, ఏప్రిల్16 (నినాదం న్యూస్):** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భారీ స్కాం జరిగిందని, కోట్లాది రూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేసారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారికి మొక్కులు చెల్లింపులో భాగంగా భక్తులు వివిధ రూపంలో తులాభారం సమర్పిస్తారని, తులా భారం ద్వారా నిత్యం 10 లక్షల రూపాయలు.. కానుకలను భక్తులు సమర్పిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయల తులా భారం కానుకలను స్వాహా చేశారన్నారు. తులా భారంలో అక్రమాలు జరిగినట్లు విజిలేన్స్ నివేదిక ఇస్తే.. అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండి పోయారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తులా భారంలో అక్రమాలపై విజిలేన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ ఎగరడం.. నిఘా వైఫల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రతా సిబ్బంది కొరత వుందని.. సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో మంగళవారం డ్రోన్ ఎగరడం కలకలం రేపింది. అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరాను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ మంగళవారం దాదాపు పది నిమిషాల పాటు- శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు- తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను విచారిస్తున్నామని, డ్రోన్ కెమెరా మెమరీ కార్డును స్వాధీనం చేసుకొని అందులోని దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.


**ICICI Home Finance**

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అంధేరి కుర్లా రోడ్, జె.బి.నగర్, అంధేరి (ఇ), ముంబై - 400 059, ఇండియా.
బ్రాంచ్ కార్యాలయం: షాప్ నెం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ప్రక్కన, పార్క్ రోడ్, కర్నూల్- 5018001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)లో నిబంధనల క్రింద స్థిర ఆస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ తెలిపిన తేదిన వాటిని "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును. వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు రుణ ఖాతా నెం. | తెలిసిన తాకట్టు రుణ భారముల ఏవైనా ఉంటే వాటితో సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరాలు | బకాయి మొత్తం | రిజర్వు ధర / బయానా | ఆస్తి తనిఖీ తేది మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేది కంటే ఒక రోజు ముందు | SARFAESI దశ |
|---|---|---|---|---|---|---|---|---|
| (A) | (B) | (C) | | | | | | |
| 1 | ఎస్ సయీద్ అహ్మద్ (రుణగ్రహీత) సైదా అజీమ్ ఉన్నిసా (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. NHKNO00000834063 | కల్లూర్ సబ్-రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూల్ అధికార పరిధిలోని కర్నూలు నగరంలోని మాధవి నగర్‌లో, కల్లూర్ గ్రామంలోని సర్వే నంబర్ 728/1, ప్లాట్ నంబర్ 152, నెం. 87-107 గల ఇల్లు. | రూ. 21,88,070.38/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 89,00,100/- / రూ. 8,90,010/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |
| 2 | ఎస్ సయీద్ అహ్మద్ (రుణగ్రహీత) సైద్ అజీమ్ ఉన్నిసా (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా నం. ఖాతా నం. NHKNO00000834087 & NHKNO00000834088 | కల్లూర్ సబ్-రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూల్ అధికార పరిధిలోని కర్నూలు నగరంలోని వెన్నస్ కాలనీలో, కల్లూర్ గ్రామంలోని సర్వే నెం.385/1, ప్లాట్ నెం. 102, నెం. 45-142/70 గల ఇల్లు. | రూ. 43,72,824.00/- (11 ఏప్రిల్, 25 నాటికి) | రూ. 1,42,55,870/- / రూ. 14,25,587/- | 15 మే, 25 ఉ.11 గం.లు - మ.3గం.లు | 23 మే, 25 మ.2 గం.లు - మ.3గం.లు | 22 మే, 25 | లాంఛనప్రాయముగా స్వాధీనత |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **వాల్యూ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు తెలిపిన మొత్తం బకాయిలు మరియు **22 మే, 25న సాయంత్రం 5.00** గంటలలోపు లేదా వరకు తదుపరి వడ్డీతో చెల్లించడానికి చివరి అవకాశముగా నోటీస్ ఇవ్వబడింది. లేనిచో సెక్యూర్డ్ ఆస్తులు పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి. కాగోరు బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో బయానా (ఇఎండి) RTGS/ డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇని చూడండి)ను **22 మే, 25న సా. 04:00 గం.లకు** లేదా అంతకంటే ముందు దాఖలు చేయవలెను. కాగోరు బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద **22 మే, 25న సాయంత్రం 05.00 గం.లకు** లేదా అలోగా దాఖలు చేయవలెను. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ చిరునామా వద్ద చెల్లించబడేలా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- ఆక్షన్"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఉండవలెను.
తనిఖీ, వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకు లేదా టెండర్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణల కొరకు **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారిని **9920807300** పై సంప్రదించగలరు.
ఎటువంటి తదుపరి కారణాలను తెలుపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి కలదు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://www.icicihfc.com/ని దర్శించగలరు.

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,
CIN: U65922MH1999PLC120106

తేది: 17.04.2025, ప్రదేశం: కర్నూల్


# కాకానికి వరుస షాక్‌లు



**నెల్లూరు, ఏప్రిల్16(నినాదం న్యూస్):** ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మాజీమంత్రి కాకాణికి వరుసగా షాక్ మీద షాక్‌లు తుగులు తున్నాయి. ఆయన కేసుల్లో ఇరుక్కుని పరారీలో ఉండడంతో ఆయన అనుచరులు టిడిపిలో చేరుతున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తానికి మొత్తంగా ఖాళీ అవుతోంది. ఈ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.. దగ్గర దగ్గర నెలరోజులుగా పరారీలో ఉన్నారు. అతడి కోసం జిల్లా పోలీసులు గాలిస్తున్నారు. ఆ క్రమంలో హైదరాబాద్,బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి కాకాణి కోసం జల్లెడ పడుతున్నారు. అందులోభాగంగా అతడి బంధువులు, స్నేహితుల నివాసాలపై నిఘాను సైతం పెంచారు. ఇక అతడు దేశం విడిచి వెళ్లకొండ లూక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు.దీంతో కుటుంబ సభ్యులతో ఫోనులో కూడా అందుబాటు-లో లేకుండా కాకాణి తప్పించుకొని తిరుగుతూన్నార. ఈ నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణిపై వైసీపీ లీడర్ నుంచి కేడర్ వరకు ప్రతి ఒక్కరిలో నమ్మకం సన్నగల్లితొంది. దాంతో ఆ పార్టీకి చెందిన వారంతా వైసీపీకి గుడ్ బై చెప్పేసి.. టీడీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఆ క్రమంలో వైసీపీ సీనియర్ నేత అక్కెం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 40 కుటుంబాల వారు.. టీడీపీలో బుధవారం చేరారు. వారిలో ముఖ్య నేతలు.. పెదమల్లు శ్రీనివాసులు రెడ్డి,శేషారెడ్డి,రమణారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. వారిందరికి స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. పార్టీ కండువాలు కప్పి సాధరంగా టీ-డీపీలోకి ఆహ్వానించారు. దీంతో కాకాణికి దెబ్బ మీద దెబ్బ తగులుతోందనే ఓ చర్చ అయితే సర్వేపల్లి నియోజకవర్గంలో సాగుతోంది. ఎందుకంటే.. ఇప్పటికే ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలగా ఏర్పాడి.. కాకాణిని గాలిస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని కేడరంతా గంపగుత్తగా టీడీపీలో చేరిపోతోంది.

# పోర్న్‌సైట్లకు అశ్లీల వీడియోల సరఫరా..

- అమ్మాయిలను ట్రాప్ చేసి వీడియోల చిత్రీకరణ
- గుంతకల్లు కేంద్రంగా ముగ్గురు వ్యాపారం
- గుట్టురట్టు చేసిన ఎస్ఓటి పోలీసులు

**గుంటూరు, ఏప్రిల్16(నినాదం న్యూస్):** అశ్లీల వెబ్‌సైట్లకు వీడియోలు సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు- 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. ముగ్గురు నిందితులను గుంటూరులో పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. అశ్లీల వెబ్‌సైట్లకు నిందితులు వీడియోలను అందిస్తున్నారు. క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. గుంతకల్లుకు చెందిన లూయిస్ కాల్ సెంటర్ నడుపుతూ అక్కడ పనిచేస్తున్న వారితో బలవంతంగా అశ్లీల వీడియోలు చిత్రీకరిస్తున్నాడు. వాటిని నిషేధిత వెబ్‌సైట్లకు విక్రయిస్తున్నాడు. సైప్రస్ దేశానికి చెందిన సైట్ నిర్వాహకులు ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తున్నారు. లూయిస్‌తో పాటు- శ్రీకాకుళానికి చెందిన గణేశ్, జ్యోత్స్నలను అరెస్ట్ చేశాంఅని రవికృష్ణ తెలిపారు. అమ్మాయిలను ట్రాప్ చేసి ముగ్గులోకి దింపేవారు... అమ్మాయిల న్యూడ్ వీడియోలను బ్యాన్ చేసిన పోర్న్ వెబ్ సైట్లకు అమ్ముకుంటూ లక్షలకు లక్షలు సంపాదించేవారు... ఇలాంటి ఓ దుర్మార్గపు గ్యాంగ్ ఆట కట్టించారు సైబర్ సెక్యూరిటీ పోలీసులు.పల్లె గణేష్, తులగపు జ్యోత్సది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం. ఉద్యోగం కోసం బెగళూరు వెళ్లారు. వీరికి అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన లూయిస్ తో పరిచయం ఏర్పడింది. లూయిస్ గుంతకల్లులో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ముగ్గురూ కలిసి ఈజీగా డబ్బు సంపాదించడంపై దృష్టిపెట్టారు. పోర్న్ వెబ్ సైట్లకు అమ్మాయిల వీడియోలు అమ్మితే భారీగా డబ్బులు వస్తాయని భావించారు. అంతే అప్పటినుంచి అమాయక అమ్మాయిలను ట్రాప్ చేయడం మొదలుపెట్టారు. కాల్ సెంటర్ కు వచ్చే అమ్మాయిలను మాయమాటలు చెప్పి ట్రాప్ చేసేవాడు. గణేష్, జ్యోత్స్నలు కూడా బెంగళూరులో అమ్మాయిలను ట్రాప్ చేసేవారు. వీళ్లు ఒక స్టూడియో సెటప్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. తమ ట్రాప్ లో పడిన అమ్మాయిలతో న్యూడ్ వీడియోలు తీసేవారు. సైప్రస్ కు చెందిన ఎక్స్ యాంపస్టర్ అనే పోర్న్ వెబ్ సైట్‌తో లింక్ పెట్టుకున్నారు. ఈ పోర్న్ సైట్ ఇండియాలో బ్యాన్ చేశారు. అయితే వీరు మాత్రం యూఆర్ఎల్ లింక్ ద్వారా పోర్న్ వెబ్ సైట్‌లోకి అమ్మాయిల న్యూడ్ వీడియోలను పంపించేవారు. ఈ వెబ్ సైట్ లో లైవ్ వీడియోలను కూడా పెట్టేవారు. ఇలా అమ్మాయిల న్యూడ్ వీడియోలు, లైవ్‌లో న్యూడ్ వీడియోలు పెట్టడం ద్వారా భారీగా సంపాదించేవారు. అయితే సైబర్ సెక్యూరిటీ పోలీసులకు వచ్చిన సమాచారంతో అలర్ట్ అయ్యారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. డబ్బులకోసం అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నారని, వారి న్యూడ్ వీడియోలను లైవ్‌లో పెట్టేందుకు ఏకంగా స్టూడియో ఏర్పాటు చేశారని దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఎక్స్ యాంపస్టర్ పోర్న్ వెబ్ సైట్‌లో అనేక వీడియోలు, అమ్మాయిలతో లైవ్ లు కూడా ఇచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు.

అమ్మాయిల అశ్లీల వీడియోలు పెట్టడం ద్వారా నిందితులు గణేష్, జ్యోత్స, లూయిస్‌లు లక్షల్లో సంపాదించారని పోలీసుల విచారణలో తేలింది. గణేష్, జ్యోత్స్నలు 16 లక్షలు, లూయిస్ 11 లక్షలు పోర్న్ వీడియోలు సంపాదించినట్లు సైబర్ సెక్యూరిటీ పోలీసులు గుర్తించారు. ఈ డర్టీ గ్యాంగ్ ఎంతమంది అమ్మాయిలను ట్రాప్ చేసి న్యూడ్ వీడియోలను పోర్న్ వెబ్ సైట్లలో అప్ లోడ్ చేశారో గుర్తించే పనిలో పడ్డారు. సైబర్ మోసాలకు గురైనవారు వెంటనే 1930ను సంప్రదించాలని సూచిస్తున్నారు.

## జగన్ హెలికాప్టర్ వ్యవహారంలో..

# పైలెట్, కో పైలట్ల విచారణ



**అనంతపురం, ఏప్రిల్16(నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనలో హెలికాప్టర్ వివాదంలో ఏపీ పోలీసులు చాలా సీరియస్‌గా ముందుకెళ్తున్నారు. జగన్.. పాపిరెడ్డిపల్లి పర్యటనలో జనం పెద్దఎత్తున దూసుకురావడంతో హెలికాప్టర్ దెబ్బతింది. దీంతో వీఐపీని అందులో తీసుకెళ్లలేమని పైలట్లు చెప్పారు. దీంతో జగన్ రోడ్డు మార్గాన బెంగళూరుకు వెళ్లారు. అయితే, ఇందులో నిజానిజాలెంత అనే దానిపై విచారణ చేపట్టారు. ఈ అంశంపై విచారణకు రావాలని పైలట్ అనిల్ కుమార్, కో పైలట్ శ్రేయస్ జైన్ కు నోటీసులు ఇచ్చారు. పోలీసుల నోటీసుల మేరకు బుధవారం చెన్నేకొత్తపల్లి పోలీసుల ఎదుట కోపైలట్ శ్రేయస్ జైన్ హాజరయ్యారు. కో పైలట్‌ని డీఎస్పీ, సీఐలు సుదీర్ఘంగా విచారించారు. సుమారు 3 గంటల పాటు.. 100 ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. కుట్ర కోణం గురించి లోతుగా ఆరాతీశారు. టూవే బుకింగ్ చేసుకున్న సమయంలో హెలికాప్టర్ కు అర్థాంతరంగా ఎందుకు ఫ్లై చేశారన్న కోణంలో ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. అయితే మెయిన్ పైలట్ ను విచారణకు పిలిచే యోచనలో ఉన్నట్టు సమాచారం. రేపు పైలట్ అనిల్ కుమార్ కు నోటీ-సులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. పైలట్ అనిల్ కుమార్‌తో పాటు థర్డ్ పార్టీ టికెటింగ్ ఏజెన్సీ చిప్సన్ ఏవియేషన్ కంపెనీకి కూడా నోటీ-సులు ఇస్తారని పోలీసు వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రజల వల్ల హెలికాప్టర్ దెబ్బతిందా? లేకపోతే ఇక వేరే కారణమని ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు ఆరా తీసినట్టు సమాచారం. చాపర్ అర్థాంతరంగా వెనక్కి వెళ్లడంపై కో పైలట్ చెప్పిన అంశాలను రికార్డ్ చేశారు. ఏ నిబంధన ప్రకారం అలా వెళ్లాల్సి వచ్చిందో వివరణ కోరారు. ఊర లిస్ట్ ప్రకారం వెళ్లినట్లు పోలీసులకు సమాధానం ఇచ్చిన కో పైలట్.. ప్యాసింజర్ సైడ్ విండో క్రాక్ ఇవ్వడంపై కూడా వివరాలు తెలుసుకున్నారు. విచారణ మొత్తం వీడియో రికార్డింగ్ చేశారు. అయితే ఈ వ్యవహారం ఇంకా ఎంత దూరం వెళ్తుందన్నది చూడాలి.. మరోవైపు.. దీనిపై రాజకీయ ఆరోపణలు, విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి..

# తిరుపతి గోశాలను సందర్శించిన నారాయణ

- రాజకీయం చేయడం తగదని హితవు



**తిరుపతి, ఏప్రిల్16(నినాదం న్యూస్):** టీటీడీకి చెందిన ఎస్వీ గోశాలలలో వందలాది గోవులు మృతిచెందాయంటూ వైసీపీ నేతలు చేసిన ఆరోపణలపై దుమారం రేగింది.. అలాంటి ఏమీ లేదంటూ.. అదంతా తప్పుడు ప్రచారమేనంటూ టీటీడీ కొట్టిపారేసింది.. అయితే, క్షేత్రస్థాయిలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పరిశీలనకు వెళ్లారు.. తిరుపతిలోని ఎస్వీ గోశాలను పరిశీలించిన ఆయన.. గోవుల ఆరోగ్య పరిస్థితులు, గోవులకు అందుతున్న దాణాపై ఆరా తీశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. టిటిడి గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యం ఎక్కడా లేదు, గోవులకు కావాల్సినంత దాణా ఉందని వెల్లడించారు.. ప్రతినిత్యం గోవుల ఆరోగ్యాన్ని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. గోవులు పుష్టిగా ఆరోగ్యంగా ఉన్నాయని తెలిపారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. హరినాథరెడ్డిని సస్పెండ్ చేయడం కాదు విధుల నుంచి తొలగించాలని సీపీఐ నారాయణ డిమాండ్ చేశారు.. గతంలో గోవులకు పురుగుల దాణా పెట్టడం దారుణం అన్నారు.. కమిషన్ల కోసం హరినాథరెడ్డి గోవులను విక్రయించారు.. టైం స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి హరినాథరెడ్డి కమిషన్లు తీసుకునేవారు అంటూ ఆరోపణలు గుప్పించారు.. మరోవైపు.. తిరుపతి విమానాశ్రయంలో శ్రీవాణి టిక్కెట్లను అందిస్తుండడం శుభపరిణామంగా పేర్కొన్నారు. మూడు నెలలుగా శ్రీవాణి టిక్కెట్ల సంఖ్యను పెంచడాన్ని స్వాగతిస్తున్నాను అన్నారు. అయితే, గోశాలను వైసీపీ రాజకీయలబ్ధి కోసం వాడుకోవడం కరెక్ట్ కాదు, టీటీడీని అప్రతిష్టపాలు చేయవద్దు అని నారాయణ విజ్ఞప్తిచేశారు.

# శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ

- వాహనాలపై నిషేధంతో సత్ఫలితాలు

**శ్రీశైలం, ఏప్రిల్16(నినాదం న్యూస్):** నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

# ఏపీ ఫైబర్ నెట్ ప్రక్షాళన

- తిష్టవేసుకున్న 500 మంది ఉద్యోగుల తొలగింపు

**అమరావతి, ఏప్రిల్16(నినాదం న్యూస్):** ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్రవిమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోవడంతో పాటు- కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి.దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు- అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది.

# రైతుల ఉచ్చుకు చిక్కుకున్న చిరుత



**మదనపల్లె, ఏప్రిల్16(నినాదం న్యూస్):** అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పొన్నేటిపాళ్యం గ్రామం సమీపంలోని అడవిలో ఓ చిరుత ఉచ్చులో చిక్కుకుంది. రైతులు తమ పంట పొలాలను అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి ఏర్పాటు చేసిన ఉచ్చులో ఈ చిరుత చిక్కుకొని గంటల తరబడి నరకయాతన అనుభవించింది. బుధవారం ఉదయం పొలాలకు వచ్చిన రైతులు చిరుతను కనుక్కొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడారు. రాత్రి నుంచి ఉచ్చులో చిక్కుకున్న చిరుతను బయటకు తీసేందుకు ఫారెస్ట్ ప్రయత్నాలు చేసారు. ఎఫ్ ఆర్ వో జయ ప్రసాద్ రావు, సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు, ఫారెస్ట్ ఆఫీసర్లు సుమిత, జయరాం, ఉమాదేవిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. తరవాత దానిని సురక్షితంగా అడవిలోకి వదిలారు.

# మార్క్ శంకర్‌పై అసభ్యకర పోస్టులు



**గుంటూరు, ఏప్రిల్16 (నినాదం న్యూస్):** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టి.. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మార్క్ శంకర్ లక్ష్యంగా పెట్టిన పోస్ట్‌లపై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించామన్నారు. అందులోభాగంగా దర్యాప్తు చేపట్టామని... దీంతో ఈ పోస్టులు పెట్టిన వ్యక్తి..కర్నూలు జిల్లాకు చెందిన పొట్టపాశం రఘు అలియాస్ పుష్పరాజ్‌గా గుర్తించామని చెప్పారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసినట్లు- తెలిపారు. అల్లు అర్జున్, పవన్ కల్యాణ్ మధ్య జరిగిన సోషల్ మీడియా వార్‌లో భాగంగా అతడు ఈ పోస్ట్ చేశారని పేర్కొన్నారు. అల్లు అర్జున్‌కు మద్దతుగా మెగా కుటు-ంబంపై రఘు అలియాస్ పుష్పరాజ్ ద్వేషం పెంచుకున్నాడని తెలిపారు. గతంలో మహిళలపై సైతం ఇతడు అసభ్యకరమైన పోస్టింగ్స్ పెట్టాడని గుర్తు చేశారు. సింగపూర్‌లోని ఓ పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై సమాచారం తెలియగానే.. పవన్ కల్యాణ్‌తో పాటు ఆయన సోదరుడు చిరంజీవి దంపతులు సింగపూర్ వెళ్లారు. అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మార్క్ శంకర్ ఆరోగ్యం ప్రస్తుతం కుదుట పడినట్లు తెలుస్తోంది. మరోవైపు కుమారుడు ప్రాణాలతో సురక్షితంగా బయటపడడంతో.. మార్క్ శంకర్ తల్లి అన్నా.. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తలనీలాలు సమర్పించుకొన్నారు. అలాగే వెంగమాంబ సన్నిధిలో ఒక పూట భోజనానికి విరాళం సైతం అందజేశారు. అలాంటి వేళ.. మార్క్ శంకర్ గాయపడ డంతో.. అతడినే లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో నిందితుడిని అరెస్ట్ చేశారు.

# ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి

- కేఎస్ పీపీ పట్టాల ప్రదానోత్సవంలో కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు





**జిన్నారం /పటాన్ చెరు ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన కౌటిల్యా విద్యార్థులంతా ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అభిలషించారు. ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని ఏప్రిల్ 16న (బుధవారం) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ అకడమిక్ ప్రొసెషన్ తో ప్రారంభమైన ఈ వేడుక జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారం చుట్టుకుంది. పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. జాతీయంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజా విధాన రూపకల్పనలో వారు పోషించే కీలక పాత్రను తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. 'మీరు వాస్తవ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు, సమాజంలో అర్థవంతమైన మార్పును సృష్టించే జ్ఞానం, విలువలు, ఉద్దేశ్యాన్ని మీతో తీసుకెళ్లండి' అని ఆయన ఉద్బోధించారు. సాంప్రదాయ మార్గాలను మించి ఆలోచించమని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహిస్తూ, 'ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి. విధాన వ్యవస్థాపకతను అన్వేషించండి. మిమ్మల్ని మీరు సవాలు చేసుకోండి. కొన్నిసార్లు మీరు ఉపరితలంపైకి ఏమి పెరుగుతుందో చూడటానికి నీటిని కదిలించాలి. త్వరగా నేర్చుకోండి, నడవండి, పరుగెత్తండి, ఎగరండి- కానీ ఎల్లప్పుడూ మీ పాదాలను స్థిరంగా ఉంచండి' అని ఉద్బోధించారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్టణం పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథి రామ్మోహన్ నాయుడును శ్రీభరత్ సత్కరించగా, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ సభకు పరిచయం చేశారు. ఈ ఏడాది 30 మంది విద్యార్థులకు పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను ప్రదానం చేశారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బంగారు పతకాలను ఇచ్చి సత్కరించారు. మాస్టర్స్ ప్రోగ్రామ్ లో అగ్రస్థానంలో నిలిచిన ఒయిషిక్ భట్టాచార్యను గీతం అధ్యక్షుడి పేరిట ఏర్పాటు చేసిన బంగారు పతకంతో సత్కరించారు. చెరుకూరి శ్రీహర్షకు యనమంద్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. రోహిత్ సింగ్ గౌతమ్ ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను గౌరవనీయమైన డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. డిగ్రీ ప్రదానోత్సవాన్ని కేఎస్ పీపీ డీన్, ఐక్యరాజ్య సమితిలో భారతదేశ పూర్వ శాశ్వత ప్రతినిధి ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ నిర్వహించగా, ముఖ్య అతిథి డిగ్రీలు, సర్టిఫికెట్లను విద్యార్థులకు ప్రదానం చేశారు. గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, డిగ్రీ రికార్డులను అధికారికంగా గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజాకు అందజేశారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు కేఎస్ పీపీ విద్యార్థి వైభవి అవస్థికి ప్రతిజ్ఞ ప్రతిని అందజేయగా, ఆమె విద్యార్థులతో బిగ్గరగా ప్రతిజ్ఞ చేయించారు. మాస్టర్స్ పట్టాను అందుకున్న విద్యార్థి షితిజ్ ఝా, 2025 తరగతి సమిష్టి ప్రయాణం, వారి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ గ్రాడ్యుయేషన్ ప్రసంగం చేశారు. అధ్యాపకులు, యాజమాన్యాల అంకితభావం, మార్గదర్శకాలకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. చివరిగా, కేఎస్ పీపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వసుధ కట్జు వందన సమర్పణ, ఆ తరువాత జాతీయ గీతాలాపనతో ఈ పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పదోన్నతి పొందిన పోలీసులకు సన్మానం



**అల్వాల్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** తిరుమలగిరి పి యస్ నందు విధులు నిర్వహిస్తున్నటువంటి సిబ్బంది పదోన్నతి పొందిన సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ సి పి నార్త్ జోన్ ట్రాఫిక్ శ్రీ శంకర్ రాజు,డేవిడ్ రాజు ఏ ఎస్సై గా పదోన్నతి పొంది హైదరాబాద్ నుండి సైబరాబాద్ కు బదిలీ కావడం జరిగింది.కానిస్టేబుల్స్ పవన్ ప్రసాద్ తిరుపతి లు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందియున్నారు ఏసీ పి నార్త్ జోన్ ట్రాఫిక్ ఈ ముగ్గురిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడమే కాక భవిష్యత్ లో కూడా ఇదేవిధంగా ఉద్యోగమే పరమావధిగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఇంకా ఉన్నతమైన స్థానాలకు వెళ్ళాలని ఆకాక్షించారు. తిరుమలగిరి సిబ్బంది అందరికూడా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణానికి వీలు కల్పిస్తున్నటువంటి త్రిముల్గెర్రి ట్రాఫిక్ పి యస్ సేవలను కూడా ప్రశంసించారు.

## ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పనులు

- మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్ ఎండి జహంగీర్



**చేవెళ్ల ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** ఎమ్మెల్యే చొరవతో గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని, మాజీ వైస్ ఎంపీపీ కర్నే శివప్రసాద్ మాజీ సర్పంచ్ ఎం డి జాంగిర్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరేళ్ళ వార్డులోని ఎస్సీ కాలనీలో రూ. ఐదు లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్, సిసి రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తామని . ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బండ్ల రవి, ఛాన్ పాషా, చాకలి రవి, బ్యాగరి యాదయ్య, సంజీవయ్య, ఏర్పుల రాజు, బాయికాడి యాదయ్య, కరికే శ్రీపాల్, గంగారాం అశోక్, మహిళలు, గ్రామ పెద్దలు తదితరుల్లున్ను పాల్గొన్నారు.

## పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 2025 క్యాలెండర్

- ఆవిష్కరించిన రాచకొండ కమిషనర్ సుదీర్ బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్16,(నినాదం న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆర్ పి సిసి ఎస్ 2025 క్యాలెండర్‌ను కమిషనర్ సుదీర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ పి సిసి ఎస్ కు సంబంధించిన ఆర్థిక సంవత్సరం 2024%-%25 ఆడిట్‌ను త్వరితగతిన ప్రారంభించి, సభ్యులకు థ్రిఫ్ట్ పైన వడ్డీ, షేర్‌లపై డివిడెండ్ త్వరలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్, ట్రెజరర్ బాలరాజ్, డైరెక్టర్లు శ్రీ సంగి వలరాజు, రవీందర్ రెడ్డి, సువర్ణ, మరియు లక్ష్మీ ప్రసన్న, సొసైటీ అకౌంట్స్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డుపై ఆక్రమణల తొలగింపు



**చేవెళ్ల ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు, టౌన్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో రోడ్డుపై అక్రమనలను చేవెళ్ల టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మనిహారిక,వారి సిబ్బంది చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు కలిసి జాతీయ రహదారి వెంట ఉన్న అక్రమ కట్టడాలను, షాపులను లను తొలగించారు.ఈ సందర్భంగా చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ వెంకటేశం మాట్లాడుతు రోడ్డు పక్కన షాపుల వల్ల వినియోగదారులు వారి వాహనాలు రోడ్డు మీద పార్కింగ్ చేయటం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడమే కాకుండా ఆక్సిడెంట్ కూడా జరిగే ప్రమాదం ఉన్నందున వాటిని తీసి వేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్క వాహనదారులు తమ వాహనాలను రోడ్డు పై పార్కింగ్ చేయకూడదు అని, వాహనదారులు రాంగ్ రూట్ లో వాహనాలను నడపకూడదు అని సూచించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన చిన్నారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి సిబ్బంది రిజిస్టర్ ను తనిఖీ చేశారు.ఆస్పత్రిలో అన్ని వార్డులు తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో రోగుల ఆరోగ్య పరిస్థితిలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు, సిబ్బంది చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఉచిత త్రాగునీరు సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ ఉండాలని, అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండలం ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్, వనపర్తి జిల్లా ఎఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## "విద్యా కుసుమాలకు" ఎమ్మెల్యే వివేకానందుని చేయూత



- చదువుల తల్లి సంధ్యకు వైద్య విద్య ఖర్చులు చెల్లించిన ఎమ్మెల్యే
- వైద్య, విద్య పూర్తి చేసుకొని పట్టా అందుకున్న సంధ్య
- కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఆశీస్సులు పొందిన డాక్టర్ సంధ్య

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** ప్రజా సేవకుడు, విద్యాభ్యాస ప్రేరకులు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆర్థిక చేయూతతో వైద్య విద్యను పూర్తిచేసి ఎందరికో ఆదర్శంగా నిలిచిన ఓ వైద్య విద్యార్థిని సంధ్య వివరాల్లోకి వెళితే. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 60 గజాలు - తెలుగు తల్లి నగర్ లో నివాసముండే ముదిగొండ లక్ష్మయ్య, లక్ష్మమ్మలకు నలుగురు సంతానం. వీరిలో మొదట ముగ్గురు ఆడపిల్లలు (ఝాన్సీ, సంధ్య, కళ్యాణి) ఒక అబ్బాయి (ఆదిత్య) ఉన్నారు. కుటుంబంలో కొందరు ఆడపిల్లలను భారంగా భావించి చూసే సమాజంలో ఆ పిల్లల తండ్రి లక్ష్మయ్య దినసరి కూలీగా జీవనం కొనసాగిస్తూ చదువులో తమ పిల్లలకు ఉన్న మక్కువను ప్రోత్సహిస్తూ వారి ఆశలకు రెక్కలు తొడుగుతూ సమాజంలోని ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా చదివించారు.పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైన వెనుకడుగు వేయలేదు. ఈ క్రమంలో చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉంటూ సైన్స్ విభాగంలో తన కూతురు సంధ్య మక్కువను తండ్రి లక్ష్మయ్య గుర్తించి చదివించసాగాడు. సంధ్య చిన్ననాటి నుంచి చదువులో చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నది. ఒకటవ తరగతి నుంచి నాల్గవ తరగతి వరకు సూరారం లోని శ్రీరత్న మోడల్ స్కూల్ నందు విద్యాభ్యాసం కొనసాగించిన సంధ్య, ఆ తర్వాత గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి నగరంలోని గౌలిదొడ్డిలోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో సీటు సాధించి ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. 2016వ సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 9.5 పాయింట్స్ తో ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి అనంతరం తన లక్ష్యానికి అనుగుణంగా బైపీసీ విభాగాన్ని ఎంచుకొని గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాలలో 2016 నుంచి 2018 వరకు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి 1000 మార్కులకు గాను 966 మార్కులు సాధించింది. 2018 నుంచి 2019 వరకు అక్కడే లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని 2019లో జరిగిన నీట్ పరీక్షలో 4,545 వ ర్యాంక్ సాధించి ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎంబిబిఎస్ సీటును సాధించింది. అప్పటికే భారంగా బతుకు జట్కా బండిని ఈడ్చుకు వస్తున్న లక్ష్మయ్యకు చదువులల్లో పిల్లలు సాధిస్తున్న విజయాలను చూసి ఒకపక్క మురుస్తూనే మరోవైపు వైద్య విద్య పూర్తి చేసేందుకు కట్టవలసిన ఫీజు కట్టలేక సతమతమవుతున్నాడు. ఈ సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను ఆశ్రయించగా చదువు పట్ల విద్యార్థిని సంధ్యకు ఉన్న ఆసక్తిని, మక్కువను గుర్తించిన ఎమ్మెల్యే వివేకానంద్ ఆ విద్యార్థిని సంధ్యకు వెన్నుదండగా నిలుస్తూ తనను ప్రోత్సహిస్తూ నాలుగు సంవత్సరాల వైద్య విద్యకు అవసరమయ్యే అన్నీ ఖర్చులను తానే పూర్తిగా భరిస్తూ విద్యార్థిని సంధ్యను ప్రోత్సహించారు. ఈ క్రమంలోనే వైద్య విద్యార్థిని సంధ్య మెడిసిన్ పూర్తిచేసుకొని ఈనెల 14వ తేదీన నిర్వహించిన స్నాతకోత్సవంలో మెడిసిన్ పట్టాను అందుకుంది. వైద్య విద్యను పూర్తిచేయాలన్న తన కలను సార్థకం చేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి కృత్ఞతలు తెలియజేస్తూ ఆశీస్సులు అందుకున్నారు. వైద్యవిద్యను పూర్తిచేసిన ప్రజా సేవలోకి అడుగుతున్న డాక్టర్ సంధ్యను ఉద్దేశించి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ ఆడపిల్లలు, మగ పిల్లలు అంటూ ఎవరిని తక్కువ, ఎవరిని ఎక్కువ చేసి చూడవద్దని అన్నారు. పేదరికంలో పుట్టి వైద్య విద్యను పూర్తి చేయాలన్న సంధ్య ఆశయం తనకు బాగా నచ్చిందని, చదువు పట్ల మక్కువ ఉన్న ఇలాంటి పిల్లలే భావితరాలకు ఆదర్శమన్నారు. విద్య పట్ల అత్యంత మక్కువ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించినట్లయితే మరింత మంది పేదలకు వైద్యాన్ని అందించడంతోపాటు రాబోయే తరాలకు మంచి స్ఫూర్తిని పంచిన వారమవుతామన్నారు. సంధ్య రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే వివరించారు.

## ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే పోలీస్ ప్రజా భరోసా ఉద్దేశం

- కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి




**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడమే పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం ఉద్దేశమని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో బుధవారం రాత్రి స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమానికి సీఐ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు.నేరాల్లో చిక్కుకుంటే యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడంలో, విదేశాలకు వెళ్లడం, పైచదువుల విషయంలో సమస్యలు వస్తాయని చెప్పారు...సామాజిక అంశాలు చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు.సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, ఏఎస్ఐ లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## చౌకధర దుకాణాల్లో అకౌంట్ బుక్ పకడ్బందీగా నిర్వహించాలి



- డీలర్లను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** చౌక ధర దుకాణాల్లో అకౌంట్ బుక్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రేషన్ డీలర్లను ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని చౌక ధర దుకాణానికి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణంలో ఉన్న బియ్యం నాణ్యతను పరిశీలించడంతో పాటు లబ్ధిదారులకు బియ్యం నాణ్యతపై అడిగి అభిప్రాయం తెలుసుకున్నారు. ఇప్పుడు ఇస్తున్న సన్న రకం బియ్యం నాణ్యత చాలా బాగుందని, తినటానికి చాలా రుచికరంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. చౌక ధర దుకాణం పరిధిలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. అకౌంట్ బుక్ సరిగ్గా నిర్వహించాలని, లబ్ధిదారులకు బియ్యం ఇచ్చినట్టు రశీదులు సైతం ఇవ్వాలని డీలర్ ను ఆదేశించారు.తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఆర్.ఐ. మధు సాగర్ కలెక్టర్ వెంట ఉన్నారు

## కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం




**హుజూర్‌నగర్, ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్) :** హుజూర్ నగర్ పట్టణంలోని పీర్ల చావడి ప్రక్కనే విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఎలాంటి రక్షణ కంచె లేకుండా డేంజర్ సిగ్నల్ ఇస్తుంది.రక్షణ కంచె ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.దీంతో ట్రాన్స్ ఫార్మర్ కు పక్కనే రహదారి గుండా పట్టణ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు.పైగా ట్రాన్స్ ఫారమ్ తక్కువ ఎత్తులో ఉండటంతో చిన్న పిల్లలకు కూడా అందుతుంది.దీంతో ఇటుగా వెళ్ళేవారికీ ఎప్పుడూ ఏ విధంగా ప్రమాదం పొంచి ఉందో చెప్పలేని పరిస్థితుల్లో ఉంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్ఫర్మర్ కు రక్షణ కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సిరిసిల్లలో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయండి

- సానుకూలంగా స్పందించిన మంత్రులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
- కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్ లకు బండి సంజయ్ వినతి

**కరీంనగర్, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాలను ఆధ్యాత్మిక విశ్రాంతి కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కోరారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ పథకం కింద నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. అట్లాగే సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. బుధ వారం సాయంత్రం బండి సంజయ్ కుమార్ న్యూ ఢిల్లీలో రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్‌లను వేర్వేరుగా కలిసి ఈమేరకువినతిపత్రాలు అందజేశారు.

తెలంగాణ రాష్ట్రంలో పర్యాటకాన్ని అత్యవసరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ పథకం కింద ఆయా ప్రాంతాలకు నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. బండి సంజయ్ విజప్తిపట్ల గజేంద్రసింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు



తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన సందర్భంగా సైనిక్ స్కూల్ ఏర్పాటుపై వినతి పత్రం అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణం లేదా సిద్ధిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ పాఠశాల లేని విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక యువత భారత సాయుధ దళాల్లో చేరాలన్న ఆసక్తి గణనీయంగా పెరిగినప్పటికీ, ఈ జిల్లాల్లో సైనిక విద్యకు అవసరమైన అవకాశాలు లేవని చెప్పారు. సైనిక్ పాఠశాలలు శిష్టాచారంతో, ప్రేరణతో, సేవాభావంతో కూడిన యువతను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సైనిక్ స్కూల్లో చేరిన విద్యార్థులు భవిష్యత్తులో భారత సాయుధ దళాల్లో చేరి దేశానికి సేవ చేస్తారు. సిరిసిల్ల లేదా హుస్నాబాద్‌లో ఇలాంటి పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాయకత్వ శిక్షణ అందే అవకాశం కలుగుతుంది. దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో దేశ జాతీయ ఏకతా, దేశభక్తి భావనను పెంపొందించే అవకాశాలున్నాయి అని పేర్కొన్నారు. కేంద్రం సైనిక స్కూల్ ను మంజూరు చేస్తే భూమి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బండి సంజయ్ వినతిపట్ల సానుకూలంగా స్పందించిన రాజ్ నాథ్ సింగ్ సిరిసిల్ల లేదా హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అవకాశాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## పోడు భూములు నరికిన కలప స్మగ్లింగ్ చేసిన కఠిన చర్యలు

**- డిఎఫ్ఓ కృష్ణ గౌడ్**



**ఆళ్లపల్లి/గుండాల ఏప్రిల్ 16 నినాదం న్యూస్ :** వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారి డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ అటవీ శాఖ సిబ్బంది బీట్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన గుండాల రేంజ్ పరిధిలో గల ఫారెస్ట్ సిబ్బందితో వైల్డ్ లైఫ్ అడవిలో జంతువుల వేటాడడం కొత్తగా పోడు భూములు నరికిన కలప స్మగ్లింగ్ చేసిన అడవిలో ఉన్న వన్యప్రాణుల నీటి కుంటలు, తొట్లను వివిధ రకాల వృక్ష జాతి మొక్కలను పరిశీలించారు. తదనంతరం అటవీ మంటల నివారణ, వన్యప్రాణుల సంరక్షణ చర్యలపై అటవీశాఖ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేంజర్ నరసింహారావు, ఎఫ్ఆర్వోలు, సెక్షన్ బీట్ అధికారులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం



**చేవెళ్ల ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గేట్ సమీపంలో గల ఎస్ఎల్ఎల్వి కన్వెన్షన్ లో నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై, ఆ చిన్నారులని ఆశీర్వదించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య మాజీ జడ్పీటీసీ మార్పల్లి మాలతీ కృష్ణ రెడ్డి వీరేందర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో సమపంక్తి భోజనం



**హుజూర్ నగర్ (గరిడేపల్లి)ఏప్రిల్ 16(నినాదం న్యూస్):** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపుర అంజన్ రెడ్డి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ చాంద్మియా దళిత కుటుంబానికి చెందిన నకిరెకంటి రోశమ్మ ఇంట్లో సమపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి పారుదలశాఖ మంతి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మానస పుత్రిక అయినటువంటి సన్న బియ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కడుపు నింపడానికి సన్నబియ్యం అందించడం చారిత్రాత్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామంజీ,మాజీ ఎంపీటీసీలు బాల్తూరి సందీప్,పాకాల పరమేష్, బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కడప దేవదానం కత్తి సైదులు, కృష్ణారెడ్డి,పాలేటి ముత్తయ్య, షేక్ మీరా,బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్‌లో పాత సిబ్బందినే కొనసాగించాలి



**ములకలపల్లి రాములు**

**హుజూర్ నగర్ (గరిడేపల్లి) ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్):** వెలిదండ నాగార్జునసాగర్ ఎడమకాలపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ లో గత 30 40 సంవత్సరాల నుంచి పని చేస్తున్న సిబ్బందిని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు బుధవారం వెలిదండ గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి కష్టపడి పని చేసిన సిబ్బందిని పక్కకు పడేసి ఏజెన్సీ పేరుతో కొత్త సిబ్బంది నియమించడం అన్యాయమని ఆయన విమర్శించారు గత 40 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ లిఫ్ట్ ఇరిగేషన్లలో అనేక అనుభవాలు ఘటించిన పాత సిబ్బంది రైతులకు అండగా ఉంటూ కష్టపడి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వాహంలో బాధ్యత వహించిన వారిని కాదని కొత్తవారిని నియమించడం ప్రభుత్వానికి తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ పరిశీలన చేసి కొత్తగా ఎంపిక చేసిన ఏజెన్సీని రద్దుచేసి పాతవారిని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు . ఈ యొక్క సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమట్ల వెంకటేశ్వర రావు రైతు సంఘం గరిడేపల్లి మండల కార్యదర్శి యానాల సోమయ్య రైతు సంఘం నాయకులు అంబటి బిక్షమయ్య అంబటి వెంకటయ్య కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు నారాయణ వెంకటయ్య కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

- కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి
- శిక్షణ పూర్తి చేసుకున్న 105 మంది మహిళలకు కుట్టు మిషన్లు సర్టిఫికెట్ల పంపిణీ



**కొడంగల్, ఏప్రిల్,16 నినాదం న్యూస్:** షెడ్యూలు కులాల మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. కొడంగల్ ,దుద్యాలలో మూడు నెలల పాటు ఆధార్ ఆధారిత బయో మెట్రిక్ ఆధారంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 150 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ,సర్టిఫికెట్లను అందజేశారు. కొడంగల్ లోని కడ కార్యాలయం, దుద్యాల రైతు వేదిక లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ, ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలుఅమలుచేస్తుందన్నారు .ముఖ్యంగా మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక పథకాల ద్వారా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు .ప్రస్తుత ఆధునిక సమాజంలో ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో విరివిగా ఉపాధి ,స్వయం ఉపాధి మార్గాలు అనేకం ఉన్నాయన్నారు ఆ దిశగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు నూతన ఆలోచనలతో వృద్ధి సాధించాలని కోరారు.గృహిణులుగా ఉన్న మహిళలకు ఇలాంటి శిక్షణ పొంది వారి ఆదాయాన్ని రెట్టింపు చేసుకునే అవకాశం ఉందన్నారు .ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు బీసీ, ఎస్టీ, మైనారిటీకులాల వారి కూడా నిర్వహించి వారి ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి సాధిస్తారని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పథకాలను సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్,మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రాజేశ్వర్ రెడ్డి ,విజయ్ కుమార్, స్థానిక మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఎంపీడీవో ఉషశ్రీ , స్థానిక నాయకులు శేఖర్ ,నందారం ప్రశాంత్ ,కృష్ణంరాజు ,మెరుగు వెంకటయ్య , కాజా ,ఎల్లప్ప స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి ,మాణిక్ లాల్ ,సాయప్ప,వెంకటప్ప పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు




**- ఎమ్మెల్యే మేఘారెడ్డి హెచ్చరిక**

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరించారు. బుధవారం పెద్దమందడి మండలంలోని మణిగిల్ల, జగత్పల్లి, అల్వాల, దొడగుంటపల్లి, చిన్నమందడి, వీరాయపల్లి, జంగమయ్యపల్లి గ్రామాలలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. తేమశాతం వచ్చిన అందరి రైతులతో సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని, గన్ని బ్యాగుల ఇబ్బందులు లేకుండా, కొలతలల్లో తేడా లేకుండా, ధాన్యం విక్రయించగా వచ్చిన మొత్తాలను సకాలంలో అన్నదాతల ఖాతాల్లో వేసేందుకు కావలసిన పత్రాల సేకరణలో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ధాన్య సేకరణ విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెం కటస్వామి, రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు రమేష్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, బాల్ చంద్రయ్య, సాక వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు రామ చంద్రయ్య గౌడ్, సత్యరెడ్డి, దొడగుంటపల్లి మాజీ ఎంపీటీసీ సాయి భార్గవి రాజశేఖర్, అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, గట్టు యాదవ్, బాలు, వెం కటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

- అన్ని రకాల పంటలకు 500 బోనస్ ఇవ్వాలి
- ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- రైతులకు అండగా బిఆర్ఎస్
- మల్యాల వరి కొనుగోలు కేంద్రంలో కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** రైతులు పండించిన అన్ని రకాల పంటలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లంతకుంట మండలంలోని మల్యాల గ్రామంలో ఆయన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల హామీ మేరకు అన్ని రకాల వడ్లకు బోనస్ అందించాలని కేవలం కొన్ని రకాల సన్న వడ్ల కే బోనస్ పరిమితమైందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నియోజకవర్గంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించాలని అసెంబ్లీలో కోరినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వల్ల వరుసగా నీళ్లు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. రైతుల పొలాలను ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని రేవంత్ రెడ్డి పాలనలో ప్రవేశానికి నీరు కరెంటు సరఫరా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కెసిఆర్ పాలనలో రైతులు గౌరవంగా బ్రతకాలని గత 15లలో ప్రతి గ్రామానికి నీరు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించిన ఘనత అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలిపారు. రైతులను మిల్లర్లు వేధిస్తే సహించమని కొనుగోలు కేంద్రలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ పావని వెంకటేష్ మాజీ జడ్పీ చైర్మన్ కనుమల్లవిజయతోపాటుపలువురు రైతులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ పాలన అప్రజాస్వామికమైనది

**ఈడీ చార్జి షీట్‌లో సోనియా రాహుల్ గాంధీల పేర్లు**

**నిరసన కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ**




**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్16,(నినాదం న్యూస్):** నేషనల్ హెరాల్డ్ కేసు ఈడి ఛార్జ్ షీట్ లో కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీల పేర్లు అక్రమంగా చేర్చి బిజెపి రాజకీయ కుట్రలు చేస్తుంది. వేధింపులకు పాల్పడుతుందని అందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ తరపున టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ఎంపి అనిల్ కుమార్ యాదవ్ ,మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బిఎస్ఎన్ఎల్ భవన్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి అసూయతో కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని బిజెపి రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆరోపించారు. అందులో భాగంగానే ఇప్పుడు ఈడి ఛార్జ్ షీట్ లో సోనియాగాంధీ రాహుల్ గాంధీ పేర్లు చేర్చారని అన్నారు. బిజెపి చేస్తున్న ఈ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

## కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులును సన్మానించిన తన్నీరు మల్లికార్జున రావు



**హుజూర్నగర్ ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డికి, కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డికి అత్యంత ప్రీతిపాత్రులైన చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో సన్మా నించడం జరిగింది. వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి, ఉపధ్యక్షులు, యడవల్లి వీర బాబు, కొలపూడి యోవాను, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు కుక్కలు వెంక్కన్న, పట్టణ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు సలిగంటి గణేష్ తదితరులు పాలొగొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ








**హుజూర్న గర్ చింతల పాలెం ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్ ):** సూ ర్యాపేట జిల్లా భవన నిర్మాణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు బుధవారంనాడు చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో జరిగాయి ఈ మహాసభలో నూతన కమిటీని ఎగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యవర్గంతో పాటు 23 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా మేకల శ్రీనివాసరావు అధ్యక్షులుగా మారుడి శ్రీనివాసరెడ్డి ప్రధాన కార్యదర్శిగా జెట్టి ప్రసాదు ఉపాధ్యక్షులుగా షేక్ హుస్సేన్ విద్యా చారి సహాయ కార్యదర్శిగా ఎడవెల్లి వెంకటేశ్వర్లు కోశాధికారిగా సారెడ్డి రాఘవరెడ్డి మహాసభలో ఏకగ్రీవ ఎన్నుకున్నారు ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ పత్రికలకు తెలియజేశారు.

## వివాహానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ అండ్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్ కుమారుడు, కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామం కాంగ్రెస్ నాయకులు రవి సోదరులు, అమన గల్ మున్సిపాలిటీ జంగారెడ్డిపల్లి గ్రామం పర్వతాలు కుమార్తె మహేష్ యాదవ్, కడ్తాల్ రావిచేడు గ్రామం బిక్షపతి ముదిరాజ్ కుమార్తె వివాహానికి బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం పరిధి లోని ప్రధాన రహదారి పై ఫంక్షన్ హాల్‌లో అంగరంగవైభవంగా వివాహవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ అండ్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వెంకటాపురం మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు రవి, జంగారెడ్డిపల్లి నాయకులు కృష్ణ, పాపయ్య, రాజు, సిద్ధు, రవిచేడు వంశీలతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ శ్రీపతి శేఖర్ రవి యాదవ్ శ్రీను నాయక్ జావిద్ నాగుల శివ కళ్యాణ్ భాస్కర్ కార్యకర్తలు స్థానిక నాయకులతో కలిసి స్నేహ బంధువుల, మిత్రులతో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది కిషోర్ పై దాడి అమానుషం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్) :** సూర్యాపేట పట్టణానికి చెందిన న్యాయవాది మంతాపురం కిషోర్ పై దాడి అమానుషమని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఎలా సర్వే చేస్తారని ప్రశ్నించినందుకు న్యాయవాది పై బుచ్చి రాములు అతని అనుచరులు కలిసి దాడి చేయడం దుర్మార్గమైన చర్యని వాపోయారు. ఎమ్మార్వో పోలీసులు వెళ్లిపోయాక పథకం ప్రకారం దాడికి దిగారని అన్నారు. 40 మంది పేదలకు చెందిన భూముల పరిరక్షణ కోసం భూమి దగ్గరికి వెళితే భౌతిక దాడులకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వసంత సత్యనారాయణ పిళ్ళై, బాణాల విజయ్ కుమార్, మాంద్ర మల్లయ్య, వీరేష్ నాయక్ ,అబ్దుల్ లతీఫ్ ,కంచర్ల సతీష్, రాచకొండ యాదగిరి, సందీప్, రాధాకృష్ణ ,చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత

- యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- ఎర్రజెండాను కాపాడిన ధీరుడు శ్రీకాంత్ : కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని
- బలమైన ఉద్యమాల నిర్వహణే కర్తవ్యం: రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**ఖమ్మం, ఏప్రిల్16( నినాదం న్యూస్ ):** ప్రజా హక్కుల పరిరక్షణ కమ్యూనిస్టుల బాధ్యత అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మధురైలో ఇటీవల జరిగిన పార్టీ 24వ ఆలిండియా మహాసభల్లో ఆహారం, ఇల్లు, ఉపాధి, విద్యా, ఆరోగ్యం, పింఛన్లను దేశంలోని ప్రతి పౌరుని హక్కులుగా చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ తీర్మానాల అమలుకు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ హక్కులు సాధనే పార్టీ జాతీయ మహాసభలకు ప్రతినిధిగా హాజరై మృతి చెందిన యర్రా శ్రీకాంత్ కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఖమ్మంలోని త్రీటౌన్ బోస్ బొమ్మ సెంటర్లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభకు బీవీ రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రంప్ నిర్ణయాల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలకు 125 శాతానికి పైగా వాణిజ్యసుంకాన్ని మోపేందుకు సిద్ధమయ్యాడన్నారు. గ్రీన్ కార్డులు, హెచ్1బీ వీసాలనూ రద్దు చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛా వాణిజ్యంపై ఆంక్షలు తెస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఆలిండియా మహాసభల్లో ఇద్దరు కామ్రేడ్స్ గుండెపోటుకు గురైనట్లు తెలిపారు. వీరిలో ఒక్కరు కేరళ మాజీ మంత్రి మణి... ఆయన కోలుకున్నారని, కానీ యర్రా శ్రీకాంత్ కోలుకుంటున్నట్టే కోలుకొని మృతి చెందటం బాధాకరమన్నారు. శ్రీకాంత్ మృతి పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా గడ్డుస్థితులు ఉన్న నేపథ్యంలో విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయంలో శ్రీకాంత్ లాంటి ప్రజలతో మమేకమయ్యే లక్షణం ఉన్న కమ్యూనిస్టు మన నుంచి దూరం కావటం ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమన్నారు.

**-లేబర్ కోడ్‌ల అమలును నిరసిస్తూ మే 20న సమ్మె**

నాలుగు లేబర్ కోడ్ లను మే నెల నుంచి అమలు చేస్తామని ప్రధాని మోడీ ప్రకటిస్తున్న నేపథ్యంలో వచ్చేనెల 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. ఈ కోడ్‌లు అమలైతే కార్మికులు తమ బెనిఫిట్స్ అన్నింటినీ కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్, బస్తర్ ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో గిరిజనులను హతమారుస్తున్నారని తెలిపారు. గిరిజనులను తరిమివేసి అటవీ సంపదను హస్తగతం చేసుకోవాలనే యోచనలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు.

**- ప్రజా హక్కుల రక్షణకు ఉద్యమించాలి...**

ప్రజా హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలని బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం) అలిండియా 24వ మహాసభలు ఈ మేరకు తీర్మానం చేశాయన్నారు. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు ప్రతి ఒక్కరికీ ఉపాధి, విద్యా, ఆరోగ్యం, వృద్ధాప్యంలో పింఛన్లను పథకాలుగా కాకుండా హక్కులుగా గుర్తించాలని మహాసభల్లో తీర్మానించినట్లు తెలిపారు. ఈ హక్కుల సాధనకు కమ్యూనిస్టులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకు పోవడమే శ్రీకాంత్ కు నిజమైన నివాళి అన్నారు. సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ తరపున శ్రీకాంత్ మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

**-కష్టాలొస్తే గుర్తొచ్చేది కమ్యూనిస్టులే : తమ్మినేని వీరభద్రం**

ప్రపంచీకరణ ప్రక్రియలో భాగంగా ఆచరణలోకి తెచ్చిన స్వేచ్ఛా వాణిజ్యంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షల్లో భాగంగా పన్నులు విధిస్తున్నాడని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. అమెరికాకు పోటీగా మారిన సోషలిస్టు దేశం చైనాను నియంత్రించేందుకు ఆ దేశ ఎగుమతులపై ట్రంప్ 140% సుంకం విధిస్తున్నాడని తెలిపారు. 44వేల కోట్ల డాలర్ల చైనా ఉత్పత్తులపై పన్నులు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ పన్నులను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నా ప్రధాని మోడీ నోరువిప్పటం లేదన్నారు. ప్రపంచ సెబబడిదారి విధానానికి అమెరికా నాయకత్వం వహిస్తుందన్నారు. బతుకే భారమయ్యే రోజులు రాబోతున్నాయి.. ఆ రోజు కాపాడేది కమ్యూనిస్టులేనని, కష్టమొస్తే కమ్యూనిస్టుల దగ్గరకు రావాల్సిందేనని తెలిపారు. మంత్రి పదవి ఇవ్వకపోతే సంగతి చూస్తామని సీఎంను హెచ్చరించే స్థితి వచ్చిందను, గీత దాటితే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను హెచ్చరిస్తున్నారంటే గీత దాటే పరిస్థితులు వచ్చినట్టేగా అన్నారు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు కావట్లేదన్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీ విచ్చిన్న సందర్భంలో ఎర్రజెండాను కాపాడిన ధీరుడు యర్రా శ్రీకాంత్ అని పేర్కొన్నారు.

**- అసమానతలపై ఉద్యమాలు: జాన్ వెస్లీ**

దోపిడీ, అసమానతలను రూపుమాపటమే కర్తవ్యంగా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శాస్త్రీయ భావాలు పెంపొందుతున్న తరుణంలో మనువాద ధోరణులు, మూఢవిశ్వాసాలను పెంపొందించే శక్తులు పుట్టుకొస్తున్నాయన్నారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాడాల్సిన దశలో అందరితో కలిసిపోయి ప్రజా మన్ననలు పొందిన నాయకుడు శ్రీకాంత్ దూరం కావలం నష్టదాయకం అన్నారు. ఇంకా ఈ సంస్మరణ సభలో పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి. పోతినేని సుదర్శన్. బండారు రవికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, సగర మేయర్ పునుకొల్లు నీరజ, డాక్టర్ యలమందలి రవీంద్రనాథ్, జీవీ మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు మెంతుల. శ్రీశైలం, చిన్నికృష్ణారావు మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. సభ ప్రారంభానికి ముందు యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సభలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, భూక్యా వీరభద్రం, బండి పద్మ. సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు భార్య యర్రా సుకన్య, కుమారులు రంజిత్. శ్రవంత్, జ్ఞానేశ్, సోదరులు యర్రా రమేష్, యర్రా గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రజితోత్సవ సభకు భారీ స్థాయిలో ఏర్పాట్లు

**- సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్**




**ఎల్కతుర్తి, ఏప్రిల్ 16:** రజితోత్సవ సభకు భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న తరుణంలో పోరుగల్లు ఓరుగల్లులో పార్టీ రజితోత్సవ సభ నిర్వహిస్తున్నామని ఈ సభ చారిత్రాత్మకమైనదని తెలిపారు. గురువారం మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు వాసుదేవరెడ్డి, నాగూర్ల వెంకన్న తో కలిసి సభ ఏర్పాట్లను మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు 25 సంవత్సరాల క్రితం ప్రత్యేక తెలంగాణ నినాదాన్ని ఎత్తుకొని మొదలైన టిఆర్ఎస్ ప్రస్థానం ఎన్నో మైలురాళ్లను దాటుకొని 14 సంవత్సరాలు పోరాటం చేసి దేశంలోని అన్ని పార్టీలను కలుపుకొని తెలంగాణ రాష్ట్రానికి జై కొట్టించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 9 ఏళ్లు అధికారంలో ఉండి తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీకి ఉందని ఆమె తెలిపారు. ఈనెల 27న నిర్వహించే రజితోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అదే స్థాయిలో ఏర్పాట్లను సైతం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, నాయకులు మహేందర్, రైతు నాయకులు హింగే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రతపై అవగాహన పెంచాలి

**5 ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలి**

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**మహేశ్వరం, ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్):** జాతీయ ఆహారభద్రత చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని అధికారులను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. నల్లగొండ జిల్లా లోని కొండ మల్లేపల్లి, దేవరకొండ మండలలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. అనంతరం కలెక్టరేట్లో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకలి చావుల నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2013లో ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని, తెలంగాణ సర్కారు 2017 నుంచి అమలు చేస్తున్నదని గుర్తుచేశారు. వివిధ సంక్షేమశాఖల ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ విద్య, వైద్యం, వ్యవసాయం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా తెల్లరేషన్ కార్డుదారులకు ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తున్నదని, ప్రతి రేషన్ కార్డు లబ్దిదారుడికీ నెలనెలా బియ్యం సక్రమంగా అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టి కాహారం పంపిణీ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మధ్యాహ్న భోజన పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా సంక్షేమ హాస్టల్లో ఉచిత వసతి, భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులపై సర్వే చేసి, పౌష్టికాహారంతో పాటు వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని వైద్య ఆరోగ్యశాఖకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని సూచించారు. జిల్లా, మండల, గ్రామీణస్థాయిలో ఫుడ్ సెక్యూరిటీ ఎన్ఫోర్స్మెంట్ టీంలను, విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేసుకొని, ఆహార భద్రత చట్టంపై ప్రజలకు మరింత అవగాహన పెంచాలన్నారు. ఆయనతో పాటు కమిషన్ సభ్యులు భారతి, శారద, జ్యోతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్లకు స్లాట్ విధానం వద్దు

**మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్16,(నినాదం న్యూస్):** రిజిస్ట్రేషన్లకు స్లాట్ విధానం వద్దు అంటూ డాక్యుమెంట్ రైటర్స్. కోరుతున్నారు. దీనిపై వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం మల్కాజిగిరి సబ్ రిజిస్టార్ కు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విధానంలో స్లాట్ బుకింగ్ తీసుకురావడం వలన అనేక మంది రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మొత్తం 22 సబ్ రిజిస్టార్ కార్యాలయాలు ఉన్నాయని సంవత్సరాల తరబడి రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద దస్తావేజులు తయారుదారులుగా, దీనినే ఆధారంగా పనిచేస్తున్న అడ్వొకేట్స్ రోడ్డుపై పడే పరిస్థితి ఉన్నదన్నారు. కాబట్టి అటువంటి విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారుతున్నామని మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు సబ్ రిజిస్టర్ కు ఇచ్చిన వినతి పత్రం లో కోరారు. దీనిపై మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ సానుకూలంగా స్పందిస్తూ పై అధికారులకు తెలియజేస్తానని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ సభ్యులు అందరు కలిసికట్టుగా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఉదయము 10 గంటల నుంచి నిరసన కార్యక్రం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వంశీ, కుమారి, మురళి, హిమజ ప్రభాకర్ కమల్ రాజ్, ఫారూఖ్, కేపీ ప్రసాద్, భార్గవ్ రామ్, రూప, జ్యోతి శంకర్, సుధీర్ యాదవ్ సంతోష్ యాదవ్ వారణాసి ప్రశాంత్, మునిపాల అనిల్, చలాన్ కృష్ణ, నజీర్, ఈశ్వర్, రామిరెడ్డి, యూసుఫ్ సంతోష్ జైన్, పి కృష్ణ చింటూ అలియాస్ రాజశేఖర్, సాయి నరేష్ ఉడత నవీన్, జనార్ధన్, సుమన్, సాయి సుందరి, రాజు ముదిరాజ్, సూర్య కుమారి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ లక్ష్యంగా వైద్య సేవలు అందించాలి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటుచేసిన "డాక్టర్ ఆరెంజ్ పాలీ క్లినిక్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవయే లక్ష్యంగా ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ సమాజంలో మంచి పేరును సంపాదించాలని ఆసుపత్రి యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, హేమ లత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంపల్లిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం




**కీసర ప్రతినిధి, ఏప్రిల్ 16, (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి ఓల్డ్ విలేజిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.


## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఇది ప్రజా ప్రభుత్వం ఎల్లపుడు ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మహాముత్తారం, ఏప్రిల్ 16, (నినాదం న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాముత్తారం మండలంలోని కోనంపేట, మహముత్తారం, స్తంభంపల్లి (పీపీ) గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ ప్రారంభించారు. సీఈఓ మార్క శ్రీధర్, ఏఈఓ ప్రవళిక, డైరెక్టర్ కంపె రాజయ్య, సెంటర్ ఇంచార్జిలు శ్రీనివాస్, మేడి, రైతులు హమాలిలు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన రేవల్లి ఎస్సై రజిత




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా రేవల్లి నూతన ఎస్సై వి.రజిత జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వి.రజిత. జోగులాంబ గద్వాల్ జిల్లా డిసిఆర్బి ఎస్సైగా విధులు నిర్వహిస్తూ రేవల్లి కి బదిలీపై వచ్చారు. రేవల్లిలో ఎస్సైగా పనిచేసిన రాము వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమె ప్రజలను కోరారు.

## మృతురాలి కుటుంబానికి కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16( నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండల కేంద్రంలోని హరిజన వాడ కాలనీ చెందిన యాపచెట్టు భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న గుండ్రాత్రి రాజేష్ గౌడ్ సమాజ సేవకులు కర్రోళ్ళ స్వప్న భాస్కర్ కు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన ఆయన మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓంకార్, రాంచంద్రయ్య, బాలమశి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కార్మికుడి మృతి

**మహేశ్వరం, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** చికిత్స పొందుతూ ఓ కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఏఎస్సై హన్మంతురెడ్డి వివరాల ప్రకారం.. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ పంచాయతీ పరిధి లోని ఓ స్పిన్నింగ్ మిల్లో అలేక్మా లీక్ (37) కార్మికుడు. ఈనెల 12న మామిడికాయలు తెంపేందుకు పరిధిలోని మామిడి చెట్టు ఎక్కి కాలు జారి పడి పోయాడు. అతడిని కల్వ కుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం అదే రోజు హైదరా బాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇతడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## త్రాగునీరు అందక గ్రామస్తుల ఇక్కట్లు




**కొడంగల్, ఏప్రిల్,16 (నినాదం న్యూస్):** దౌల్తాబాద్ మండలం లోని సుల్తాన్ పూర్ గ్రామంలో తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో ఉన్న సింగిల్ ఫేస్ మోటార్ కాలిపోయి ఐదురోజులు గడుస్తుందనీ, దీంతో గ్రామంలో తాగునీరు అందడం లేక సమీపంలోని వ్యవసాయ పొలాల్లో ఉన్న బోరుమోటార్ ల నుండి నీళ్ళ బిందెలు తెచ్చుకుంటున్నట్లు వారు తెలిపారు. సింగిల్ ఫేస్ కాలిపోవడం తోపాటు, మిషన్ భగీరథ వాటర్ కూడా రావడం లేదంటున్నారు. ఐదురోజులు నుండి త్రాగు నీటికోసం ఇబ్బందులు పడు తున్నామనీ గ్రామ అధికారులు,ప్రత్యేక అధికారులు పట్టించుకోవడం లేదంటూ వాపోతున్నారు.

**సమస్య ను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళాము**

**-పంచాయతీ కార్యదర్శి రాజు**

గత మూడు రోజుల క్రితం సింగిల్ ఫేస్ మోటార్ కాలిపోయింది. రెండు రోజుల్లో రిపేర్ చేసి మోటార్ బిగిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాజు తెలిపారు. అదనంగా త్రీఫేస్ మోటార్ నడుస్తోంది కానీ సరిపడా నీళ్ళు లేకపోవడంతో నీటిఎద్దడి ఉన్నమాట వాస్తవమే అన్నారు. దీనికి తోడు గ్రామంలో ఉన్న రెండు వాటర్ ట్యాంక్ లలో ఒక వాటర్ ట్యాంక్ కి మిషన్ భగీరథ వాటర్ అందడం లేదని, ఇలాంటి సమస్యలతో తాగునీటి ఇబ్బంది ఎదురైందనీ ఇప్పటికే సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన సూర్య



**మంగపేట, ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టి సీనియర్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ జనగం రామ్ చందర్ రావు తల్లి అనసూర్యమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం అనసూర్యమ్మ దశదిన కార్యక్రమాలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు, మంత్రి సీతక్క కుమారుడు ధనసరి సూర్య హాజరయి అనసూర్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి ప్రగాడ సానుబూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, స్థానిక నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ విడుదల



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** వనపర్తి మండలం అప్పాయిపల్లి గ్రామంలోని కిర్య తండా, గుంత తండా లో ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సన్నా హక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పుట్టి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా వరంగల్ లో రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కే. మాణిక్యం, సీనియర్ నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు విష్ణు యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్ రావు, చిట్యాల రాము పాల్గొన్నారు.

## భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంపై

# అధికారులకు సంపూర్ణ అవగాహన కల్గివుండాలి

-రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల్లో చట్టంపై అవగాహన.

-భూ భారతి - కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్ డా.శ్రీజ



ఖమ్మం, ఏప్రిల్16( నినాదం న్యూస్): భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి, రెవెన్యూ శాఖ అధికారులతో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై సమావేశం నిర్వహించా రు. ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూమి హక్కుల భద్రతకు, భూ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. తహశీల్దార్లు చట్టంపై పూర్తి అవగాహన కలిగి, మండల, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్లు వారి కార్యాలయ సిబ్బందికి చట్టంపై పూర్తి స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో చట్ట అమలుకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలాన్ని ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. రెవెన్యూ సదస్సులు చేపట్టి, ప్రజల్లో చట్టంపై విస్తృత అవగాహన కల్పించా లన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఎంపిడివో, ఎంపీవో, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను రెవెన్యూ సదస్సుల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. సదస్సులకు కనీసం 500 లకు పైగా జన సమీకరణ చేయాలని, ఫంక్షన్ హాల్, త్రాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బం దీగా చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా రెవెన్యూ సదస్సులు సజావుగా చేపట్టా లన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటుచేసి, వచ్చిన రైతులకు కొత్త చట్టానికి సంబంధించి కరపత్రాలు ఇవ్వడం, వారి సందే హాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. సందేహాల నమోదుకు రిజిస్టర్ నిర్వహించాలన్నారు.వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, ధాన్య కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తకుండా తహశీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. తహశీల్దార్లు వారి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ సమస్యలుంటే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో సమ స్యలుంటే మార్క్ ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని తగుచర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, కొత్త చట్టం, కొత్త రూల్స్ పై అధికారులు పూర్తి అవగాహన పొందాలన్నారు. చట్టాన్ని ఒకటికి రెండుసార్లు చదివి అవగతం చేసుకోవాలన్నారు. గురువారం నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల సమర్థవంత నిర్వహణ చేయాలన్నారు. 2020 లో ఉన్న రికార్డుల తప్పొప్పులను సరిచేయడానికి ఫిర్యాదుదారు ఒక సంవత్సరం లోపు దరఖాస్తు చేయాలని ఈదిశగా అవగాహన కల్పించాలని అన్నారు. చట్టంలో 11 మాడ్యూల్స్ ఇచ్చారని, ఒక్కోమాడ్యూల్‌లో 2నుండి 3 మాడ్యూల్స్ ఉన్నాయని అన్నారు. ప్రతి మాడ్యూల్ ని క్లిస్టర్ క్లియర్ గా అర్థం చేసుకొని అమలుచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పిం చడంతో పాటు ఎలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం రైతులకు సూచించా లన్నారు. కొత్త చట్టంపై రైతుల్లో ఎలాంటి అభద్రతా భావం కలిగి ఉండకూడదని, భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయనే అనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. వారసత్వ భూ బదలాయింపు, సాదాబైనామ భూ ముల పరిష్కారానికి కృషి చేయాలని అధికారు లకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలోని కీలక అంశాలు, తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, తప్పుచేసిన అధికారులపై ఎలాంటి చర్యలు, సివిల్ కోర్టుల పాత్ర, న్యాయ సహాయం, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డులు తదితర చట్టంలోని అంశాలను విశదీకరించి, రెవెన్యూ అధికారులకు చట్టంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారుల సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేంద్ర గౌడ్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సభను మీ రాజకీయాలకు వాడుకోవద్దు

**దళితులను మోసం చేసింది బి ఆర్ ఎస్**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు**



భీమదేవరపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఏప్రిల్ 14న నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలను రాజకీయం చేయడం తగదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు అన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై బుధవారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి ఉత్సవాల నుంచి గులాబీ పార్టీ శ్రేణులు సభా మర్యాదను పాటించకుండా అర్ధాంతరంగా వెళ్లిపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సమావేశంగా అభివర్ణించడం సరికాదన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ కు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ నే అని గుర్తు చేశారు. దళితులను మోసం చేసిన పార్టీ బి ఆర్ ఎస్ అని, భీమదేవరపల్లి మండలంలో ఎంతమందికి దళిత బంధు ఇప్పించారో చెప్పాలన్నారు. దళితులపై కక్ష కట్టి, వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలను గుర్తు చేశారు. అన్నిటికి తమ వద్ద సాక్షాధారాలు ఉన్నాయని చెప్పారు. అధికార బలంతో అమాయకుల పై సుధీర్ కుమార్ చేసిన ఆగడాలకు హద్దు లేదన్నారు. నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పోరాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. పదవులు ఎవరికి శాశ్వతం కాదని, మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ఇంకా అధికారంలోనే ఉన్నట్లు భ్రమ పడుతున్నాడని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ వ్యతిరేకి అయిన సుధీర్ కుమార్ పై దళితులు మండిపడుతున్నారని అన్నారు.

## భూ భారతి

# అవగాహన సదస్సులు

**17 నుండి 28 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



పెద్దపల్లి,ఏప్రిల్ 16 (నినాదం): ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన నూతన ఆర్వోఆర్ చట్టం.. భూ భారతిపై విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుండి ఏప్రిల్ 28 వరకు పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాలలో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ అవగాహన కార్యక్రమాల్లో రెవెన్యూ డివిజన్ అధికారులు,అదనపు కలెక్టర్,మరియు జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని చట్టంలోని ముఖ్యమైన అంశాలను ప్రజలకు వివరిస్తారని ఆయన పేర్కొన్నారు.అవగాహన కార్యక్రమాల మండలాల వారీగా షెడ్యూల్ఏప్రిల్ 17 ఉదయం 10:00 గంటలకు బ్రాహ్మణపల్లి రైతు వేదిక, అంతర్గాం మండలంమధ్యాహ్నం 2:00 గంటలకు ఎన్టీపీసీ మిలీనియం హాల్, రామగుండం మండలంఏప్రిల్ 19ఉదయం 10:00 గంటలకు, నందిమేడారం రైతు వేదిక,ధర్మారం మండలం ఏప్రిల్ 21ఉదయం 10:00 గంటలకు ఎలిగేడు రైతు వేదిక, ఎలిగేడు మండలంమధ్యాహ్నం 2:00 గంటలకు గోల్డెన్ ఫంక్షన్ హాల్, జూలపల్లి మండలంఏప్రిల్ 22ఉదయం 10:00 గంటలకు సెంటెనరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్, రామగిరిమధ్యాహ్నం 2:00 గంటలకు నాగారం రైతు వేదిక, కమాన్‌పూర్ మండలం ఏప్రిల్ 23ఉదయం 10:00 గంటలకు నాగారం రైతు వేదిక, మంథని మండలంఏప్రిల్ 24ఉదయం 10:00 గంటలకు ఓదెల రైతు వేదిక, ఓదెల మండలంమధ్యాహ్నం 2:00 గంటలకు తహసిల్దార్ కార్యాలయం, ముత్తారం మండలంఏప్రిల్ 25ఉదయం 10:00 గంటలకు పాలకుర్తి రైతు వేదిక, పాలకుర్తి మండలం మధ్యాహ్నం 2:00 గంటలకు, రెడ్డి ఫంక్షన్ హాల్, శ్రీరాంపూర్ మండలంఏప్రిల్ 26ఉదయం 10:00 గంటలకు:సుద్దాల రైతు వేదిక, సుల్తానాబాద్ మండలంఏప్రిల్ 28ఉదయం 10:00 గంటలకు: బ్రాహ్మణపల్లి రైతు వేదిక, పెద్దపల్లి మండలం జిల్లాలోని రైతులు,భూ యజమానులు,వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే ఈ ముఖ్యమైన అవగాహన కార్యక్రమాలకు హాజరై భూ భారతి చట్టంపై సమగ్రమైన అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## లాభదాయక పంటలపై ప్రోత్సాహం

కడప, (నినాదం): జిల్లాలో ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే అన్నదాతకు మంచి ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయాధికారులు అన్నారు. ఇదివరకు సాగు చేసే పంటలతో రైతు ఎలాంటి లాభ నష్టాలను చవి చూశారు, అందుకు కారణాలను కూడా సదరు ప్రణాళికలో ప్రధానంగా ప్రస్తావించాలని ఆదేశించారు. వరి, వేరుసెనగ, పత్తి, మినుము, సజ్జ, జొన్న, తదితర పంటలు జిల్లాలో సాగు చేస్తుంటారని అన్నారు. మట్టి నమూనాలు సేకరించి ప్రయోగ శాలలకు పంపాలని, పంపిన నమూనాలకు పరీక్షలు పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్‌లో వ్యవసాయాధి కారులు పొలం బాట పట్టాల్సి ఉంటుందన్నారు. వచ్చే ఖరీఫ్‌లో రైతులు ఏ పంటలు సాగు చేస్తే నష్టపోకుండా ఉంటారు. ఏ ప్రాంతంలో ఏ పంటలు సాగు చేయాలి, తదితర అంశాలతో వ్యవసాయాధి కారులు ప్రణాళిక తయారు చేసి జేడీ కార్యాలయానికి పంపాలన్నారు. ఆయా మండల వ్యవసాయాధి కారులు తమ ప్రాంతాల్లో ఏ పంటలు బాగా సాగు చేస్తారు, అక్కడ ఆ పంటలకు భూమి అనుకూలమైనదేనా? అనేది గమనించి ప్రణాళికలో పేర్కొనాలన్నారు.

## అమిత్‌షాను నియంత్రించండి..

### మోదీకి మమత అప్పీల్



కోల్‌కతా: వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బెంగాల్‌లో నిరసన హింసాత్మకంగా మారడం వెనుక ముందస్తు వ్యూహం ఉందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. రాష్ట్రాన్ని చిక్కుల్లో నెట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఘర్షణల్లో బీఎస్ఎఫ్ పాత్రపైనా దర్యాప్తు చేయాలని అన్నారు. వ్యక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయవద్దని, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను నియంత్రించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మమతాబెనర్జీ కోరారు. బెంగాల్‌లో హింసాకాండ వెనుక బంగ్లాదేశ్ హస్తం ఉందని నిఘా వర్గాలు తమకు తెలిపినట్టు మమత చెప్పారు. "ముర్షిదాబాద్ హింసాకాండలో బంగ్లాదేశ్ ప్రమేయం ఉందని హోం మంత్రిత్వ శాఖను ఉటంకిస్తూ ఒక ట్వీట్ ఏఎన్ఐలో చూశాను. ఇదే నిజమైతే, ఇందుకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత. సరిహద్దు రక్షణ బాధ్యత చూసుకునేది బీఎస్ఎఫ్. రాష్ట్ర ప్రభుత్వం కాదు. బయట నుంచి వచ్చిన అల్లర్లు సృష్టించేందుకు బంగ్లాదేశీయులను రాష్ట్రంలోకి వదిలారు" అని సీఎం అన్నారు. ఘర్షణల్లో బీఎస్ఎఫ్ పాత్రపై దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని మమత ఆదేశించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



కరీంనగర్, ఏప్రిల్ 16(నినాదం న్యూస్):కరీంనగర్ నగరంలో త్రాగు నీటికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేనిచో ప్రభుత్వంపై త్రాగునీరు కోసం తిరుగుబాటు చేస్తామని, ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా నష్టం చేసిందన్నారు ఎమ్మెల్యే గంగుల కమలాకర్. కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపెల్లి మండలంలోని మల్కాపూర్, బద్దిపల్లి గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజున కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ప్రారంభించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు స్థానిక రైతులు, బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు మూడు రోజులలోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన వడ్లను తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. మల్కాపూర్ గ్రామాన్ని నగరపాలక సంస్థలో విలీనం చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కరువైందని ఎమ్మెల్యే గంగులకు స్థానికులు మొరపెట్టుకున్నారు. రైతుబంధు రాలేదని, సబ్సిడీ గ్యాస్ అందడం లేదని, తులం బంగారం ఇవ్వడం లేదని, కౌలురైతులకు రైతుభరోసా ఇవ్వటంలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ,కరీంనగర్ నియోజకవర్గ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే వరి కోతలు మొదలు పెట్టారని, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వరి కోతలు మొదలు కాలేదని, కరీంనగర్ జిల్లాలో కొన్ని ప్రాంతా లలో ఏప్రిల్ మొదటి రెండు వారా ల్లో వరిపైరుకు చివరితడినీరు అందించాల్సిన అవసరం ఉండేదని కానీ.. ప్రభుత్వం నీరం దించక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ సీజన్లో ఎండిన వరి పంటకు 500 రూపాయల బోనస్‌ను చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చివరి తడి వరకు నీరిచ్చామని, సమృద్ధిగా నీళ్లు ఉన్నందున వరి కోతలకు కూడా ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉండేదని తద్వారా ఆ రైతులు నీరు బంద్ చేయండి అని ఎన్నోసార్లు మాతో చెప్పుకునే పరిస్థితి గతంలో నెలకొందని వారు గుర్తు చేశారు. ఈ సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులనే నిండుకుండలా ఉండేవని, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నేడు వెలవెలబోతున్నాయన్నారు. రాను రాను పంట దిగుబడి తగ్గిపోతుందని, ఈప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా నష్టం చేస్తుందన్నారు అదేవిధంగా తగినన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ఆయా రైతుల ఖాతాల్లో రెండు మూడు రోజుల్లోనే డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ నగర ప్రజలకు త్రాగునీటికి ఇలాం టి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, లేనిచో ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్,బిఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత -మహేష్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్,మాజీ జడ్పీ కో అప్షన్ సభ్యులు సాబీర్ పాషా, మాజీ ఎంపీటీసిలు పండుగ గంగమ్మ -నర్సన్న, లసుమయ్య, ఉప్పు శ్రీనివాస్,మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సూడా డైరెక్టర్ నేతి రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్ర నాయకులపై కక్ష్య సాధిపంపు చర్యలు మానుకోవాలి

### నిరసన వ్యక్తం చేసిన చెన్నూర్ కాంగ్రెస్ నాయకులు..





చెన్నూర్,ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్ ) నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురా లైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మంచిర్యాల జిల్లా చెన్నూర్ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నయకులు మాట్లాడుతూ గాంధీ కుటుంబం చరిష్మా కోల్పోయే విందంగా కేంద్ర ప్రభుత్వ వ్యవహరించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని ఇప్పటికే పలు కోర్టులు తీర్పును ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ జోడో యాత్రతో ప్రజల్లో పెరిగిన ఆదరణ చూసి ఓర్వలేకనే కేంద్ర ప్రభుత్వం పనికిమాలిన కేసులు పెడుతుందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుల పై అసత్య ప్రచారాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రజల్లో అసహనం వ్యక్తం అవుతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు ఇకనైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను మానుకోవాలని లేని యెడల ప్రజలే కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు.

## వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టు పాలేటీ కృష్ణవేణి అరెస్ట్



గుంటూరు, వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటీ కృష్ణవేణి హైదరాబాద్‌లో అరెస్ట్ అయ్యారు. పల్నాడు జిల్లా దాచేపల్లి పోలీసులు బుధవారం ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పాలేటీ కృష్ణవేణిని ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్‌కు ఏపీ పోలీసులు తీసుకువెళ్లారు. ఆ తర్వాత ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ నుంచి దాచేపల్లి పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించనున్నారు.

**రక్తం గడ్డ కట్టకపోవడమనే**

## రుగ్మత హీమోఫీలియా !

**(17 ఏప్రిల్ "ప్రపంచ హీమోఫీలియా దినం" సందర్భంగా)**

రక్తస్రావానికి, రక్తం గడ్డకట్టే (బ్లడ్ క్లాటింగ్) లోపానికి సంబంధించిన రుగ్మతగా హీమోఫీలియాను గుర్తిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 5 లక్షలకు పైగా ప్రజలు ఈ వ్యాధి బారిన పడినట్లు అంచనా. ప్రమాదకరమైన హీమోఫీలియా వ్యాధితో పాటు ఇతర సంబంధిత వారసత్వ రుగ్మతల పట్ల పూర్తి అవగాహన కల్పించడానికి "ప్రపంచ హీమోఫీలియా ఫెడరేషన్" చొరవతో ప్రతి ఏట 17 ఏప్రిల్‌న "ప్రపంచ హీమోఫీలియా దినం" లేదా "వరల్డ్ హీమోఫీలియా డే"ను పాటించుట 1989 నుంచి ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ హీమోఫీలియా దినం ఇతివృత్తంగా "అందరికీ అందుబాటులో : మహిళలు, పిల్లల్లో కూడా రక్తస్రావ సమస్య" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ప్రపంచ హీమోఫీలియా ఫెడరేషన్ అనే సంస్థను స్థాపించిన "ఫ్రాంక్ స్నాబెల్" పుట్టిన రోజు 17 ఏప్రిల్‌న ప్రపంచ ప్రపంచ హీమోఫీలియా డే" పాటిస్తున్నాం. హీమోఫీలియా వ్యాధికి చికిత్సగా రక్తమార్పిడి పద్ధతిని పాటిస్తున్నారు.

హీమోఫీలియా అంటువ్యాధి కాదు: హీమోఫీలియా అంటువ్యాధి కానప్పటికీ హీమోఫీలియా సమస్యాగ్నికి ఆజ్యం పోస్తున్నాయి కరోనా లాంటి విపత్తులు. చిన్న గాయం అయినపుడు రక్తం కారడం, కొద్ది సేపటికి గడ్డకట్టడంతో రక్తస్రావం ఆగిపోయి ఆరోగ్యం సమకూరడం జరుగుతుంది. హీమోఫీలియా రుగ్మత కలిగిన వ్యక్తులకు గాయం అయినపుడు రక్తం గడ్డకట్టకుండా రక్తస్రావం కొనసాగి ప్రాణాంతక పరిస్థితి కూడా వస్తుంది. రక్తం గడ్డకట్టే లక్షణాలను విశ్లేషించి హీమోఫీలియాను ఏ, బి రకాలుగా వర్గీకరిస్తారు. ప్రతి 5,000 మందిలో ఒక్కరికి హీమోఫీలియా-ఏ, ప్రతి 20,000 మందిలో ఒక్కరికి హీమోఫీలియా-బి రుగ్మతలు కనిపిస్తాయి. దాదాపు 80 శాతం హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు ఈ రుగ్మత ఉందని కూడా తెలియకపోవడం విచారకరం. గాయం అయినపుడు రక్తం గడ్డకపోవడం ప్రమాదకరం అని తెలుసుకోవాలి. హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు అంతర్గత గాయాలు అయినపుడు రక్తస్రావం జరిగి మెదడు, కీళ్ళు, కండరాల్లోకి రక్తం చేరి ప్రాణాలు కూడా పోవచ్చని తెలుసుకోవాలి. భారతంలో దాదాపు 2 లక్షల హీమోఫీలియా రోగులు ఉన్నట్లు, ఇందులో కేవలం 20,000 మందికి మాత్రమే ఈ వ్యాధి ఉందని తెలుసు. నేటికీ హీమోఫీలియా రుగ్మతకు సరైన చికిత్స అందుబాటులో లేకపోవడం సోచనీయం. అనువంశికంగా జీన్ మ్యుటేషన్ కారణంగా తల్లి నుండి పిల్లలకు సంక్రమించగల హీమోఫీలియా వ్యాధి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండడం కనీస అవసరంగా భావించాలి. గ్రామీణ ప్రజలకు హీమోఫీలియా ఒక శాపంగా మారడం, అంతర్గత/బాహ్య గాయాలు అయిన సందర్భాల్లో పరిస్థితి విషమించి ప్రాణాలు కూడా పోవచ్చని గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. సరైన చికిత్స లేని వ్యాధులకు అవగాహనే ఔషధంగా పని చేస్తుంది, ప్రాణాపాయం నుంచి కాపాడుతుంది.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

**9949700037**

**సోనియా,రాహుల్‌లపై**

# ఇడి కేసు

### నేడు ఇడికార్యాలయం ముందు ధర్నా: పిసిసి



న్యూఢిల్లీ, (నినాదం): సోనియా, రాహుల్‌లపై ఇడి కేసులకు నిరసనగాటీ-పీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులను నిరసిస్తూ ధర్నా ఉంటు-దని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనిలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జ్‌షీటు- దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జ్‌షీటు-లో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు- కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఈడీ ఆరోపించింది. ఏప్రిల్ 25న ఈ కేసు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు- ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు తెలిపింది.

# దేశాధ్యక్షుడు అయిన తత్వవేత్త

**ఏప్రిల్ 17... సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి**



డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ (సెప్టెంబర్ 5, 1888 %-% ఏప్రిల్ 17, 1975) భారత దేశపు మొట్ట మొదటి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి. భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని పేరెన్నికగన్న మహా మహోపాధ్యాయుడు. రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారత దేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) నాటి ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు. మహా మేధావిగా, గొప్పవ్యక్తిగా, గొప్ప గ్రంథకర్తగా, తత్వవేత్తగా, ప్రపంచ దేశాల మన్ననను అందుకున్న రాధాకృష్ణన్ భారతీయ మహర్షుల కోవకు చెందిన వారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5- 1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో తమిళ నాడుకు వలస వెళ్లిన తెలుగు దంపతులు అయిన సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. వీరాస్వామి ఒక జమీందారీలో తహసిల్దార్. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యా భ్యాసము ఎక్కువగా తిరుత్తణి, తిరుపతిలోనే గడిచి పోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగు చోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందారు. బాల్యం నుండి అసాధారణమైన తెలివి తేటలు కలవారాయన. 21 సంవత్సరాలైనా దాటని వయసులో ఆయన మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రొఫెసర్ అయ్యారు. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను తెలుసుకుని, మైసూరు విశ్వ విద్యాలయం ఉపకులపతి హెచ్.వి.నంజుండయ్య ఆయనను పిలిపించి ప్రొఫెసర్ గా నియమించారు. ఆయన ఉపన్యాసాలను ఎంతో శ్రద్ధగా వినేవారు విద్యార్థులు.కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవి చేపట్టమని, డా.అశుతోష్ ముఖర్జీ, రవీంద్రనాథ టాగూర్‌లు కోరారు. దాంతో అతను కలకత్తా వెళ్ళారు. కలకత్తా విశ్వ విద్యాలయంలో ఆచార్యుడుగా వున్నప్పుడు అతను 'భారతీయ తత్వశాస్త్రం' అన్న గ్రంథం వ్రాశారు. ఆ గ్రంథం విదేశీ పండితుల ప్రశంస లందుకున్నది. 1931లో డా. సి.ఆర్.రెడ్డి తర్వాత రాధాకృష్ణన్ ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్‌గా పనిచేశారు. అప్పట్లో డా. రాధాకృష్ణన్ పిలుపును అనుసరించి ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, హుమయూన్ కబీర్ వంటి మేధావులు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్లుగా పనిచేశారు. 1931లోనే రాధాకృష్ణన్ "లీగ్ ఆఫ్ నేషన్స్ 'ఇంటలెక్చ్యుయల్ కో-ఆపరేషన్ కమిటీ'" సభ్యులుగా ఎన్నుకో బడినారు.1936లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రాచ్య మతాల గౌరవ అధ్యాపకునిగా అయినారు. చైనా, అమెరికా దేశాల్లో పర్యటించి పెక్కు ప్రసంగాలు చేశారు. 1946లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు అయినారు. 1947 ఆగస్టు 14-15తేదీన మధ్య రాత్రి 'స్వాతంత్ర్యోదయం' సందర్భాన రాధాకృష్ణన్ చేసిన ప్రసంగం సభ్యులను ఎంతో ఉత్తేజ పరిచింది.1949లో భారత దేశంలో ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలి అన్న లక్ష్యంతో ప్రభుత్వం ఒక కమిటి నియమించింది. దానికి అధ్యక్షుడు డా. రాధాకృష్ణననే. డా.రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ కోరిక మేరకు 1952-62 వరకు భారత ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టిన రోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని అతను కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టినరోజును "ఉపాధ్యాయ దినోత్సవం"గా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. రాధాకృష్ణన్ ది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారి వృత్తి చేయ మన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతి లోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ చదువంతా ఉపకార వేతనాల తోనే సాగి పోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో అతను నేలను శుభ్ర పరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగి యిచ్చేవారు.ఆయన దృష్టిలో తత్వము అనేది జీవితాన్ని అర్థం చేసు కోవటానికి ఒక మార్గము, భారతీయ తత్వమును అర్థం చేసు కోవటం అనేది ఒక సాంస్కృతిక చికిత్సగా భావించే వారు. భారతీయ ఆలోచనా దృక్పధాన్ని పాశ్చాత్య పరిభాషలో చెప్పి, అందులో వివేకము, తర్కము ఇమిడి ఉన్నాయని చూపించి, భారతీయ తాత్విక చింతన ఏమాత్రం తక్కువ కాదని నిరూపించారు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తాత్విక శాస్త్ర ఉపన్యాసకుడిగా, ఉప ప్రాధ్యాపకుడిగా, ప్రాధ్యాపకుడిగా వివిధ పదవులను అలంక రించారు. 1918 నుండి 1921 వరకు మైసూరు విశ్వ విద్యాలయంలో తత్వశాస్త్ర ప్రాధ్యాపకుడిగా (ప్రొఫెసర్) పని చేసారు. 1921లో, అప్పటి భారతదేశంలోని కలకత్తా విశ్వ విద్యాల యంలో ముఖ్య తాత్విక పీఠమైన, కింగ్ జార్జ్ 5 చెయిర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్ కు రాధాకృష్ణన్‌ను నియమించారు. 1926 జూన్‌లో బ్రిటనులో జరిగిన విశ్వ విద్యా లయాల కాంగ్రెసులో కలకత్తా విశ్వ విద్యాల యానికి ప్రాతినిధ్యం వహించారు. తరువాత ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డు విశ్వవిద్యాలయం నిర్వహించే అంతర్జాతీయ తాత్విక కాంగ్రెస్ లో సెప్టెంబర్ 1926లో కూడా కలకత్తా విశ్వ విద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు. 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా పని చేసారు. 1936లో, స్పాల్డింగ్ ప్రొఫెసర్ ఆఫ్ ఈస్టర్న్ రిలీజియన్స్ అండ్ ఎథిక్స్ అనే పీఠంలో ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో 1952లో భారతదేశ ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించే వరకు కొన సాగారు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా, 1949 నుండి 1952 వరకు రష్యాలో భారత రాయబారిగా పని చేసారు. 1946 నుండి 1950 వరకు పలుమార్లు భారతదేశం తరుపున యునెస్కో సభ్య బృందానికి అధ్యక్షత వహించారు. 1948 లో విశ్వ విద్యాలయాల విద్యా కమిషనుకు అధ్యక్షు డిగా భారత ప్రభుత్వంచే నియమింప బడ్డారు.1948లో యునెస్కో కార్యనిర్వాహక బృందానికి అధ్యక్షుడిగా ఉన్నారు. 1952లో యునెస్కో అధ్యక్షునిగా ఎంపిక అయ్యాడు. 1962లో బ్రిటీషు ఎకాడమీకి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. 1931లో బ్రిటీషు ప్రభుత్వం వారు ఇచ్చే ప్రతిష్ఠాత్మక "సర్" బిరుదు ఆయనను వరించిం ది.1954లో మానవ సమాజానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "భారతరత్న" బిరుదు పొందారు. 1961లో జర్మనీ పుస్తక సదస్సు యొక్క శాంతి బహుమానం పొందారు. 1963 జూన్ 12న బకింగ్ హామ్ ప్యాలెస్ లోని ఆర్డర్ ఆఫ్ మెరిట్‌కి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వ విద్యాలయాలయిన ఆక్స్‌ఫర్డు, కేంబ్రిడ్జి, మొదలయిన వాటి నుండి వందకు పైగా గౌరవ పురస్కారాలు, డాక్టరేటులు సంపాదించారు.

**రామకిష్టయ్య సంగనభట్ల...**

**9440595494**

### రాత్రి భోజనం తర్వాత 10 నిమిషాలు

# వాకింగ్ చేయండి చాలు..

### ఎన్ని లాభాలో తెలిస్తే..




భోజనం చేసిన తర్వాత కాసేపు వాకింగ్ చేయడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ పెరగకుండా ఉంటాయి. దీంతో డయాబెటిస్ ముప్పు నుంచి రక్షించుకోవచ్చు. వాకింగ్ చేయడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.
పేగుల నుంచి ఆహారం కిందకు జారేలా చేసి జీర్ణశక్తిని పెంచుతుంది. దీంతో జీర్ణ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.భోజనం చేసిన తర్వాత కాసేపు వాకింగ్ చేస్తే మెటబాలిజం రేటు పెరిగి కేలరీల ఖర్చు రెట్టింపు అవుతుంది. దీంతో బరువు అదుపులో ఉంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేయడం అలవాటు చేసుకోండి. దీనివల్ల పేగులు ఆరోగ్యంగా ఉండి మలబద్ధకం సమస్య తగ్గుతుంది.ప్రతిరోజూ భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేస్తే గుండెకు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. భోజనం తర్వాత వాకింగ్ చేస్తే ఒత్తిడి తగ్గిపోయి మనసు ప్రశాంతంగా మారుతుంది. ఉల్లాసంగా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.తిన్న తర్వాత వాకింగ్ చేస్తే రక్తంలోని కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. దీంతో రక్తపోటు అదుపులో ఉంటుంది. బీపీ సమస్యతో బాధపడేవారు భోజనం తర్వాత వాకింగ్ చేయడం మంచిది. భోజనం తర్వాత వాకింగ్ చేస్తే మెదడుకు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో జ్ఞాపకశక్తి బాగుంటుంది. ఏకాగ్రత పెంచుకోవచ్చు.రాత్రి భోజనం తర్వాత కాసేపు వాకింగ్ చేయడం వల్ల బాడీ, మనసు ప్రశాంతంగా మారతాయి. ఒత్తిడి తగ్గి మంచి నిద్ర పడుతుంది. నిద్రలేమితో బాధపడేవారు వాకింగ్ అలవాటు చేసుకోవడం మంచిది. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారు కచ్చితంగా అన్నం తిన్నాక వాకింగ్ చేయడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు.

### ఖాళీ కడుపుతో ఆపిల్ సైడర్

# వెనిగర్ తాగితే ఏమవుతుంది..

### ఈ జాగ్రత్తలు మస్ట్..



**పండ్ల నుండి కొన్ని అద్భుతమైన ఉత్పత్తులు లభిస్తాయి. వాటిలో యాపిల్ సైడర్ వెనిగర్ ప్రత్యేకమైనది. ఇది సహజంగా పులియబెట్టిన ద్రవం, దీని తయారీకి యాపిల్స్ ను వాడతారు. ఇది వంటకాలలో, ఆరోగ్య చిట్కాలలో, అలాగే సౌందర్య సాధనాలలో ఒక ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకుంది. అయితే, దీనితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయి. ఉదయం వేళ ఖాళీ కడుపుతో యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుంటే శరీరంలోని విష పదార్థాలు తొలగిపోయి ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతారు. అయితే దీనిని సరిగా వినియోగించుకోవడం చాలా ముఖ్యం. దీన్ని ఎలా వాడాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వీటి వల్ల కలిగే బెనిఫిట్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..**

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:



ఆపిల్ సైడర్ వెనిగర్‌లోని సహజ ఆమ్లాలు మీ ప్రేగులు ఆహారాన్ని మరింత సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి. ఇది రోజంతా సాఫీగా జీర్ణక్రియకు దారితీస్తుంది ఉబ్బరం తగ్గడానికి సహాయపడుతుంది.

శరీర జీవక్రియకు మద్దతు ఇస్తుంది:

ఆపిల్ సైడర్ వెనిగర్‌లోని ఎసిటిక్ ఆమ్లం కొవ్వు జీవక్రియ జీర్ణక్రియకు సహాయపడుతుంది, తద్వారా మీ శరీరం శక్తిని మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుంది. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం చిన్న మోతాదులో తీసుకోవడం మంచిది.

సహజ రిఫ్రెషనర్:
దీని పుల్లని రుచి మీ ఇంద్రియాలను ఉత్తేజపరుస్తుంది. టీ కాఫీల వంటి కెఫీన్ పదార్థాలపై ఆధారపడకుండా ఉదయాన్నే ఉల్లాసంగా ఉండే శక్తిని అందిస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలకు:
ముఖ్యంగా భోజనానికి ముందు నీటిలో కలుపుకుని తాగడం వల్ల ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలు శరీరానికి అందుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో ఏసీవీ కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర, హెచ్ బీఏ1సి స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.

తాజా శ్వాస:
దీని సహజ ఆమ్లత్వం నోటిలోని చెడు బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే, దీనిని వాడిన వెంటనే ప్లెయిన్ వాటర్ తో నోటిని శుభ్రం చేసుకోవాలి.

మీ శరీరాన్ని రీసెట్ చేస్తుంది:
భోజనం తర్వాత, ఆపిల్ సైడర్ వెనిగర్ జీర్ణక్రియను సున్నితంగా ప్రేరేపిస్తుంది. దీంతో కడుపు నిండిన భావనను తగ్గిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును తగ్గిస్తుంది.

పేగు ఆరోగ్యానికి:
ముడి, వడకట్టని ఆపిల్ సైడర్ వెనిగర్‌లో ప్రయోజనకరమైన బ్యాక్టీరియా, ఎంజైమ్‌లు ప్రోటీన్లుంటాయి. ఇది ఆరోగ్యకరమైన పేగుకు దోహదం చేస్తుంది. సమతుల్య పేగు జీర్ణక్రియ, శక్తి స్థాయిలు మొత్తం శ్రేయస్సును మెరుగుపరుస్తుంది.

జాగ్రత్తలు:
ఈ ఆపిల్ సైడర్ వెనిగర్ ను ఎల్లప్పుడూ నీటితో కలిపి (6-8 ఔన్స్ నీటిలో 1-2 టీస్పూన్లు) తాగాలి, లేకపోతే ఇది గొంతు లేదా దంతాల ఎనామెల్‌ను దెబ్బతీస్తుంది. నీరు కలపకుండా తాగితే కడుపు సమస్యలు తలెత్తవచ్చు లేదా మందులతో సంకర్షణ జరగవచ్చు. మధుమేహం లేదా రక్తపోటు మందులు తీసుకునే వారు డాక్టర్‌ను సంప్రదించాలి.


# ఈ పండు యమ డేంజర్..!

### తినేముందు ఇవి చెక్ చేయండి



**మస్క్‌మెలన్ (ఖర్బూజా) వేసవిలో అత్యంత ఇష్టంగా తినే పండు.**
**పుచ్చపండులాగానే ఇందుతోల కూడా తేమ శాతం అధికంగా ఉండి వెంటనే దాహాన్ని తీరుస్తుంది. ఇందులో నీటి శాతం (90-95%), ఫైబర్, విటమిన్ ఎ, సి, పొటాషియంతో సమృద్ధిగా ఉంటుంది. ఈ పండు జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ప్రయోజనాలను అందిస్తుంది. అయితే, ఈ నాలుగు రకాల సమస్యలు ఉన్నవారు దీనిని తినడం మానుకోవాలి లేదా వైద్య సలహా తీసుకోవాలి, ఎందుకంటే అధిక ఫైబర్, ఫ్రక్టోస్, పొటాషియం సమస్యలను తీవ్రతరం చేయవచ్చు. మితంగా, పగటిపూట మాత్రమే తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.**

జీర్ణ సమస్యలు
మస్క్‌మెలన్‌లో ఫైబర్ మరియు నీరు (90-95%) అధికంగా ఉంటాయి, ఇవి సాధారణంగా జీర్ణక్రియకు సహాయపడతాయి. కానీ, సున్నితమైన కడుపు, ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబీఎస్), లేదా గ్యాస్ట్రైటిస్ వంటి దీర్ఘకాల జీర్ణ సమస్యలు ఉన్నవారికి దీనిలోని ఫైబర్ మరియు సహజ చక్కెరలు (ఫ్రక్టోస్) కడుపు ఉబ్బరం, గ్యాస్, లేదా అసౌకర్యాన్ని కలిగించవచ్చు. ఎక్కువగా తినడం వల్ల ఈ సమస్యలు తీవ్రమవుతాయి.



సలహా తీసుకోవడం మంచిది.

**జాగ్రత్తలు:**

మస్క్‌మెలన్‌ను మితంగా, పగటిపూట తినడం మంచిది, రాత్రి తినడం వల్ల జీర్ణ సమస్యలు రావచ్చు. పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్‌ను సంప్రదించి ఆహారంలో చేర్చుకోవాలి. తినేముందు ఈ పండును శుభ్రంగా కడగాలి. ఈ సమాచారం సాధారణ ఆరోగ్య సలహా ఆధారంగా ఇవ్వబడింది, కాబట్టి ఆహార మార్పుల ముందు వైద్య నిపుణులతో సంప్రదించడం ఉత్తమం.



మధుమేహం
మస్క్‌మెలన్‌కు మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ (సుమారు 65) ఉంది, ఇది ఎక్కువ మొత్తంలో తిన్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్ ఉన్నవారు దీనిని తక్కువ మొత్తంలో, తక్కువ గ్లైసెమిక్ ఆహారాలతో కలిపి తినాలి. వైద్యుడు లేదా డైటీషియన్

మూత్రపిండ సమస్యలు
మస్క్‌మెలన్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది సాధారణంగా ఉపయోగకరమైనప్పటికీ, దీర్ఘకాల మూత్రపిండ వ్యాధి వంటి సమస్యలు ఉన్నవారికి హానికరం. అధిక పొటాషియం స్థాయిలు మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచి, హైపర్‌కలేమియా వంటి సమస్యలను కలిగిస్తాయి.

అలెర్జీలు లేదా సెన్సిటివిటీ
కొందరికి మస్క్‌మెలన్‌కు అలెర్జీ ఉండవచ్చు లేదా ఓరల్ అలెర్జీ సిండ్రోమ్ కారణంగా నోటిలో దురద, వాపు, లేదా గొంతు చికాకు వంటి లక్షణాలు కనిపించవచ్చు. పండ్లు, ముఖ్యంగా మెలన్‌లకు అలెర్జీ ఉన్నవారు దీనిని తినకుండా ఉండాలి లేదా వైద్య సలహా తీసుకోవాలి.

## వేసవిలో వీరు వెల్లుల్లి తిన్నారంటే..!

వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినిస్తాయి. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. కానీ వేసవిలో వీటిని తినవచ్చా లేదా? అనే విషయంలో చాలా మందికి అయోమయం ఉంటుంది. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వేసవిలో వీటిని అధికంగా తీసుకోవడం మంచిది కాదు. ఎందుకంటే వెల్లుల్లి శరీరంలో సహజంగా వేడిని పెంచే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. అంటే ఇది శరీరంలో వేడిని పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. వేసవిలో వాతావరణం ఇప్పటికే వేడిగా ఉన్నందున వీటిని అధికంగా తీసుకోవడం అంత మంచిది కాదు. దీని వల్ల మన శరీర వేడి మరింత పెరిగే అవకాశం ఉంది. మరి వేసవిలో వెల్లుల్లిని ఎవరు తినకూడదో? ఆ వివరాలు మీ కోసం..

**వెల్లుల్లి ఎవరికి మంచిది కాదు?**

నోటి పూతల, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు వేసవిలో పచ్చి వెల్లుల్లిని తినకూడదు. ఎందుకంటే ఇది ఆరోగ్య పరిస్థితిని



మరింత దిగజారుస్తుంది. ఒకవేళ ఖచ్చితంగా తినవలసి వస్తే, వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే తినడం మంచిది.

**ఎవరు తినవచ్చు?**

వెల్లుల్లిలోని ఆరోగ్యకరమైన లక్షణాలు జ్వరం, జలుబు, దగ్గు వంటి కాలానుగుణ వ్యాధుల లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. వాటిని పచ్చిగా తినడానికి బదులుగా, ఉడికించి కూరగాయలతో కలిపి తినవచ్చు. కానీ రోజుకు రెండు వెల్లుల్లి రెబ్బల కంటే ఎక్కువ తినకండి. పచ్చి వెల్లుల్లి నోటి దుర్వాసనను తగ్గిస్తుంది. బ్యాక్టీరియాను దూరంగా ఉంచుతుంది. కానీ దీన్ని అతిగా తినకూడదు. జీర్ణ సమస్యలు ఉన్నవారు వేసవిలో వెల్లుల్లిని మితంగా తీసుకోవచ్చు. ఇది కడుపు మంట, గ్యాస్ సమస్యలు, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

### బాబోయ్ బంగారం..

# ఇక కొనలేమండోయ్..!

### ఈ ఏడాది చివరినాటికి లక్ష దాటి.. భారీగా పెరిగే ఛాన్స్..!!

లకారానికి మూడంటే మూడు అడుగుల దూరంలో ఉంది బంగారం. అది గట్టిగా పరుగులు పెడితే ఒక్క రోజులో లక్ష రూపాయలను దాటేసేలా ఉంది. గోల్డ్ రేట్లు తగ్గొచ్చని చెప్పిన అంచనాలను తల్లకిందులు చేసి మరీ%ొ% పదండి ముందుకు అంటోంది పసిడి.



బంగారం ధరలపై గోల్డ్‌మన్ శాక్స్ ఇచ్చిన అంచనాలు చూస్తుంటే గుండె జారి గల్లంతవ్వాల్సిందే. ఇండియన్ మార్కెట్లోనే కాదు.. ఇంటర్నేషల్ మార్కెట్లో సైతం బంగారం హైరేట్ ర్యాలీ ఇంకా కంటిన్యూ అవుతుందని గోల్డ్‌మన్ శాక్స్ అనే రీసెర్చ్ కంపెనీ నివేదిక చెబుతోంది.

లక్ష కాదు.. లక్షా పాతిక ఇది పక్కా అంటుంది గోల్డ్‌మన్ శాక్స్ అనే కంపెనీ రిపోర్ట్. ఈ ఏడాది చివరినాటికి పసిడి ధర రూ.1.25లక్షలు చేరే చాన్స్ ఉందని గోల్డ్‌మన్ శాక్స్ అనే కంపెనీ నిపుణులు చెబుతున్నారు. బంగారం ధరలపై ఈ ఏడాదిలో ఇప్పటిదాకా గోల్డ్‌మన్ శాక్స్ తమ అంచనాలను మూడుసార్లు సవరించింది. తొలుత ఔన్స్ 3వేల 300 డాలర్లుగా, ఆ తర్వాత 3వేల 700 డాలర్లుగా, ఇప్పుడు 4వేల 500 డాలర్లు అని చెబుతుంది. ఈ లెక్కన మనదేశంలో బంగారం ధర లక్షా 25వేల రూపాయలకు చేరవచ్చని చెబుతున్నారు.

అసలు గోల్డ్‌మన్ శాక్స్ అంటే ఏంటి? ఈ సంస్థ ఇచ్చిన, ఇస్తోన్న అంచనాలకు ఎందుకింత ప్రాధాన్యం..? అంటే ఆర్థిక సేవలు అందిస్తూ, ఫైనాన్షియల్ రీసెర్చ్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్న సంస్థ ఇది. 1869లో న్యూయార్క్‌లో సేవలు ప్రారంభించిన గోల్డ్‌మన్ శాక్స్ ఇచ్చే నివేదికలకు, వేసే అంచనాలకు చాలా ప్రాధాన్యం ఉంది. 20 ఏళ్లలో బంగారంపై 9సార్లు గోల్డ్‌మన్ శాక్స్ నివేదికలు ఇచ్చింది. ఆ రిపోర్ట్స్ చెప్పినట్లు 8 సార్లు బంగారం ధరలు పెరిగాయి. మరి తొమ్మిదో నివేదిక ఊహించినట్లే గోల్డ్ పెరుగుతుందా..? అన్న ఉత్కంఠ నెలకొంది.

అసలు బంగారం ధరలు పెరగడానికి కారణం ట్రంప్ వేస్తున్న సుంకాలే. వేలంపాట రేటు పెరిగినట్లు సుంకాలు పెరుగుతున్నాయి. రెండు ప్రపంచయుద్ధాలను చూసిన ప్రపంచం- ఇలాంటి వాణిజ్యయుద్ధాన్ని మాత్రం చూడలేదు. ఇలాంటి సుంకాల మోతను చూడలేదు. వాణిజ్య యుద్ధం ముదిరితే బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోవచ్చన్న అభిప్రాయాలు ఎప్పట్నుంచో వినిపిస్తున్నాయి. గోల్డ్‌మన్ శాక్స్ కూడా ఇప్పుడిదే చెబుతుంది. ఇప్పటికే గోల్డ్ రేట్లు లక్షకు చేరువైన నేపథ్యంలో ఈ అంచనా అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

నినాదం మార్కెట్

## ధోని మనస్సు దోచిన నయా కారు..

సిట్రోయెన్ కంపెనీకు సంబంధించిన సీ3 కారులో 'డార్క్' ఎడిషన్‌ను ఇటీవల ప్రకటించింది. సీ3తో పాటు ఎయిర్ క్రాస్, బసాల్ట్ కార్లల్లో బ్లాక్ ఎడిషన్‌ను లాంచ్ చేశారు. ఈ ప్రత్యేక ఎడిషన్లు మూడు వాహనాల టాప్ వేరియంట్లలో అందుబాటులో ఉంటాయి. సిట్రోయెన్ వాటిని పరిమిత సంఖ్యలో ఉత్పత్తి చేస్తుంది. దీని ధర సంబంధిత ఎక్స్- షోరూమ్ ధరల కంటే రూ. 19,500 ఎక్కువగా ఉంటుంది. అదనంగా భారత క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోని బసాల్ట్ డార్క్ ఎడిషన్‌కు సంబంధించిన మొదటి యూనిట్ యజమానిగా మారారని కంపెనీ అధికారిక ప్రకటనలో పేర్కొంది.

మూడు సిట్రోయెన్ మోడల్స్ డార్క్ ఎడిషన్ బ్లాక్ ఎక్స్‌టీరియర్‌తో ఆకట్టుకుంటాయి. ఈ పరిమిత-రన్ మోడల్స్‌లో బాడీ సైడ్ మోల్డింగ్ పై డార్క్ క్రోమ్ యాక్సెంట్లు, చెవ్రాన్ బ్యాడ్జ్, ఫ్రంట్ గ్రిల్ ప్రామాణిక వెర్షన్ల నుంచి వేరు చేసే ఇతర అంశాలుగా ఉంటాయి. అదనంగా బంపర్లు, డోర్ హ్యాండిల్స్ గ్లోస్ బ్లాక్ ట్రీట్మెంట్లతో ఆకట్టుకుంటాయి. ఇక ఇంటీరియర్ విషయానికి వస్తే క్యాబిన్ లోపల కూడా బ్లాక్ ఎడిషన్ థీమ్ కొనసాగుతుంది. బ్లాక్ లెథరెట్ సీట్లు, లెథరెట్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెల్స్, 'కార్బన్' బ్లాక్ ఇంటీరియర్లు ఆకట్టుకుంటాయి. ఇతర ప్రత్యేకమైన అంశాల్లో రెడ్ కలర్ డిటెయిలింగ్, వివిధ టచ్ పాయింట్లపై హై-గ్లోస్ ఫినిషింగ్లు ఆకర్షిస్తున్నాయి.

**ధరలు ఇలా..**

సిట్రోయెన్ బసాల్ట్ డార్క్ ఎడిషన్ రూ. 12.80 లక్షలు (ఎక్స్-షోరూమ్)

ఎయిర్క్రాస్ డార్క్ ఎడిషన్: రూ. 13.13 లక్షలు (ఎక్స్-షోరూమ్)

సీ3 డార్క్ ఎడిషన్ రూ. 8.38 లక్షలు (ఎక్స్-షోరూమ్)

## దేశంలో నంబర్ వన్ బ్యాంకు ఏది? టాప్ 10 జాబితాను విడుదల చేసిన ఆర్బీఐ

**ఇటీవలి కాలంలో బ్యాంకు మోసాల రేటు గణనీయంగా పెరిగింది. ఫలితంగా పెద్ద సంఖ్యలో ఖాతాదారులు మోసపోయారు. మనం మన జీవితాంతం పొదుపు చేసిన డబ్బును బ్యాంకులో జమ చేస్తాము. అయితే, ఆ బ్యాంకులో ఒక పెద్ద కుంభకోణం జరిగి, బ్యాంకు విఫలమైతే అది మనకు పెద్ద ఆర్థిక సంక్షోభాన్ని కలిగిస్తుంది. ఇప్పటివరకు ఇలాంటి బ్యాంకు దివాలా సంఘటనలు చాలా జరిగాయి. కానీ మీరు ఎప్పుడైనా దీని గురించి ఆలోచించారా? లేదా భారతదేశంలో అత్యంత సురక్షితమైన బ్యాంకు ఏది కావచ్చు? ఈ విషయంలో ఆర్బీఐ ఇటీవల పది బ్యాంకుల జాబితాను విడుదల చేసింది. భారతదేశంలో అత్యంత సురక్షితమైన బ్యాంకు ఏదో తెలుసుకుందాం.**

దేశీయంగా వ్యవస్థాగతంగా పేదరికంలో ఉన్న బ్యాంకుల ఆధారంగా పది బ్యాంకుల జాబితాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ పది బ్యాంకులు దేశంలోనే అత్యంత సురక్షితమైన బ్యాంకులుగా పరిగణించింది. ఈ జాబితాలో నంబర్ వన్ స్థానంలో ఉన్న బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఇది ఆర్బీఐ జాబితా ప్రకారం దేశంలోనే అత్యంత సురక్షితమైన బ్యాంకుగా పరిగణించింది.

భారతదేశంలో టాప్ 10 సురక్షితమైన బ్యాంకులు

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2. %ఎణఖీజ% బ్యాంక్
3. ఐసిఐసిఐ బ్యాంక్




4. కోటక్ మహీంద్రా బ్యాంక్
5. యాక్సిస్ బ్యాంక్
6. ఇండస్ఇండ్ బ్యాంక్
7. బ్యాంక్ ఆఫ్ బరోడా
8. పంజాబ్ నేషనల్ బ్యాంక్
9. యూనియన్ బ్యాంక్
10. కెనరా బ్యాంక్

డబ్బు పెట్టుబడి పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండండి

చాలా మంది డబ్బు పెట్టుబడి పెట్టేటప్పుడు అధిక రాబడి ఆకర్షణలో పడిపోతారు. అయితే దీని ఫలితంగా ఇటువంటి సందర్భాల్లో వారు మోసపోయిన సంఘటనలు చాలా వెలుగులోకి వచ్చాయి. ఒక క్రెడిట్ యూనియన్ లేదా ఆర్థిక సంస్థ పెట్టుబడిదారులను ఎక్కువ డబ్బుతో ఆకర్షిస్తుంది. ఆశా క్రెడిట్ యూనియన్లు జాతీయం చేసిన బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తాయి. కానీ అవి బ్యాంకుల కంటే విఫలమయ్యే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటాయి. అందువల్ల, అటువంటి క్రెడిట్ సంస్థలు లేదా ఇతర ఆర్థిక సంస్థలలో %ఖీణ%లు చేసే పెట్టుబడిదారులు జాతీయం చేసిన బ్యాంకులలోని పెట్టుబడిదారుల కంటే ఎక్కువ రిస్క్ తీసుకుంటున్నారు. అందువల్ల మీ జీవితకాల పొదుపులు సురక్షితంగా ఉండేలా చూసుకోవడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

# ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు
# కంట్రోల్ రూమ్ ఏర్పాటు




- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- కోనుగోలు సమస్యలపై రైతులు 08728-224045 నెంబర్‌కు ఫోన్ చేయాలి

**పెద్దపల్లి, ఏప్రిల్16 (నినాదం) :** పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , నాణ్యమైన పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నామని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ సైతం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఐకెపి, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోనె సంచులు, లారీల ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 7995050780 ఫోన్ నెంబర్ కు కాల్ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుందని రైతులకు ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి ఫిర్యాదులు సమస్యలు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08728-224045 కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సంక్షేమమే ప్రధాన ధ్యేయం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 16( నినాదం న్యూస్):** పేద ప్రజల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో 253 మంది లబ్ధిదారులకు, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, 345 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలు రాస్తారోకోలు చేస్తే ఉపేక్షించేది లేదు

- మంథని ఎస్ఐ డీ.రమేష్



**మంథని, ఏప్రిల్16 (నినాదం న్యూస్) :** మంథని పట్టణం లో ధర్నా లు, రాస్తారోకోలు చేస్తే ఉపేక్షించేది లేదని మంథని ఎస్ఐ డి రమేష్ గురువారం ప్రకటనలో తెలిపారు. మత విద్వేషాలు, ధర్నాలు రాస్తా రోకోలు అనుమతి లేకుండా ఎవరైనా నిర్వహిస్తే చట్టపరమైన చర్య లు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీ నిర్వహించరాదన్నారు. డీజే లకు అనుమతి లేదని, డ్రోన్ కెమెరాలను ఎగరవేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా నిరసనలు, దిష్టిబొమ్మ దగ్ధం చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

## వడదెబ్బ బాధితులకు 4 లక్షల పరిహారం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**మంథని ఏప్రిల్ 16( నినాదం న్యూస్):** మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో వడదెబ్బ బాధితులకు వెంటనే 4 లక్షల పరిహారం చెల్లించాలని బుదవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బతో చనిపోయిన వ్యవసాయ కార్మికులకు వెంటనే పరిహారం ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వడదెబ్బతో చనిపోయిన కుటుంబాలకు 4 లక్షల పరిహారం ప్రకటించి జీవో జారీ చేసిందని 4 లక్షలు కాకుండా పదిలక్షల పరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు కూలీల డబ్బులు ఇవ్వలేదని వెంటనే విడుదల చేసి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు
## త్వరగా పూర్తి చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**భీమదేవరపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి లో పలువురు లబ్ధిదారులకు చెందిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం చేపట్టి ఎన్ని రోజులు అవుతుం దని, నిర్మాణానికి మెటీరియల్ ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని, ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, ఎంత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టారని గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునే విధంగా చూడాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు రెండు రోజుల్లో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో జమా చేయనున్నట్లు తెలిపారు. ఈ గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇప్పటివరకు ఎన్ని ప్రారంభమయ్యాయి అని ఎంపీడీవో వీరేశంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధి దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆవేదన

- రాష్ట్ర కమిటీ ఆదేశాలతో దశలవారీగా నిరసనలు



**చెన్నూర్ ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న జైపూర్ మండలం పరిధిలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తూనే వారి సమస్యల పై నిరసన చేపట్టారు. బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర కమిటీ విడుదల చేసిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ ఎంపీ ఓ శ్రీపతి బాపురావులకు వినతి పత్రాలు అందించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సంగం జిల్లా ఉప అధ్యక్షుడు సుందిళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి జీతాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాలు నెల జీతం పైనే ఆధారపడి జీవిస్తున్నట్లు గ్రహించాలని గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కోరారు. ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘానికి అనుబంధంగా మెదులుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని మం డలాల్లో విధులు నిర్వహినే సమస్యల సాధనకై దశల వారీగా నిరసన కార్యక్రమాలకు దిగుతున్నట్లు పేర్కొన్నారు. 19, 20 తేదీల్లో ఆయా జిల్లాల్లోని మంత్రులకు కమిటీల ద్వారా వినతి పత్రాలు అందించి, జిల్లా కలెక్టర్, డిఆర్డిఓలకు వినతి పత్రాలు అందిస్తామన్నారు. చివరగా ఈనెల 24 న చలో సి ఆర్ డి హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు వీరికి సంఘీభావం తెలిపి, ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా సలహాదారు రజిని, రాము ,మల్లేష్, శిరీష, తిరుపతి పాల్గొన్నారు,

## రోడ్డు ప్రమాదం : వ్యక్తి దుర్మరణం





**పెద్దపల్లి,ఏప్రిల్16(నినాదం) :** జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్డు వద్ద రాజీవ్ రహదారిపై బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మల్యాల రాజేశం (59) అనే వడ్రంగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి పట్టణానికి చెందిన మల్యాల రాజేశం ద్విచక్ర వాహనంపై వృత్తి రీత్యా టేకు కర్ర సామాగ్రి తీసుకొని వెళ్తుండగా, జిల్లా కేంద్రంలోని కూనారం కూడలి రోడ్డు వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేశం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి దారితీసిన కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**బై పాస్ రోడ్డు కుమోక్షం ఎప్పుడు..**

బై పాస్ రోడ్డు లేక మృత్యు వాత పడుతున్న వైనం.. బై పాస్ రోడ్డు కోసం పట్టణ ప్రజలు ఎదురు చూస్తు న్నారు. స్థానిక ఎమ్మెల్యే గెలిచిన అనంతరం బై పాస్ రోడ్డు వేస్తానని ప్రగ ల్భాలు పలికారు. కానీ ఇప్పటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదని పట్టణంలో చర్చ జోరుగానే సాగుతోంది. పేరుకే బై పాస్ రోడ్డు వేస్తానని చెప్పి మాటలకే పరిమితమ య్యింది. గెలిచాక ఆ ఊసే ఎత్తడం లేదని పట్టణంలో దుమ్మెత్తి పోస్తున్నారు. బై పాస్ రోడ్డు లేక చాలా మంది మృత్యు వాత పడుతున్నారు. ఇక నైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి బై పాస్ రోడ్డు వేయాలని ప్రజలు మొర పెట్టుకున్నారు. ఎంత మంది మృత్యువాత పడితే గాని బై పాస్ రోడ్డుకు మోక్షం లభిస్తుందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు.

## పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల నైపుణ్యత పెంపొందుతుంది

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించిన గ్రంథాలయ చైర్మన్




**సుల్తానాబాద్, ఎప్రిల్ 16 (నినాదం న్యూస్):** పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల నైపుణ్యత పెం పొందుతుంది అని, జాతీయస్థాయిలో బహుమ తులు పొందిన విద్యార్థులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అభినందిం చారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని శ్రీ చైతన్య స్కూల్ యందు ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షల లో వరుస మొదటి,మూడవ, నాలుగు, ఐదోవ బ హుమతులు పొందిన విద్యార్థులను చైర్మన్ అభి నందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జాతీయస్థాయి పోటీ పరీక్షలతో విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందనిఅన్నారు. అలా గే లక్ష్యాలను సాధించాలని తపన విద్యార్థుల్లో క లుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమత రెడ్డి సిబ్బందితో కలిసి గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ జి యం రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,డీన్ కుమార్,ఉపాధ్యాయులు రం జిత్ కుమార్,సుమలత,శ్రీ లక్ష్మి ,మానస,అక్షర, అ వుట్ సోర్స్ఇంచార్జిరంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయండి

- అంబేద్కర్ విగ్రహాన్ని బస్టాండ్‌లోకి మార్చండి
- హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య



**భీమదేవరపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** ఎల్కతుర్తి నుంచి మెదక్ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులలో భాగంగా ముల్క నూర్ బస్టాండ్ వద్ద చేపట్టిన రహదారి నిర్మాణ పనులను హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. రహదారి పక్కనే ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. రహదారి పక్కనే కొద్ది అడుగుల దూరం లోనే ఉన్న బస్టాండ్ కార్నర్ స్థలానికి అంబేద్కర్ విగ్రహాన్ని మార్చాల న్నారు. ఈ సందర్భంగా స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల శాఖ డిఈ మనోహర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ప్రజా గ్రంథాలయానికి వసతులు**

ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయంలో వసతుల కల్పనకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్, కంప్యూటర్ రూమ్, పై అంతస్తును కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయానికి సోలార్ పవర్ సౌకర్యంతో పాటు అదనంగా కంప్యూటర్లను కల్పిస్తామన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవిధంగా గ్రంథాలయంలో ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఆశ వర్కర్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా వైద్యాధికారి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ ఆరోగ్య కేంద్రం కొత్త కొండ సబ్ సెంటర్ చంటాయ పల్లె గ్రామ ఆశ కార్యకర్త అందె స్వరూప అనారోగ్యంతో ఇటీవల మరణించింది . మరణించిన ఆశ కార్యకర్త కుటుంబానికి ఓదార్పుగా ఆర్థిక సహాయం చేయాలని సంకల్పంతో , ముల్కనూర్ వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి ఆలోచనతో జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య నాయకత్వంలో మొత్తం హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులందరూ ముందుకు వచ్చి 1,10,000ఒక లక్ష్య పది వేల రూపాయలు, సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ ఫాతిమానగర్ డైరెక్టర్ బాల స్వామి రెడ్డి 20,000 ఇరవై వేల రూపాయలు, మరియు మొత్తం జిల్లా ఆశ కార్యకర్తలు42,500నలభై రెండు వేల ఐదు వందల రూపాయలు జమ చేసి ఈ రోజు ఆశ కార్యకర్త స్వరూప కుటుంబ సభ్యులకు అందజేసి ఆమె సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా అల్లెం అప్పయ్య , ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా.అహ్మద్ , డా.మంజుల డెమో అశోక్ రెడ్డి, స్థానిక పల్లె దవాఖాన వైద్యులు డా.మౌనిక డా.నివేదిత ,సూపర్వైజర్ రాజయ్య స్థానిక సబ్ సెంటర్ సిస్టర్స్ అనిత కుమారి,సత్యవేద ,గీత , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 16(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం, పెంచికల్పేట్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. దహెగాం మండలానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు, పెంచికల్పేట్ మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి కోసం ప్రభుత్వం లాంఛనంగా ఇస్తున్న ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు కవిత, వెంకటేశ్వర్, ఎంపిడిఓ ఆల్బర్ట్, డిప్యూటీ తహసీల్దార్ ఆత్రం చిన్ను, ఆర్ఐ నాగభూషణం, ఎంసి ధన్ రాజ్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ధనుంజయ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, భాజపా ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, మండల అధ్యక్షులు రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో అధికారుల సమీక్ష సమావేశం



**చెన్నూర్ ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్) :** జైపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం చేపట్టారు. బుధవారం అన్ని శాఖల ఎజెండా వారిగా ముఖ్యంశాలు సమావేశంలో పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆయా శాఖల పరంగా వివిధ గ్రామ పంచాయతీల వారిగా అభివృద్ధి పనుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం ఉండకూడదు అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ శ్రీపతి బాబురావు అన్ని శాఖల వారిగా పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్,పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటేష్ ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ముస్తఫా, ఇరిగేషన్ ఏ ఏ ఈ అఖిల,ఏ ఏ ఈ పి ఆర్ రాజ్ కుమార్,ఈజీఎస్ ఏపీవో బాలయ్య,సెర్ఫ్ సి సి సరిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత , ఆర్ఐ లు తిరుపతి, అపర్ణాదేవి, విద్యుత్ ఏ ఈ మనోహర్, ఇందారం ఏ ఈ ఓ ప్రణీత, సమస్త గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చెన్నూర్ ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** జైపూర్ మండలంలో ఐకెపి వరి ధాన్యం కొల్లూరు కేంద్రాలను వివిధ గ్రామపంచాయతీలో ప్రారంభించినట్లు ఏపీఎం రాజ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం గంగిపల్లి, కుందారం, కిష్టాపూర్, పౌనూరు, శివారం, బెజ్జాల, ముదిగుంట గ్రామాలలోసంబంధిత మహిళా సంఘాల ద్వారా కొనుగోడు కేంద్రం ప్రారంభించామన్నారు. వీటిని ఐకేపీ మహిళా సంఘాల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు వడ్లను శుభ్రం చేసి, నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. ధాన్యం మ్యాచర్ 17 కంటే తక్కువ ఉండకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. సన్న రకం వడ్లకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందుకోవాలని కోరారు. గ్రేట్ ధాన్యానికి రూ 2320/, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ 2300 ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. రైతులు దళాలను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, సీసీలు, పాల్గొన్నారు.

### ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే
## పోలీస్ ప్రజా భరోసా ఉద్దేశం

- కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి




**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంత మైన వాతావరణం నెలకొల్పడమే పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం ఉద్దేశమని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో బుధవారం రాత్రి స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమానికి సీఐ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. నేరాల్లో చిక్కుకుంటే యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడంలో, విదేశాలకు వెళ్లడం, పైచదువుల విషయంలో సమస్యలు వస్తాయని చెప్పారు...సామాజిక అంశాలు చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీఐ సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతు న్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, ఏఎస్ఐ లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి
# రైస్ మిల్లులకు తరలించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 24 గంటల ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి
- వ్యవసాయ మార్కెట్ యార్డును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్):** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యా న్ని సత్వ రమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తర లించాలని జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.బు ధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలె క్టర్ డి.వేణు తో కలిసి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి ధాన్యం కొనుగో లు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ,భారత ఆహార సంస్థ నిర్దేశిం చిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెం టనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చే యాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శు భ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధా న్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం తరలిం పు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తు గా ప్లానింగ్ చేసు కోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కొను గోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్మిల్లులకు మా త్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్సూచించారు. దానంత తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రా ల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అ న్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం నాణ్య త ప్రమాణాలుపై రైతులకు విస్తృతంగాఅవగాహ న కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకంధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉం టుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నా రు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనే జర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, డిప్యూటీ తాహసిల్దార్ మహేష్, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుంది

- సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించిన ఏకైక పార్టీ
- 27న గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి
- కేసీఆర్ సభకు భారీగా తరలి రావాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** ఈనెల 27న వరంగల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ధీమ వ్యక్తం చేశారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహలో ముత్తారం రామగిరి కమాన్పూర్ మంథని మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి , అనంతరం రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఒక గొప్ప ఆశయం కోసం ఆవిర్భవించి ఆ ఆశయాన్ని సాధించిన ఏకైక పార్టీ అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ టిఆర్ఎస్ పార్టీ గా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరం లో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ గారి పిలుపు మేరకు ఎప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు,మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండా ను ఆవిష్కరించాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు, కేసీఆర్ గారి స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు, ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు, ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణాలు, సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు

- విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్) :** ఆలయ నిర్మాణాలు, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు మన సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా చెప్పుకోవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడే జరుగుతున్న హెూమాలను సందర్శించిన ఎమ్మెల్యేకు పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో ప్రజల మధ్యన సఖ్యత ఏర్పడుతుందని, సమిష్టిగా నిర్వహించుకునే ఈ కార్యక్రమాల వలన పండగ వాతావరణం నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రూ.3లక్షల 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చలించిన హృదయం.. అందించెను దాతృత్వం

- మానవత్వం చాటుకున్న మరిపెడ ఎస్సై సతీష్
- రోడ్డు ప్రమాదంలో ఇంటికే పరిమితమైన వ్యక్తికి రూ. 5వేల ఆర్థిక చేయూత
- ఆపన్న హస్తాల కోసం ఎదురు చూపు
- దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలి



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 16(నినాదం న్యూస్) :** రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం..రోజు కూలికి వెళ్తే గాని గడవని ఇల్లు.. వారిద్దరూ వారికి ఇద్దరు పిల్లలు.. ఇంతలో పెద్ద విషాదం.. పనికి వెళ్తూ ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమయ్యారు. కుటుంబం అంతా ఆధారపడిన వ్యక్తి ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఇల్లు గడవలేని దీనస్థితి వారిది.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బోట్య తండా కు చెందిన ధరంసోత్ నవీన్ వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలోనే పనికి వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదానికి గురై అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు.కానీ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మతిస్థిమితం సరిగా లేక బయటికి వెళ్లి పని చేయలేని పరిస్థితి.ఇంటి వద్ద ఉండటంతో నవీన్ భార్య కూడా భర్తకు చూసుకోవాలిగా పరిస్థితి.దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోతుంది.ఈ క్రమంలోనే కేసు దర్యాప్తులో భాగంగా ఇంటికి వెళ్లిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ కుమార్ నరేష్ దీనస్థితిని చూసి చలించి పోయారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం అని తెలపడంతో తన వంతు సహాయంగా రూ.5000 నరేష్ కుటుంబానికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని,నవీన్ కోలుకునే వరకు చేయూత అందించాల్సిందిగా తండావాసులు కోరుతున్నారు..

NINADAM CINEMA


## చిత్రసీమలో ఎఐ వినియోగం

**- త్వరలోపే కంపెనీ ప్రారంభించనున్న దిల్‌రాజు**



టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజు సినీ రంగంలో మరో వినూత్న ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నాడు. క్వాంటం ఏఐ గ్లోబల్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మీడియా కంపెనీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త వెంచర్ ద్వారా సినీ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో మే 4న కంపెనీ పేరు సహా పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ఈ ప్రకటనను దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధికారికంగా విడుదల చేసింది, ఈ సందర్భంగా ఓ వీడియోను కూడా షేర్ చేశారు. ఈ కొత్త కంపెనీ వినోద రంగానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఏఐ సాధనాలను అభివృద్ధి చేసి అందించనుంది. దిల్ రాజు ఈ సహకారం గురించి మాట్లాడుతూ, సినిమా నిర్మాణంలో ఏఐ సాంకేతికత ద్వారా కొత్త అవకాశాలను సృష్టించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రకటన సినీ అభిమానులు, ఇండస్ట్రీ నిపుణులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## హరిహరవీరమల్లు పవన్ యాక్షన్ సీన్స్




పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమా లో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు-ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు.

## డ్రగ్స్ అలవాటున్న వారితో నటించను

**- మళయాల నటి విన్నీ సోనీ అలోషియన్**



డ్రగ్స్ అలవాటున్న హీరోలతో ఇకముందు నటించకూడదని మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్న నటి విన్సీ ఈ విషయం చెప్పారు. ఒక సినిమా సెట్స్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. అయితే అతడి పేరును మాత్రం విన్సీ వెల్లడించలేదు. సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. అందరి ముందే ఇలాంటి మాటలు మాట్లాడేవాడు. నా జీవితంలో ఇది ఒక అసహ్యకరమైన సంఘటన. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను. నేను తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహుశా భవిష్యత్తులో నాకు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు రాకపోవచ్చు. కానీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నాను. ఈ వ్యసనం ఉన్న వారితో నేను నటించను. నాతో అలా ప్రవర్తించిన నటుడి గురించి అందరికీ తెలుసు కానీ ఎవరూ స్పందించలేదు. డ్రగ్స్ తీసుకోవడం అతడి పూర్తి వ్యక్తిగత విషయం కావచ్చు.. కానీ, వృత్తిపరమైన వాతావర ణంపై అది ప్రభావం చూపకూడదు. ఇది ఆమోదయోగ్యం కాదని విన్సీ అన్నారు. ప్రస్తుతం విన్సీ సోనీ ఆరోపణలు మలయాళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఈ పరిశ్రమలో ఎంతోమంది మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నటి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.



## బంధం బలంగా ఉండాలంటే..
# ఒంటరితనం రావద్దు

**- రష్మిక హాట్ కామెంట్స్**

ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుండా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.

## అరుంధతి,అమ్మోరు లాంటి సినిమా

**- ఓదెల-2పై శర్వానంద్ ఆసక్తికర కామెంట్స్**

'ఓదెల 2' టీ-జర్ చూడగానే 'అరుంధతి', 'అమ్మోరు' సినిమాలు చూసిన అనుభూతి కలిగింది. ఏదో మ్యాజిక్ జరగనుందనే నమ్మకం నాకుందని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ఓదెల 2' ప్రీరిలీజ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమన్నా ప్రధాన పాత్రలో సంపత్ నంది సూపర్ విజన్‌లో రూపొందిన పాన్ ఇండియా చిత్రమిది. అశోక్ తేజ దర్శకత్వం వహించారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. 'సంపత్ నందితో ఏడాదిగా కలిసి ప్రయాణిస్తున్నా. ఆయనొక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు చిత్రాలు చేశారంటే మామూలు విషయం కాదు. నాకు ఆమెను హీరోయిన్ అని పిలవడం ఇష్టం లేదు. తనొక అద్భుతమైన ఆర్టిస్ట్.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741